RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 9(3) Monthly Septmber 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



బొమ్మ హేమాదేవి గాడ్

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 9 (3) - September 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.
7. **Prof. T. Ramaprasad Reddy**
Dean- Faculty of Education & Faculty of Arts,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani**
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P. R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

బొమ్మ హేమాదేవి గౌడ్

తొలితరం బిసి నవలా రచయిత్రి శ్రీమతి బొమ్మ హేమాదేవి గౌడ్. ఈమె తెలంగాణ నిజామాబాద్‌లో 1931 సెప్టెంబర్ 14న రామాగౌడ్, గంగాదేవి దంపతులకు జన్మించారు. వీరి అసలు పేరు యమున. ఈమె అపర దాన కర్ణుడిగా పేరొందిన రాజా నర్సాగౌడ్ పెద్ద మనుమరాలు. చిన్ననాటి నుండి తెలుగు సాహిత్యంపై ఉన్న ఇష్టంతో కవితలు రాయటం ప్రారంభించి కథలు రాసే స్థాయికి చేరుకున్నారు. తన 16వ ఏటనే బొమ్మ నారాయణ గౌడ్‌తో వివాహమైంది. వివాహం తరువాత యమున పేరును రుక్మిణిగా మార్చుకున్నారు.

1960 సంవత్సరం నుండి యమున, దేవి రమ అనే కలం పేర్లతో నవలలు రాయడం ప్రారంభించారు. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన తన సాహిత్య సౌరభ పరిమళాలు పత్రికల్లోకి ప్రవేశించి ఎంతోమందిని ఆమెకు అభిమానులుగా చేశాయి. ఆమె మొదటి నవల భావన భార్గవి. 1973 తన కోడలి పేరుతో హేమాదేవి పేరుతో వ్రాసిన 'కుంకుమ పూలు' అనే కథకు మొదటి బహుమతి లభించడంతో నాటి నుండి ఆమె బొమ్మ హేమాదేవి అనే కలం పేరుతో రచనలు చేశారు. ఆమె రచనలు జయశ్రీ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, కళాసాగర్, ప్రభవ మొదలగు పత్రికలలో ప్రచురితమయ్యాయి.

వీరి రచనలలో వనజ-అడవి పుత్రిక, నవధాన్యాలు, నవరసాలు, దీప, తార, తపస్వినీ, నవభారతి, ప్రేమే నేరమౌనా? అన్నపూర్ణ, అభయ, ఆలింగనము, చిరుదీపం, నవతరం, బాంచెన్ దొరసాని, బాంధవి, మానవులు, రామాయణంలో.., శాంతి నిలయం మొదలైనవి ప్రసిద్ధ రచనలు. ఈమె కొన్ని రేడియో నాటికలు కూడా రచించారు. అందులో పొగమంచు ప్రసిద్ధి పొందింది. తన రచనల ఒరవడితో అనేకమంది పాఠకుల మనసును చూరగొన్న బొమ్మ హేమాదేవి 1996 నవంబర్ 26న హైదరాబాద్‌లో పరమ పదించారు.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సింగిశెట్టి శ్రీనివాస్ తన సంపాదకత్వంలో "బొమ్మ హేమాదేవి కథల" పుస్తకమును 2017 డిసెంబర్ 14న వెలువరించారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	రామాయణంలో పాత్రలు వ్యక్తిత్వ వికాసం (రాముడు, భరతుడు, లక్ష్మణుడు)	- భీమరాం దిలీప్‌చంద్ర	6
2.	ప్రాచీనాంధ్ర కావ్యాలలో కవుల గురుస్తుతి	- డా॥. అల్లు గణేష్	12
3.	గురజాడ కళా సృష్టికి దర్పణం కన్యాశుల్కం నాటకం	- డా॥. లోపింటి గిరీష్ కుమార్	15
4.	సెప్టెంబర్ 17, 1948 యుద్ధాంతర విలీనం, పాక్షిక విమోచనయే	- డా॥. నాగం కుమార స్వామి	18
5.	బాబ్రీ మసీదు విధ్వంసం - కవుల ప్రతిస్పందన	- డా॥. నేతల లలిత	22
6.	మల్లిపురం జగదీశ్ "దుర్ల" - పోరాట కవితలు : విశ్లేషణ	- పాలగడ్డ మైనావతి	25
7.	నన్నయ ఆరణ్యపర్వం - నల, దమయంతుల అన్యోన్యత	- డా॥. యాళ్ళ వి.వి.ఎస్. సత్యనారాయణ	90
8.	ఆధునిక సాహిత్యం - 'న్యూవేవ్' కథావేధిక	- కొండయ్య కోసూరు	33
9.	"ప్రాచీనాంధ్ర కావ్య అవతారికల్లో సుకవి, కుకవి స్తుతి"	- పంపోతు నాగేశ్వరరావు & - కోష్ట గోవిందరావు	36
10.	'వందేళ్ల కథకు వందనాలు' కథలు - శిల్ప వైవిధ్యం	- మళ్ళా పెంచల ప్రసాద్	41
11.	అంగర వెంకట శివప్రసాద రావు కథలు-కుటుంబ విలువలు	- నద్దనపుట్టి గణేష్	46
12.	మా ఊరి, మా మంచి రాజు గారి కథ - పాత్రలు విశ్లేషణ	- పాట్టంగి సత్యనారాయణ	50
13.	శ్రీ మల్లిపురం జగదీశ్ అడవితనం - కథలోని అభివృద్ధి, సామాజిక స్థితి, ఆదివాసీ జీవన పరిశీలన	- శివయ్య రాజులపాటి	53
14.	స్వాతంత్ర్యానంతర తెలుగు నవల - వ్యవసాయ జీవనం	- తుళ్ళూరు రవి	61
15.	మధ్యయుగపు సంఘసంస్కర్త - బసవేశ్వరుడు	- ప్రొఫెసర్ జాడిముసలయ్య	67
16.	Impact of Socio-economic Factors in English Language Acquisitionat Post-Secondary Education in Andhra Pradesh	- Abdulla MominDudekula & - Dr. Samir Khan	80
17.	Dreaming BIG: Understanding the educational aspirations of socially disadvantaged students	- Dr. Suresh Anuganti & - Dr Balaji Gugulothu	84
18.	Linguistic States and Caste Dominance : Ambedkar Views	- Dr. Rajesh Kota	91
19.	The Effect of Citizen Journalism in Tamil Nadu on Mainstream Journalism	- Dr. S. Rajesh Kumar & - Mr. SalinDhas C S	95

20.	Education and Development of Tribes in India - Constitutional Safeguards	- Dr. Sabavath Ravi	101
21.	A Study of the Impact of Parental Education on Children's Education in the Kakinada District	- Dr. V. Ramakrishna	108
22.	Yerukala : An Endangered Language and It's Revitalization Measures	- M. S. Bhatath Kumar & - M. C. Kesava Murty	120
23.	A Brief Survey of Historical Novels in Kannada	- Dr. M. N. Mahesha	127
24.	Gender Roles in Esmeralda Santiago's novel *When I Was Puerto Rican*	- S. Rajesh Kumar	131
25.	Historical Sources onthe *Devadasi*System of Medieval India with Special Reference toAssam	- Faridul Islam & - S. Jeevanandam	135

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రామాయణంలో పాత్రలు వ్యక్తిత్వ వికాసం

(రాముడు, భరతుడు, లక్ష్మణుడు)

- భీమరాం బిలోలేచంద్రు, పరిశోధక విద్యార్థి

పాశ్చాత్య శాస్త్రవేత్తలైన ఫ్రాయిడ్ వంటి వారు ఇటీవలి కాలంలో మనోవిశ్లేషణ లక్షణాలను సిద్ధాంతీకరించడ మైంది. కానీ భారతీయ తత్వవేత్తలు కొన్నివేల సంవత్సరాల పూర్వమే మనిషి వ్యక్తిత్వ వికాసాన్ని, మానసికావస్థను, చిత్తవృత్తిని తెలియజెప్పారు. భారతదేశం ప్రధానంగా కర్మభూమి, ఆర్షధర్మ సంప్రదాయబద్ధమైంది. ఇక్కడ అనాదిగా మనిషిలోని ఆత్మ జీవాత్మ అని, ఇది మనిషి మరణానంతరం తిరిగి ఆ పరమాత్మలో లీనమౌతుందని విశ్వసించిన భూమి. ప్రకృతిని నడిపే ఒక అదృశ్యశక్తి పరమాత్ముడని, అతని అంశలే జీవాత్మలుగా ఈ భూమిపై మనుషులుగా జన్మించారని ఇక్కడ చెప్పడమైంది. అటువంటి మనిషి తన జీవితకాలంలో సతర్మల ద్వారా మరణానంతరం ఈ శరీరాన్ని వదిలి తన జీవాత్మను ఆ పరమాత్మలో ఐక్యం చేయడానికి కృషి చేయాలని ఇక్కడి తాత్వికులు ఉద్బోధిస్తారు. ఆ కోవలోనే మనస్సు, చిత్తం, బుద్ధి, అహం, ఆత్మ అన్నవి మనిషిలో ఉంటాయని అది ఆయా సందర్భాలను బట్టి వ్యక్తమౌతాయని తెలియ జెప్పారు. మనిషి త్రిగుణాలకు అరిషడ్వర్గాలకు ఇంద్రియా లకు లోనై ప్రవర్తిస్తుంటాడని భారతీయ సనాతన పరులు తెలియజెప్పారు. తాత్వికులు సాంఖ్యులు యోగులు వేదాలలో తత్వ శాస్త్రాలలో నొక్కి వక్కాణించారు.

మనదేశంలో వేదాల తరువాత ఇతిహాసాలు వెలువడ్డాయి. వీటిలో రామాయణ, భారతాలు ప్రసిద్ధి చెందినవి. రామాయణాన్ని ఇతిహాసమే కాదు కావ్యం అని కూడా అన్నారు. ఇది భారతీయసాహిత్యంలో తొలి కావ్యం అయినందువల్ల దీనికి ఆదికావ్యమనే గౌరవం దక్కింది. దీనిని రచించిన వాల్మీకి మహర్షి ఆదికవి అని పిలవ బడినాడు. రామాయణం తరువాత చెప్పుకోదగినది. మహాభారతం, రామాయణం భారతీయ సమాజంలోని కుటుంబవ్యవస్థను ప్రతిఫలింపజేస్తే మహాభారతం భారతీయ సమాజాన్ని, దీనిలోని రాజ్యపాలనా వ్యవస్థను ప్రతిబింబింప జేసింది.

ఈ రెండింటిని కావ్యేతిహాసాలన్నారు. ఇతిహాసం అంటే 'ఈవిధంగా జరిగిందని పురాతన కథ అని అర్థం. అంటే ఒక రకంగా చరిత్ర అని చెప్పుకోవచ్చు. రామాయణ, భారత కథలు వాస్తవంగా జరిగిన కథలని విశ్వసిస్తారు. కావ్యం అంటే పాత్రలు కలిగిన వర్ణనాత్మకమైన కథ. అందువల్ల రామాయణ, మహాభారతాలు ఈ లక్షణాలను పుణికి పుచ్చుకున్నాయి. మానవులకు వచ్చే అన్నిరకాల కష్టాలకు పాపమే కారణము. పాపము తొలగినచో జీవితమంతా సుఖమయంగానే ఉంటుంది. కావున పాపం తొలగాలి. అట్టి పాపాన్ని తొలగించుటలో రామకథ అగ్రగణ్యము. వాల్మీకి కాలం నుండి నేటి వరకును అనేక మంది మహాకవులు వివిధ ప్రక్రియలలో రామాయణాల రచనలు చేస్తున్నారు. ఓ మహాకవి, అందరు రామా యణాలే రాస్తారేమిటి ? అని ఎవరైన ఆక్షేపిస్తారేమోనని, తనే సమాధానం చెప్పుకున్నాడు. తన గ్రంథంలో అందరిలాగే తాను రామాయణ కథారచనకు పూను కోవడం తన తప్పుకాదని అది రాముని గుణగణాల తప్పని, రాముని లాంటి ఉత్తమ ఉదాత్త నాయకుడు ఇతరుడెవ్వడు లేడని అందుకే తాను గూడ రామాయణ కథనే వ్రాయవలసి వచ్చిందని అంటాడు.

రాముడు :

శ్రీరాముడు, సీతాలక్ష్మణ సమేతుడై దశరథుని దర్శించుటకై ఛత్రమును విడచి పాదచారియై వెళు చున్న రాముని చూచి జనులందరు దుఃఖించిరి. ఇతడు

ఐశ్వర్యమును రూచి చూచిననవాడు. కోరికలు కలవారి కోరికలను తీర్చగలవాడు. ధర్మమునందున్న శ్రద్ధచే తండ్రి మాటను అసత్యము చేయకూడదని కోరుచున్నాడు. పూర్వము సీతను చూడవలెనన్న ఆకాశములో సంచరింప గలిగిన వారు కూడా చూడలేకపోయేవారు. అట్టి సీతను ఈనాడు రాజవీధులలో నున్న జనులందరును చూచు చున్నారు. రాజు (దశరథు)నకు ఏదో భూతము ఆవేశించి ఈ విధముగా మాట్లాడుతున్నాడు. ఏ రాజైనను గుణము లేని పుత్రుని వెళ్ళగొట్టుటకు కూడా ఇష్టపడరు.

మూ॥. "అనృశంస్యమను క్రోశః శ్రుతం శీలం దమశ్శమః
రాఘవం శోభయన్యేతేషడ్గుణాః పురుషోత్తమమ్"
(శ్రీ.మ.రా.ము(వాల్మీకి) సర్గ.33, శ్లో.12,
అయోధ్యా కాం॥)

ఉత్తముడైన రాముడు, క్రూరత్వము లేకుండుట, జాలి, విద్య, మంచి శీలము, ఇంద్రియముల నిగ్రహము అను ఆరు గుణములతో ప్రకాశించుచున్న రామునికి జరుగుచున్న అన్యాయమును చూచి ప్రజలందరును గ్రీష్మఋతువు నందు నీరు ఎండి బావుటచే జల జంతువుల వలె గొప్పబాధను అనుభవించిరి. ప్రజ లందరూ తమ పాలములను, ఇండ్లను, ధనమును, సమస్తమును వదలి రామునితో కలిసి వనములకు వెళ్లవలెనని "నిశ్చయించుకునిరి. తాములేని అయోధ్యా నగరము పాడు బడిపోవుననియు, ఇదియే అరణ్యమగు ననియు, తాము రామునితో కలిసి పోవు అరణ్యములే అయోధ్యనగరిమగుననియు, వనము అయిన అయోధ్యలో కైకేయి ఉండునని, పుత్రబాంధవాదులతో కూడిన కైకేయి క్రూర మృగములతోను, పక్షులతోను నిండిన తృణమాంస ఫలమును తిను జంతువుల దేహమును పొంది పరిపాలించుగాక. మన మందరము రామునితో కలిసి వనములో సుఖముగా నివసించెదమని జనులందరూ అనేక విధములుగా పలుకుచున్న మాటలను వినిన పిమ్మట కూడ అతని మనస్సునకు ఎటువంటి వికారము కలుగలేదు. ధర్మాత్ముడును, మద గజగమనము వంటి గమనము కలవాడైన రాముడు దూరము నుండి కైలాస శిఖరమువలె కనబడుచున్న తండ్రి గృహమును సమీపించి దీనవదుడై ఉన్న సుమంత్రుని చూచెను. అచటనున్న వారంతా దుఃఖితులై చూచి కూడా దుఃఖింపక చిరునవ్వుతో తండ్రివద్దకు వెళ్ళెను. అయితే పిల్లల విషయములో పులి కోపము నుండి లేచి వచ్చినట్లుగా కోపగృహము నుండి కైకేయి, దశరథునకు దర్శనమిచ్చినట్లుగా పేర్కొనుట సనాతన సాంఘికాచారాములను వివరించుట, విశ్వనాథ వారి లోకజ్ఞతను తెలియజేయుచున్నది.

రాముడు, మహారాజా ! నేను అరణ్యములో నివసించెదను. నా నిమిత్తమై నీవు నీ మాటను అసత్యము చేయవద్దు. నేను పదునాలుగు సంవత్సరాలు వనవాసము చేసిన అనంతరము తిరిగి వచ్చి తమ పాదములకు మరల నమస్కరించెదను. సత్యపాశముచే బంధింపబడిన రాజును కైకేయి రహస్యముగా రాముని త్వరగా పంపి వేయుమని ప్రేరేపింపగా, దుఃఖితుడైన రాజు ఐహికాభి వృద్ధి కొరకును, తిరిగి వచ్చుటకు వెళ్ళుము. నీ మార్గము మంగళకరమగునని, దుఃఖ శూన్యమై ఎటువైపు నుండ భయములేనిదై ఉండునని ఆశీర్వదించెను. ఈ ఒక్క రాత్రి తనతోను కౌసల్యతోను గడువు కోరగా దానిని వినయముతో తిరస్కరించి రాజ్యమును భరతునకు ఇమ్ము, నీవు కైకకు ఇచ్చిన వరమును పూర్తిగా నెరవేర్చి సత్యసంధుడవు అగుము. మహారాజా ఇంక క్షణము కూడా ఇక్కడ ఉండజాలను. నా నిర్ణయమునకు తిరుగు లేదు. మేము వనము వెళ్ళి ప్రశాంతమైన లేళ్లతో నిండినదీ అనేక విధములగు పక్షుల ధ్వనులతో కూడిన దైన వనములో సుఖముగా విహరించెదమని చెప్పెను. దుఃఖమును అణచి పెట్టు జనులందరికిని నీవు ధైర్యము చెప్పవలెనని పలువిధములుగా నచ్చ చెప్పి రాముడు సీతాలక్ష్మణ సమేతుడై వనములకు బయలుదేరెను.

అమ్మా అన్న పిలుపు కౌసల్య పరమైనను, ఆ పిలుపులోని కమ్మదనము మాత్రము కైక పరమైనది.

కావున ఆమె ''రామో విగ్రహవాన్ ధర్మ:'. అను వాక్కు గ్రహించినదై, బాహ్యముగా స్వార్థమును ప్రకటితము చేయుచున్ననూ, అంతర్లీనముగా, రామ - ఆయణమునకు గల నిగూఢ విషయమును వెలుగుచేయుట ద్వారా కాలపురుషుడైన రామునికి, కాల ప్రబోధనమును, ధర్మగుణ ఔన్నత్యమును ఎరుక చేయుచు, మార్గదర్శిని అయినటుల విశ్వనాథవారు ఈ ఘట్టము నందు తెలియజేసినారు. శరణు అన్నవాడు శత్రువైనను అభయమిచ్చు గుణ ఔన్నత్యము గల రాముడు సర్వమును ఎరిగినవాడై పినతల్లి పాదముల నంటి నమస్కరింపజేసి, ఆచార వ్యవహారములకు, సభ్యతా సంస్కారములకు కల్పవృక్షము వలె, రాముని ప్రతిష్ఠించుట వారి రామాయణ కల్పవృక్షమునకే పూర్ణత్వమును కొనితెచ్చినటుల గమనించవచ్చును.

తల్లియైన కౌసల్యకు ప్రదక్షిణ చేసి నమస్కరించి, అమ్మా నీవు దుఃఖింపకుము. తండ్రిగారిని చూచుకొ చుండుము చూచుచుండగనే పదునాలుగు సం॥ల వనవాసము పూర్తిచేసుకుని తిరిగి వచ్చెదను. అని తన నిశ్చితాభిప్రాయమును తెలియజేసి సుమిత్ర మిగిలిన మూడు వందల యాభై మంది తల్లులకు నమస్క రించెను. సీతారామ లక్ష్మణులు దీనుడైన రాజునకు నమస్కరించెను. సుమిత్రలక్ష్మణుని కౌగిలించుకుని తల వాసన చూచి నీవు వనములకు వెళ్ళుటకు అనుమతించు చున్నానని, రాముని వెన్నంటే ఉండుము. రాముని తండ్రిగాను, సీతను నేను (సుమిత్ర)గా, అడవి యే అయోధ్యగా భావింపుమని చెప్పెను. అంతట వినయ వంతుడైన సుమంత్రుడు సీతా రామలక్ష్మణులను రథము పై కూర్చుండబెట్టుకుని రాముని అనుమతితో రథమున వనములవైపుకు నడిపించెను.

తెలుగు రామాయణ కవులువిశ్వనాథ పశ్చాత్తాప హృదయాన్ని, రాముని క్షమాగుణాన్ని తెలియజేశారు. వాలి పునీతుడయ్యాడు. శ్రీరాముడు ఔదార్యంతో విశ్వవిఖ్యాతు డైనాడు. నిజానికి ఇక్కడ రామ, వాలి హృదయములలో సంతృప్తి పూర్ణంగా చోటు చేసుకున్నది అనే విషయం మనకు అవగతము అవుతుంది. తనువు చాలించబోతున్న వేళ వాలి తనగురించి కాక, వారి గురించి చెప్పడము మూలంలో ఉన్నదానినే తీసుకున్నప్పటికి విశ్వనాథ ఒక ప్రత్యేక పరిశీలనాత్మక దృష్టితో ఒక గొప్ప సత్యాన్ని తెలియజేశారు.

ఒక రకంగా వాలి తనవారి గురించి రామునికి చెప్పడంలో శరణాన్ని ప్రతిపాదించి రామునితో భాషిం చాడు. మరొక కోణంలో తనవారికి రామశక్తిని నర్మగర్భంగా తెలియజేస్తూ, బుద్ధిని పెడదారి పట్టవద్దనే సందేశాన్ని ఇమిడ్చి ఒక వేళ ప్రలోభానికి లోనై తప్పిదాన్ని చేస్తే తనగతే వారికి పడుతుందని హెచ్చరించాడు. ఈ భావ సమన్వయాన్ని విశ్వనాథ చక్కగా ఉపయోగించు కున్నారు. రామ తత్వాన్ని ఒక విధంగా లోక విదితము చేయడమే వారి ప్రధాన ఉద్దేశ్యము. అయితే దాని పరిపూర్ణతకు వాలిని ఊతంగా తీసుకున్నారు అని స్పష్ట మవుతుంది. వాలి హృదయము శ్రీరామునికి అవగతము అయినది, ఊరడించడం ప్రారంభించినాడు. ఇపుడు స్వామి హృదయంలో క్రోధము లేదు. వాలి సుగ్రీవులను సమానంగానే భావించాడు. అదే విషయాన్ని అతనికి తెలియజేశాడు. శ్రీరాముడు వాలిని ఊరడించడం ద్వారా మభ్య పెట్టలేదు. శాశ్వతమైన ధర్మ సూత్రాలను ప్రతిపాదించి భయరహితమైన అభయాన్ని అతని జాతికి, అతని చివరి క్షణాలలో అనునయ రూపకంగా ఒక వరముగా ప్రసాదించాడు. ఇక్కడ విశ్వనాథ రామునిలో ఔదార్య గుణాన్ని బలంగా ప్రవేశ పెట్టుట ద్వారా అటు వంశ ప్రతిష్ఠకు, ఇటు అవతార తత్వానికి సమానత్వాన్ని అందించి రామ పాత్రను పూర్ణనాయక పాత్రగా నిగ్గు తేల్చారు.

శ్రీరాముడు వాలిని అనునయిస్తూనే ధర్మ ప్రబోధం చేశారు. వాలి శిక్షించబడడం శారీరకంగా బాహ్యానికి కనిపించినా

''శరీర మాద్యం ఖలుధర్మసాధనమ్''

అన్న సూక్తిని ప్రతిపాదిస్తూ శరీరము ధర్మ సాధనకు మూలమైనది. అది లోభముల దోష పూరితమైతే, అటు ధర్మానికి ఇటు పురుషార్థాలలో చివరిదైన మోక్షానికి అనర్హమవుతుంది. అందువల్లనే తాము వాలిని శారీరకంగా శిక్షించి హృదయాన్ని శుద్ధి పరచి ముక్తికి అరుని చేశానని శ్రీరామునిచే చెప్పించడము ద్వారా రాముని పాత్రకు ఆదరణీయమైన అంశాలు, అనాదరణీయమైన అంశాలు విశదము చేసి, విశ్వానికి రాముని ఆదర్శం గాను, రాముని చేత మరణం పొందిన వాలిని తొలుత పాపియైనను, కడకు ధన్యుడే అన్నవిషయాన్ని స్పష్టముగా తేట తెల్లము చేసి కల్పవృక్షమునందు రాముని ఆత్మా నందమూర్తిగా తీర్చిదిద్ది, తెలుగు సాహిత్య క్షేత్రంలో మేలు బంతిగా ఈ కావ్యన్ని నిలిపి శాశ్వతానంద సృష్టి కర్తలై విశ్వనాథ తాను తరించి, అందరిని తరింప చేసినాడు.

రామాయణంలో కిష్కింధ కాండము రామపాత్రను అత్యంత ప్రభావితం చేసిన కాండము విషాదంలో ఉన్న రామునికి ఆశ చిగురుస్తుంది. ధ్యేయం సాధించ గలనను ఆత్మబలం ఏర్పడుతుంది. హనుమ దాస్యత్వం, సుగ్రీవుని మిత్రత్వం, పోటీ పడ్డాయి రామపాత్ర వారిద్దరి హృదయ ఔదార్యంతో ఆకట్టుకుంది, సుగ్రీవుడికి భయం తొలగిపోయి విజయం వరించింది. రాముడి శౌర్యం పరీక్షకు గురైనా విజయం సాధించింది. వాలి వధా నంతరం ఆతని సందేహాలకు రామపాత్ర చక్కని ధర్మ బద్ధమైన బోధతో పరిష్కరించింది.

రామపాత్ర ప్రాణి ధర్మం పాటించింది. ధర్మ రహిత మైన అర్థకామాలు విశృంఖల స్వేచ్ఛ సంచరిస్తే వచ్చే పరిణామాలకు వాలి బాధ్యతను గుర్తు చేసి జ్ఞానోదయం చేయడంలో రామపాత్ర హుందాగా వ్యవహరించింది. చెట్టుచాటు నుండి చంపడం న్యాయమా అన్న వాలి ప్రశ్నకు ''దండింప తగిన వానితో రాజు ఎదురుగా నిలబడి యుద్ధం చేయాలనే ధర్మం లేదు'' అన్న ధర్మ సూత్రాన్ని బహిర్గతం చేస్తాడు రాముడు! మృత్యువే లేకుంటే అహంకార పూరితులైన వారికి పట్టపగ్గాలుం టాయా'' అని అనడంలో రామ పాత్ర కావాలంటే బాహ్యంగా వాలికి ఈ ధర్మబోధచేసినట్లని పించినా ఇది సుగ్రీవుడికి కూడా ఇచ్చిన నర్మగర్భమైన సందేశంగా కూడా చెప్పుకోవచ్చు.

రాముడు సాధుగుణ స్వభావుడు సరస, సామ, దాన, బేధ, దండోపాయ చతురుడు మిత్రధర్మమును ఎరిగినవాడు, మిత్ర అధర్మమును సహింపనివాడు, సతీ వియోగమున తల్లడిల్లువానిగను సృష్టిచేసి రామ పాత్ర సాధారణము నుండి అసాధారణతకు ఎదిగినట్లుగా పాత్రను విశ్వనాథ ఎరుక చేసినారు. మిత్రుని సుఖమును తలచి రాముడు ఒక పరిధిలో తానును సంతోషించి నాడు. అంతలోనే సహజ మానవ స్వభావమును ప్రకటితము చేయుచు, సుగ్రీవుని యెడ వైర భావములను ప్రదర్శితము చేసినాడు. ఇటుల ఒక పాత్రను దంద్వ భావముల ఒకే విధముగా తెలియజేయుట యందు విశ్వనాథ ఔన్నత్యమును, ఔచిత్యంను పాటించినారు. ఈశ్వర అనీశ్వర తత్వములను విశ్లేషించి వివరించుట అనునది విశ్వనాథ వారి గొప్ప ప్రయోగముగా భావింప వచ్చును. రాముడు సుగ్రీవుని స్నేహమును అగ్నిసాక్షిగా చేసుకొనుట చేత ఒక యెడ పవిత్రత మరొక విధముగా నిప్పుతో చెలగాటమాడరాదన్న విజ్ఞత ప్రదర్శించి తన అవతార మూర్తి మత్వమునకు పెంపు గూర్చినారు. ఈ విధముగా విశ్వనాథ కల్పవృక్ష రాముడు లోక వ్యవహారములను తనవిగా చేసుకుని అలౌకికా నందమునకు పెన్నిధిగా ఆత్మీయ మూర్తిగా ప్రకాశించి నాడు. గడచిన కాలము, జరిగిన ఘటనలు విధిలీల అనిపింప జేసి రాముని సామాన్యునిగాను, కష్టముల కోర్చి ఔదార్యమును నిల్పి సర్వధర్మముల ఆటపట్టు అయి ఉన్న రాముడు సుగ్రీవుని జాడ కానక ఆతనిని, అతని బుద్ధిని వక్రమని తలంచుట యుక్తమేనను విశ్వనాథ వారి భావన మూలమునకు ప్రాణము పోయుచు, సతీవతి బంధమును, మిత్ర ధర్మమును యుగయుగములకు అందించవలెనను విశ్వనాథ వారి తపన కిష్కింధ

కాండము నందు రాముని ప్రతి కదలికలోను ద్యోతక మవుతుంది. హితునికి సోదరుని ద్వారా మంచి మాటను, మాట మరచిన యెడల ముంచుకువచ్చు ఆపదను తెలియజేయుట ద్వారా రాముని సమయ పాలనము మిత్రుని యెడ తరుగని గౌరవము ప్రకటితములై లోకాను సరణమునకు రాముడొక్కడే ఆదర్శ ధర్మమని ప్రతిపాదించుచు విశ్వనాథ ఒక సందేశమును లోకమునకు అందించి కాగల లోక కళ్యాణ కార్యమునకు రాముని సంసిద్ధుని చేసి వెలుగు చీకటుల సమ్మిళితమే జీవితమని రామపాత్రకు సరిపోల్చి సత్యమును ఈ సన్నివేశమునందు సజీవత్వము చేసి నిలిపినారు.

భరతుడు :

సూర్యుని తేజస్సుతో సమానుడైన శ్రీరాముని మాటలను విని భరతుడు, రామాబంగారముచే అలంకరించిన ఈ పాదుకల పై నీ పాదములను ఉంచుము. ఈ పాదములే సమస్త లోకమునకు యోగ క్షేమములను కలిగించును. అని చెప్పగా రాముడు ఆ పాదుకలను తొడిగి కొని మరల విడచి మహాత్ముడైన భరతునకు ఇవ్వగా వాటికి (పాదుకలకు) నమస్కరించి శత్రుసంహారకుడైన ఓ రామా ! నేను జటలను, నార చీరలను ధరించి ఫలములు తినుచూ, రాజ్యభారము నంతయు నీ పాదులక పై వుంచి నగరము బయటనే "(నంది గ్రామము నందు) నివసిస్తూ పదునాలుగు సంవత్సరాలు నీ కొరకై ఎదురు చూస్తూ ఉంటాను. పదునాలుగు సంవత్సరాల అనంతరము మరునటి దినమున నాకు నీవు కనబడక పోయిన అగ్నిలో ప్రవేశిస్తాను అని పలుకగా, రాముడు అతని మాటలను అంగీకరించెను. ఓ భరతా ! నీ తల్లియైన కైకేయిని భక్తితో చూచుకొనుము, ఆమె పై కోపము చూపకుము. నా పైన సీత ఒట్టు పెట్టి చెప్పుచున్నానని కన్నీరు కార్చుతూ దీనవదనుడై భరతుడు వెళ్ళుటకు అనుజ్ఞనిచ్చెను. అంతట ప్రతాపవంతుడు, ధర్మవేత్త అయిన భరతుడు చక్కగా అలంకరించబడిన ఆ పాదుకలను పూజించి, రామునకు ప్రదక్షిణము చేసి, పాదుకలను ఉత్తమమైన ఏనుగుపై ఎక్కించుకుని బయలు దేరగా రాముడు వారి నందరిని అభినందించి పంపెను.

లక్ష్మణుడు :

రాముడు రాత్రులందు శయనించి ఉన్నప్పుడు భార్యా (సీత) స్మరణము చేత దుఖించు చున్న రాముని లక్ష్మణుడు ఓదార్చుచు ఓ ! వీరుడా ! నీవు దుఃఖించవద్దు. నీవు లోకములో చేయవలసిన కర్తవ్యములను చేయుచు, వాటి ఫలము సిద్ధించుటకై దేవతలను కూడ పూజించు చుందువు. మరియు నీవు (రాముడు) ఆస్తికుడవు, ధర్మస్వభావము కలవాడవు, కనుక నీవు దుఃఖమును విడచి పెట్టుము. అపుడే నీవు రావణుని సంహరించగలవు అని పలికెను. లక్ష్మణుడు పలికిన హితకరమైన శుభ కరమైన, మాటలను వినిన రాముడు ఓ! లక్ష్మణా! ప్రేమ, స్నేహముగల హితము కోరు, సత్యమైన పరాక్రమము కలపురుషుడు ఏ మాటలను చెప్పవలెనో ఆ మాటలను చెప్పినావు. నేను ఈ శోకమును విడచి, అడ్డులేని నాతేజస్సును వృద్ధి పొందించుకుంటాను. శరత్కాలము కొరకై నిరీక్షిస్తాను. అనగానే లక్ష్మణుడు సంతోషముతో ఓ! రాజా! నీవు చెప్పినట్లుగానే సుగ్రీవుడు అచిర కాలములో,నీకిష్టమైన పనినంతను చేయును. కనుక శత్రువులను సంహరించుట యందు సమరుడవైన నీకు కోపమును అణచుకుని శరత్కాలము కొరకు వేచి యుండుము అని పలికెను.

కర్మ వివేచనుడైన సుగ్రీవునితో కూడి ఉన్న రాముడు, కర్మ కతీతమైన ఈశ్వర తత్వమును కలిగి ఉన్నప్పటికి మానవాతారుడగుట చేత కర్మాధీనుడే అన్న విషయాన్ని తెలియజేస్తూ విశ్వనాథ శ్రీరాముని హితైషిగా ప్రవేశపెట్టి మిత్రుని రాజ్యాభిషిక్తుని చేయడానికి సమకడతాడు. కిష్కింధ పరముగా వచ్చిన ఉత్సవ ఆహ్వానాన్ని పితృవాక్య పరిపాలనా ధర్మముతో ముడివేసి తిరస్కరించిన రామునిలో సౌమ్యతను తెలియజేసి

సత్యవాక్య పరిపాలనాదక్షునిగా నిలిపి విశ్వనాథ రాముని ద్వారా లోకానికి గొప్ప ధర్మ సందేశాన్ని అందించాడు. వనవాస కాలమునందు, పంచవటి యందు, చిత్ర కూటము నందు తోడై, నీడై ప్రాణాధికమై, గౌరవము నకు పెంపుగూర్చునదై అలరించిన సీతాపతి కిష్కింధ గుహావాసమునందు లేకపోవుట నొల్లజాలకతలచి తలచి దుఃఖించుచు, తనువు, మనస్సు లగ్నము చేసిన రామునిలో నిజమైన పతిని దర్శింప జేశారు విశ్వనాథ. ప్రకృతి రమ్యాకృతి అణువణువునా సామాన్యులను పులకరింప చేస్తున్నప్పటికి రాముడు రమణి ఆకృతినే ఎదనిలుపు కొనినవాడై, శూన్యమున వర్తిల్లునట్లుగా క్షణమొక యుగముగా తల్లడిల్లుచు ప్రత్యక్ష పరోక్షము లందు, అన్ని విషయములందు ఏక స్వభావము కలిగి ఉన్నత మూర్తిమత్వమున ప్రకాశించినాడని తెలియ జేయుటయే విశ్వనాథ ప్రధానోద్దేశ్యమని అవగతము అవుతుంది. అవ్యాజమైన సోదరప్రేమ రాముని కష్టకాలమందు, ఇష్టమగు మాటల పలికింప జేయుట ద్వారా సౌమిత్రి రామసన్నిధిలో మిత్ర, భ్రాత పాత్రల పోషించి రాముని కర్తవ్యోద్యుక్తుని చేసినాడు. రాముడు దుఃఖమున మరచిన కర్తవ్యమును తిరిగి స్మరణకు తెచ్చుకొనినవాడై దృఢ నిశ్చయుడైనాడు. ఈ ఘట్టమున విశ్వనాథ రాముని దు:ఖ వివశునిగా తెలియజేసి నటి, కార్యసాధనయందు కుశలత గల వానిగా వ్యవహరించు వ్యక్తిత్వమున దర్శింప చేసినారు.

ఆధార గ్రంథాలు :

1) మహాభారత వైజయంతి -భారతీధార్మిక విజ్ఞాన పరిషత్, అశోక్‌నగర్, గుంటూరు, 2004
2) తెలుగు సాహిత్యం-మనోవిశ్లేషణ, కోడూరి శ్రీరామమూర్తి, విశాలాంధ్ర పబ్లిషింగ్, హైదరాబాద్ ,2001
3) తెలుగు సాహిత్యంలో ప్రక్రియలు- వెలమల సిమ్మన్న దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం.
4) ఆంధ్రమహాభారతం-ఔపదేశిక ప్రతిపత్తి, డా॥ నందుల గోపాలకృష్ణ మూర్తి, 1982.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రాచీనాంధ్ర కావ్యాలలో కవుల గురుస్తుతి

– డా॥. అల్లు గణేష్, టి.జి.టి. తెలుగు ఉపాధ్యాయుడు, డా॥బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం, అడవి తక్కెళ్ళపాడు, గుంటూరు.

ఈ విశ్వంలో ఉన్న అన్ని ప్రాణులలో మాట్లాడగలిగే శక్తి ఉన్న జీవి కేవలం మానవుడు. చిలుకలకు మనిషి నేర్పించిన మాటలనే తిరిగి పలికే శక్తి ఉంది గాని, స్వతంత్రంగా మాట్లాడగలిగే శక్తి ఉన్నది మానవుడికి మాత్రమే. భాష ఒక జీవనది లాంటిది. తమ చుట్టూ ఉన్నవాళ్ళకి అర్థం అయ్యే విధంగా సమాచారాన్ని చేరవేయడానికి భాష పుడితే, తమకు తెలిసిన భాషలో, తమ భావాలను వ్యక్తపరచడానికి కవిత్వం పుట్టింది. ప్రతిభ ఉన్న వాళ్ళందరూ సహజంగా కవిత్వం చెప్పగలరు. కొంతమంది కవిత గురువుల ద్వారా ప్రేరణ పొంది కవిత్వాన్ని వెలువరిస్తారు. ప్రతిభా వ్యుత్పత్తి అభ్యాసాలను పెంపొందించుకుని కావ్య హేతువులుగా మలచుకొని కవిత్వం చెప్పిన వాళ్ళు ప్రాచీనాంధ్ర సాహిత్యంలో కొంత మంది ఉన్నారు. తమ తమ కావ్యాలలో కవితా గురువులను ప్రశంసించడం, కవితా గురువులను ప్రస్తుతించడం కావ్య అవతారికలో కనిపిస్తుంది. అలా తమ తమ కావ్యాలలో కవితా గురువులను స్తుతించిన కవులను ఈ పరిశోధనా వ్యాసంలో పరిచయం చేస్తున్నాను.

గురువును ఆశ్రయించి అతడి ప్రేరణ, శిక్షణ చేత తన కావ్య నిర్మాణ శక్తి పెరిగినప్పుడు, ఆ గురుస్మరణ చేయటంలో ఔచిత్యం ఉంది. గురువులలో కొందరు మతదీక్షతోపాటు సారస్వత దీక్షను ఇచ్చిన వారు ఉన్నారు. అలాంటి గురువులను స్మరించిన మన ప్రాచీనాంధ్ర కవులను కొందరిని ఈ పరిశోధన పత్రంలో పరిచయం చేస్తున్నాను.

పాల్కురికి సోమనాథుడు తన బసవపురాణావతారికలో "ఖ్యాత సద్భక్తిమై గల కట్టకూరి పోతిదేవర పదాంబు జషట్పదుండ" అని చెప్పుకున్నాడు. ఈ పోతి దేవర ఎవరో తెలియదు. వీరశైవుడని అనుకోవడానికి తగిన విశేషణము లను ఇతనికి ఉపయోగించలేదు. కనుక ఇతడు సోమనాథుడికి అక్షరోపదేశం చేసిన గురువై ఉండవచ్చు అని పూర్వ పరిశోధకుల అభిప్రాయం.

పాల్కురికి సోమనాథుని కవితా గురువు కరస్థలి విశ్వనాథయ్య. ఈ విషయము అనుభవసారములో ఇలా ఉంది.

"విమల చిత్రపూర్తి విశ్వేళ వరమూర్తి
వినయవర్తి భువన వినుత కీర్తి
విభు కరస్థలంబు విశ్వేశు కారుణ్య
జనిత విమల కావ్య శక్తియుతుడ"

అని సోమనాథుడు తెలియజేశాడు. బసవపురాణావతారిక గద్యలలోనూ కరస్థలి విశ్వనాథుడు కవితా విద్యాగురువుగా పేర్కొన్నాడు. పిడుపర్తి సోమనాథుడు కూడా పాల్కురికి సోమనాథుడి విద్యాగురువు కరస్థలి విశ్వనాథుడని చెప్పాడు.

ఇక శ్రీనాథుడి యుగంలోని కవి అయిన పినవీర భద్రుని గురువు భారతీతీర్థులు. "భారతీ తీర్థయతి సార్వ భౌమగురు కృపాతిశయ లబ్ధ కవితా విభూతి గలిగి, గౌరవము గాంచినాడవు కవులచేత" అని శృంగార శాకుంతలము (1-22) లో చెప్పడం వలన భారతీతీర్థులు అతని కవితా గురువు అని తెలుస్తోంది. ఈ భారతీతీర్థులు యతిసార్వభౌముడు, పరమ బ్రహ్మాను సంధాత. నానార్థాలంకృత బంధుర శ్రుతి రహస్య జ్ఞాతుడు; ముక్తికాంతుడు. భారతీతీర్థుల మంత్రోపదేశం వలనే పినవీరభద్రుడు, అతని అన్న పెద వీరభద్రుడు జన్మించారని పిల్లలమర్రి వంశస్థుడైన పెనుమళ్ళ సోమనాత్యుడు తన సీమంతినీ పరిణయంలో రాశాడు. దీనిని బట్టి తన జన్మకు కారణమైన భారతీతీర్థులను పినవీరభద్రుడు తన కృతులలో భక్తిపూర్వకంగా స్మరించాడని చెప్పవచ్చు.

పోతన వీరభద్ర విజయావతారికలో తన గురువైన ఇవటూరి సోమనను స్తుతించాడు. ''పిన్నవాడవను వెరపుమానుము. నాప్రసాదమహిమచే నెంతయైన గవిత చెప్పగలవు'' అని సోమగురువు పోతనతో చెప్పినట్లు వీరభద్ర విజయం కావ్యంలో అవతారికలో ఉంది. పోతన తన గ్రంథాన్ని సోమగురునికి వినిపించినట్లుంది.

అల్లసాని పెద్ద పుట్టుకచేత అద్వైతి. అయినా విశిష్టాద్వైతాన్ని అవలంబించాడు. ''ఆ రోజుల్లో విజయ నగరంలో వైష్ణవానిదే పైచేయి. రాయలవారి వజ్ర సింహాసనం కన్నా వారి గురువులైన తాతాచార్యులవారి ధర్మాసనమే సభలో ఒక బెత్తుడు ఎత్తుగా ఉండేది'' అని శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు, రామకృష్ణుని రచనా వైఖరిలో రాశారు. దీనిని బట్టి విజయనగర కాలమునాటి వైష్ణవ మత గురువుల ప్రాబల్యం తెలుస్తుంది.

''కొలుతున్ మద్గురు విద్యా
నిలయున్ గరుణా కటాక్ష నిబిడ జ్యోత్స్నా
దళితాశ్రిత జన దురిత
చ్ఛల గాఢ ధ్వాంత సమితి శఠకోపయతిన్''

(మనుచరిత్ర.పీ.6.)

అని అల్లసాని పెద్దన తన గురువైన శఠకోపయతిని స్తుతించాడు. ''శఠకోప తాపసప్రసాదము'' వలననే తనకు కవిత్వ మబ్బినట్లు మనుచరిత్ర ఆశ్వాసాంత గద్యంలో పేర్కొన్నాడు. తెనాలి రామకృష్ణ కవి పాండురంగ మాహాత్మ్యంలో ''కావ్యకళా కలాప మీడేరుటకు'' తన గురువైన భట్టరు చిక్కాచార్యులను భక్తితో భజించాడు. వైష్ణవంలో తెగలను గురించి పుట్టపర్తి నారాయణా చార్యులుగారు ఇలా తెలియజేశారు. ఆ రోజుల్లో వైష్ణవంలో రెండు తెగలున్నాయి. ఒకటి ఉత్తరాది సంస్కృత సంప్రదాయాన్ని అనుసరించే వడహల తెగ, రెండోది తమిళ సంప్రదాయాన్ని పాటించే తెంగల తెగ. తాతాచార్యుల వారిది వడహల సంప్రదాయం. రామ కృష్ణుడి గురువుగారైన భట్టరు చిక్కాచార్యుల వారిది తెంగల సంప్రదాయం. ఈ ఇద్దరి మధ్య స్పర్ధలు ఉం డవచ్చు అని రామకృష్ణుని రచనా వైఖరిలో చెప్పారు.

లింగమగుంట తిమ్మకవి తన చతుర్వాటి కామాహాత్మ్యంలో తన గురువుగా చిక్క భట్టరాచార్యుణ్ణి స్తుతించాడు. ''రంగనాయకపాద రాజీవయుగ్మ సేవకు డైన'' చెన్న భట్టరాచార్యుడై ఉండవచ్చునని కందుకూరి ఈశ్వరదత్తుగారు ఊహించారు.

సంకుసాల నృసింహకవి తన కవికర్ణ రసాయనము (మాంధాతృచరిత్ర) అవతారికలో భట్ట పరాశరుణ్ణి తన గురువుగా పేర్కొని సుతించాడు. అయ్యలరాజు రామభద్ర కవి రామాభ్యుదయావతారికలో తన గురువుగా మమ్ముడి వరదాచార్యుణ్ణి కొల్చాడు. సారంగు తమ్మయ వైజయంతీ విలాస అవతారికలో తన గురువైన కందాళ అప్పలా చార్యుణ్ణి భక్తితో స్తుతించాడు. పాండురంగ మహాత్మ్యాన్ని కృతిగొన్న విరూరి వేదాద్రిమంత్రి కూడా కందాళ అప్పలా చార్యుల శిష్యుడే. కందాళం వారు శ్రీవైష్ణవులు. ద్విపద శ్రీరంగమాహాత్మ్యాన్ని రచించిన ముకుందయోగి కందాళ అప్పలాచార్యుల శిష్యుడనని తన గ్రంథంలో చెప్పు కున్నాడు. చంద్రభానుచరిత్రను అంకితం పొందిన వేంకటపతిరాయలు (క్రీ॥శ॥1586-1611) తిరుమల తాతాచార్యులు, కందాళ అప్పలాచార్యులు అనే వైష్ణవా చార్యులు మతగురువులుగా ఉన్నట్లు తరిగొప్పుల మల్లన చంద్రభాను చరిత్రావతారికలో తెలియజేశాడు. వేంకటపతి రాయలకు వీర వేంకటపతి రాయలు అని నామాంతరము. ఇతడు వసుచరిత్ర కృతిపతి అయిన తిరుమలరాయల నాల్గవ కుమారుడు. కనుక పాండురంగ మహాత్మ్య కర్త అయిన తెనాలి రామకృష్ణుడు, సారంగు తమ్మయ, ముకుందయోగి, తరిగొప్పులమల్లన 16వ శతాబ్దము నాటికి కవులని నిశ్చయింపవచ్చునని జి.నాగయ్య గారు అభిప్రాయపడ్డారు. క్రీ॥శ.1542లో గండికోట ప్రభువు కందాళ అప్పలాచార్యులకు ఒక దానశాసనం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సాంబోపాఖ్యాన కర్త అయిన రామరాజు రంగప్ప రాజకవికి మంత్రోపదేష్ట

అవ్వడమే కాకుండా, శ్రీతిరుమల శ్రీనివాసాచార్యులు కళాప్రపూర్ణోదయ కృతిపతి అయిన నంద్యాలకృష్ణరాజునకు కూడా గురువై ఉన్నాడని కళాపూర్ణోదయంలో

విశ్రుత తిరుమల తాతా
ర్య శ్రేష్ఠాన్వయ సుదర్శనాచార్యతనూ
జ శ్రీనివాస గురుచర
ణాశ్రయణ సమార్జి తాఖిలాభ్యుదయునకున్ - అనే పద్యాన్ని బట్టి తెలుస్తోంది. రంగప్ప రాజు నంద్యాల కృష్ణమ రాజు కంటె పెద్దవాడని వాళ్ళ మూల పురుషుడైన ఆర్వీటి బుక్కరాజు నుండి లెక్కిస్తే తెలుస్తోంది.

ప్రౌఢకవి మల్లన రుక్మాంగద అవతారికలో తన గురువును శంభుస్వరూపునిగా భావించి కీర్తించాడు.

"ప్రణవ పంచాక్షరీ మంత్ర ప్రణుతి నిగుడ
నాది శంభు స్వరూపమై యధిక మహిమ
నున్నతికి నెక్కు శివదేవయోగిపుత్రు
శక్తినాథుని మద్గురు స్వామి దలతు"

- రుక్మాంగదచరిత (1-12)

అప్పకవి ఆరుగురు గురువులను పేర్కొని స్తుతించాడు. తనకు రెండవ వేదాన్ని చెప్పిన మూర్తి సర్వన్నను, శబ్దశాస్త్రాలను చదివించిన కాండూరి గిరి దేశికుణ్ణి సకల సిద్ధాంతాలను బోధించిన సూరభట్టును, లక్షణవేత్తను చేసిన మంచికంటి యోబనకవీంద్రుని, స్మార్తకర్మములు నేర్పించిన సభలలో పూజ్యుణ్ణి చేసిన కొలిచలిమల్ల సింగరాచార్యులను, ఆగమములుపదేశించిన రాజయోగి వర్యుని విద్యా గురువులుగా అప్పకవి తన లక్షణ గ్రంథములో అవతారిక (1-31)లో స్తుతించాడు, పలువురు గురువులను పేర్కొని సుతించుట వలన అప్పకవి విద్యావైదుష్య వికాసవైఖరులు వ్యక్తమౌతున్నాయి.

దూబగుంట నారాయణకవి తన పంచతంత్రంలో నాగరార్యుడైన మహేశ్వరుణ్ణి, శ్రీనివాస విలాస సేవధి కర్తయిన శ్లేష్మలూరి వేంకటార్యుడు వాధూల అప్పలా చార్యుణ్ణి, లంకాకావిజయం రాసిన పిండిప్రోలు లక్ష్మణకవి అనంతాఖ్యుణ్ణి, నీలసుందరీపరిణయాన్ని రాసిన కూచిమంచి తిమ్మకవి దెందులూరి లింగయను తమ తమ గురువులుగా తమ గ్రంథ అవతారికలో స్తుతించారు. ఇవి కొన్ని వాక్యాలలో గమనించిన కవిగురుస్తుతులు. ఈ విధంగా ప్రాచీన కావ్యాలలో కవులు తమ తమ గురువులను స్తుతించారు. తమకు జీవితంలో అనేక విద్యల్ని, జీవితానుభవాల్ని, కవితా లక్షణాల్ని నేర్పించిన గురువర్యుల్ని కొనియాడారు. ఈ స్తుతుల వలన చరిత్ర, ఆనాటి సంస్కృతీ సాంప్రదాయాలు ఆనాడు సమాజంలో గురువులకిచ్చిన గౌరవం తెలుస్తుంది.

ఉపయుక్త గ్రంథ సూచికలు :

1) బసవపురాణం-సోమన పాల్కురికి,
2) శృంగార శాకుంతలం-పినవీరభద్రుడు పిల్లలమర్రి,
3) మనుచరిత్ర-పెద్దన అల్లసాని,
4) కవికర్ణ రసాయనం-నృసింహ కవి సంకుసాల,
5) కళాపూర్ణోదయం-సూరన పింగళి,
6) రుక్మాంగద చరిత్ర-మల్లన్న ప్రౌఢ కవి,
7) వీరభద్ర విజయం-పోతన బమ్మెర,
8) పంచతంత్రం -నారాయణ కవి దూబగుంట,
9) అప్పకవీయం-అప్పకవి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గురజాడ కళా సృష్టికి దర్పణం కన్యాశుల్కం నాటకం

- డా॥. లోపింటి గిరీష్ కుకూర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం.

"కందుకూరి, తిరుపతి వేంకటకవులు.. గురజాడ కంటే గొప్పవారు కావచ్చు. అయితే అధుక సాహిత్య విప్లవ కారులు కారు. ఏ కవికైనా సరే అతు చుట్టూ ఒక సమాజం, ఆ సమాజానికి ఒక చరిత్ర, ఆ చరిత్రకొక పరిణామం ఉంటాయి. సమాజానికి చారిత్రక పరిణామగమనంలో కవి సాహిత్య స్థానం నిర్ణీతమవుతుంది. కవి ప్రగతిశీలి, ప్రతిభా శాలి అయితే ఆ గమనాన్ని అతడు మరింత వేగవంతం చేస్తాడు. సామాజిక పరిణామానికి విప్లవ పంథాలో వేగం సాధించిన మహాకవిగా గురజాడ అప్పారావుకి నమస్కరిస్తున్నాను".

- శ్రీశ్రీ

తెలుగు సాహిత్యంలో అనేకానేక ప్రక్రియలు అన్ని కూడా సాహిత్యాన్ని సుసంపన్నం చేసాయి. అనేక మంది రచయితలు కవులు తమ రచనలు ద్వారా సమాజాన్ని జాగృతం చేసారు వారిలో గురజాడ అప్పారావు తెలుగు జాతి గర్వించదగ్గ కవి. ఆయన రచనల్లో కన్యాశుల్కం నాటకం బహుళ జనాదరణ పొందింది. ఆ నాటకం తెలుగు సాహిత్యాన్ని ఎంత ప్రభావితం చేసింది అంటే కన్యాశుల్కానికి ముందు వెనుక అంతా శూన్యమే అన్నంత. ఏ సాహిత్యం అయిన సరే రెండు ప్రయోజనాలను ఆశించి ఉండటం సహజం ఆ సమాజంలో జరిగే వాస్తవాలను చిత్రీకరించడం అలాగే ఆనాటి సమాజంలో ఉన్న నిద్రాణ స్థితి నుండి ముందుకు తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించడం. కన్యాశుల్కం నాటకం మొదట 1892లో ప్రదర్శింపబడింది. తరువాత 1897లో రెండవ ముద్రణ పొందింది.

కన్యాశుల్కం నాటకం వాస్తవికంగా ఉన్న మానవ జీవన చిత్రాన్ని సమాజ వాస్తవ రూపాన్ని అద్భుతంగా చిత్రించిన నాటకం. ఈ నాటకంలో ఉన్న పాత్రలు వర్తమాన సమాజంలో కూడా చాలానే చూస్తూ ఉన్నాం. బాల్య వివాహాలు, బాల వితంతువులు, కన్యాశుల్కం, వేశ్యలు, లాయర్లు, దొంగ స్వామిజిలు, లాయర్ల మొదలగున పాత్రల స్వభావం గురించి అప్పుడు చెప్పినప్పటికీ ఇప్పటికి కూడా ఇలాంటి స్వభావం గల వ్యక్తులను మనం చూస్తున్నాం అంటే కవి క్రాంతదర్శి అనడానికి నిదర్శనం ఏమో అనిపిస్తుంది. ఈ నాటకం ప్రధానంగా సమాజంలో లో ఉన్న కన్యాశుల్కం ఆధారంగా చిన్న పిల్లలనును ముసలివాళ్ళకిచ్చి వివాహం చేయం అతడు వివాహం చేసుకొనే వయస్సుకే వృద్ధాప్యంలో ఉండటం వలన మృతి చెందడం వారు బాల వితంతువులుగా నిలవడం అప్పటి పరిస్థితులు తార్కాణంగా నిలవడం గురజాడ వారు అప్పటి రాజు పరిపాలన కాలంలో 344 బాల్యవివాహాలు జరిగాయి అని గుర్తించి సంఘసంస్కరణ దృక్పథంతో ఈ నాటక్ను రాయడం జరిగింది.

కన్యాశుల్కం నాటకంలో పాత్రచిత్రణ చాల అద్భుతమైనది. అగ్నిహోత్రావధానులు తన కూతురును లుబ్ధావదనులుకు ఇచ్చి వివాహం చేయడం వెనుక అనాటి ఆచారాలు మాత్రమె కాకుండా అగ్నిహోత్రావధానులుకు ఉన్న ధనాశ కూడా స్పష్టంగా కుపిస్తుంది. ఎట్టి పరిస్తితులు లోను కూడా తను అనుకొన్న నిర్ణయాకి కట్టుబడి ఉంటాను అని అతడిచే మొదటిగానే చెప్పిస్తారు. తాంబూలాలు ఇచ్చాను ఇంకా తన్నుకు చావండి. అని చెప్తాడు. అలాగే గిరీశం పాత్ర విషయాకొస్తే విధ్యవంతుడుగా ఉంటూ సమాజాన్ని తట్టి లేపే ఉపన్యాసకుడిగా ప్రసంగాలు ఇస్తూ నటించే వ్యక్తి మోసాలు అబద్దాలు పబ్బం గడుపుకోవడాకి వేసే వెకిలి వేషాలు నమ్మించి మోసం చేయడం అతడి స్వభావం అతడికి దాదాపు దగ్గరి స్వభావం గలవాడే రామప్ప పంతులు కూడా దానికి తోడు గిరీశం పాత్ర నాటక్కుకి పుష్టి

చేకూర్చింది అని చెప్పాలి దానికి తోడు ఆ పాత్రకు హాస్యం కూడా తోడవ్వడం ఇంకా అద్భుతం అనిపిస్తుంది. ఈ నాటకం ప్రారంబం ముగింపు రెండు కూడా గిరీశం పాత్రతోనే జరుగుతాయి.

నాటకంలో మరొక ముఖ్యమైన పాత్ర మధురవాణి ఈ పాత్ర నాటకంలో మొదట వేశ్యగా కుపిస్తున్నప్పటికీ నాటకం అంతా అయిపోయే సరికి ఒక గొప్ప మనిషిగా దర్శనం ఇస్తుంది. చాకచక్యం, సమయస్ఫూర్తి గల స్త్రీగా మాత్రమే కాకుండా చేసే వృత్తితో సంబంధం లేకుండా గొప్ప నీతిగల పాత్ర కనిపిస్తుంది. గిరీశంతో ఉన్నపుడు వారి ఒప్పందానికి గడువు అవ్వక ముందు రామప్ప పంతులు మధుర వాణి ను తాకడానికి ప్రయత్నిస్తే ''మొగోదికైన ఆడదానికైనా నీతి ఉండాలి. తాక వద్దు అంటే చెవిని బెట్టారు కదా'' అనే మాటలు మధురవాణి వ్యక్తిత్వానికి నిదర్శనం. మధురవాణి ధైర్యం కలది అతి తెలివైనది ఎదుతవారికి సహాయం చేయడంలో ముందు ఉంటుంది. ఆమె సమయస్ఫూర్తి మనకి కన్య వేషంలో శిష్యున్ని మారు వేషం వేయించి లుబ్ధావదాన్లుకు కట్ట బెట్టడంలో తెలుస్తుంది. ఒకానొక సందర్భం లో '' వృత్తి చేత వేశ్యు గనుక చెయ్యాల్సిన చోట ద్రవ్యాకర్షణ చేస్తాను గాని మధురవాణి కి దయదాక్షిన్యాలు సున్నా అని తలిచారా'' అనే మాటలు తన పాత్ర ప్రవర్తనలకు అక్షర సత్యం.

ఇన్ని పాత్రలు మధ్య అగ్ని హోత్రావదన్లు ఎలాగైనా లుబ్ధవదన్లుకు తన కూతురుచ్చి పెళ్లి చేయాలనీ యోచనలో ఉంటాడు ఈ విషయం తెలియని అగ్ని హోత్రవధన్లు భార్య తన తమ్ముడు కరటక శాస్త్రితో ఈ వివాహం ససేమిరా జరగకుండా ఉండడానికి కరటక శాస్త్రి తను కొన్న ఒక ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి అు నిర్ణయించుకొు తన శిష్యుడికి మారు వేషం వేయించి మిగిలిన కథం తా కూడా మధురవాణిచే నడిపించా సాగుతాడు. మధురవాణి ఈ వివాహంలో కీలక పాత్ర తీసుకొని లుబ్ధవదన్లుకు ఆ మరు వేషం శిష్యుడుచే వివాహం జరిపించి ఆ పాత్రకు ముగింపును తీసుకు రావడం మరొక అద్భుతమైన విషయం.

గిరీశం అగ్నిహోత్రావధాన్లు ఇంటికేల్లక అక్కడ బుచ్చమ్మ మీద మనసు పారేసుకోవడం ఎలాగైనా ఆమె ణి పెళ్లి చేసుకోవాలి అనే పట్టుబట్టి ఆమెకు తను ఇచ్చే ప్రసంగాలు కూడా వితంతువులు వారి వివాహాలు చేయడానికి తను చేస్తున్న కృషిని గురించి చెప్పడం అప్పారావు ఈ పాత్ర ద్వారా నాటి సాంఘిక విషయాలను తెలియజేస్తాడు. సొజన్యారావు పంతులు వకీలు ఈ నాటకం చివర్లో వస్తాడు గిరీశాన్ని మొదట పెద్ద ముషి గొప్పోడు అనుకొన్నప్పటికీ చివరికి అతడు బడాయికోరు అనితెలిసి గెట్ అవుట్ అంటాడు. రామప్ప పంతులు పాత్ర దాదపు గిరీశం లాగ ఉన్నప్పటికీ అంత వేగంగా చిక్కేవాడు కాదు అయినప్పటికీ మధురవాణి మాత్రం అతడి నిజ స్వరూప్ని యిట్టె కుపెట్టేస్తుంది.

ఇక ఈ నాటకంలో భాష విషయాుకొస్తే గురజాడ వారు చాల సరళమైన సులభంగా తేలికైన పదాలతో ప్రుధవైన పదజాలంతో రాసారు. మాట్లాడే భాషకు చాల దగ్గర సంబంధం ఉన్నట్లు రాసిన పదాలు చాలానే ఉన్నాయి. ఇక ఈ నాటకంలో ప్రధాన సమస్య విషయానికొస్తే దేశంలో ఎదో ఒక మూల ప్రాంతంలో ఉన్న సమస్యను ఇతివఅత్తంగా తీసుకొనే రాసిన నాటకంగా ఒక దురాభిప్రాయం ఉండేది. కాని భారత దేశంలో అన్ని ప్రాంతాలకు చెందిన సమస్యలు ఈ నాటకంలో మనకు కనిపిస్తాయి కన్యావిక్రయం, బాల్య వివాహం, వితంతు పునర్వివాహం, వేశ్యగమనం, మూడచారాలు, అవినీతి, ప్రాచీన నూతన వ్యవస్థలు మధ్య సంఘర్షణ ఇమ్ను ఉన్నాయి.

''ఆ నాటకమూ, మరికొన్ని రచనలూ బ్రాహ్మణుల జీవితాలను గురించి రాసినవనే మాట నిజమే కానీ, కొందరు విమర్శకులు భావిస్తున్నట్టుగా, ఆ కుల ప్రయోజనాల 'కోసం' ఎంత మాత్రమూ కాదు. బ్రాహ్మణ సంప్రదాయాల్లోని కరడుగట్టిన పితృస్వామ్య కుటుంబా

లను బహిర్గతం చెయ్యడమన్నది సమాజంపై బ్రాహ్మణాధిపత్యాన్ని బలహీనపరిచే ప్రయత్నమే. గురజాడ దృక్పథానికి ప్రాతినిధ్యం వహించినవి పీడితులైన స్త్రీల పాత్రలే తప్ప, పురుష పాత్రలు కావు. చివరికి, గౌరవనీయుడిగా కొంత ఆధిక్యత పొందిన సౌజన్యారావు సైతం మధురవాణి చేతిలో పరాజయం పొందిన వారే." అంటారు కాత్యాయని విద్మహే.

ప్రతి కవి సమాజహితం కోరే రచనలు చేస్తారు. సమాజాన్ని ప్రతిబింబించే రచనలు చేస్తారు. కానీ గురజాడ మాత్రం సమాజంలో మార్పుకోసం రచనలు చేశారు. అప్పటికే ఉన్న వివాహ వ్యవస్థ, బాల్యవివాహాలు, వేశ్యవృత్తి వంటి సమస్యలను తన రచనల్లో ప్రతిబింబించే వారు. కన్యాశుల్కంతోపాటు ఇతర రచనల్లో కూడా ప్రధానంగా ఈ సమస్యలు కుపిస్తాయి. నాటి సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలను దుయ్యబట్టడానికి, తద్వారా సంఘాన్ని సంస్కరించడానికి గురజాడ చేసిన కృషి అమోఘం. అందుకే 'తిక్కన, వేమన, గురజాడ' అంటూ ఓ సందర్భంలో శ్రీశ్రీ ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. రాజకీయ నాయకులు కూడా చేయలేని పని కవిగా అప్పారావు చేశారన్న విషయం గుర్తుంచుకోవాలి.

ఆధార గ్రంథాలు :

1. కన్యాశుల్కం నాటకం - గురజాడ అప్పారావు
2. గురజాడ అప్పారావు ఆధునిక స్త్రీ ఆయన ప్రతినిధి - ఎస్.కాత్యాయని
3. శతవసంత సాహితి మంజీరాలు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సెప్టెంబర్ 17, 1948 యుద్ధాంతర విలీనం, పాక్షిక విమోచనయే

– డా॥. నాగం కుమార స్వామి, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి, పాలమూరు విశ్వవిద్యాలయం.

మానవత విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవాలే పునాదులుగా పాలన వ్యవస్థలు ఏర్పడాలని ఆకాంక్షించిన డా.॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ "చరిత్రను విస్మరించిన వారు చరిత్రను సృష్టించలేరని" ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. అంటే గతకాలపు చరిత్రలోనుంచి వర్తమాన ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరింపు వెలుగులో భావితరాల భవిష్యత్తును ఊహించి నిర్మించాలని దాని అర్థం. అదీ మానవ సమాజానికి సంబంధించిన ప్రపంచ చరిత్ర కావచ్చు, లేదా ఒక దేశ, రాష్ట్ర చరిత్రలు కావచ్చు. చరిత్ర ఏదైనా సరే చూసే చూపును బట్టి అలవర్చుకున్న సైద్ధాంతిక దృక్పథాన్ని బట్టి చరిత్ర నిర్వచనాలు, దాని మూలాలు మారుతుంటాయి. ఇవ్వాళ సెప్టెంబర్ 17, 1948 పరిస్థితి కూడా అదే. ఎందుకంటే ఒకరికి అది విలీనంగా, మరోకరికి సంపూర్ణ విమోచనంగా, ఇంకొకరికి దురాక్రమణ విద్రోహదినంగా, ఇంకొంతమందికైతే ఏకంగా జాతీయ సమాఖ్య దినంగా కనబడుతుంది. అందుకే బహుశ ఈ మధ్యకాలంలో దానిపై అనేక వ్యాఖ్యానాలు, నినాదాలు బయటకు వస్తున్నాయి. మరి ఏది నిజం? ప్రజాపోరాటంతో ముడిపడియున్న చారిత్రక సందర్భంనూ, వాటి తాలుకు వాస్తవాలనూ నిగ్గు తేల్చాలంటే నిజాయితీగా, నిర్భీతిగా మాట్లాడవలసిందే. అయినా 1948 నుండి ఇప్పటికి ఎన్ని సెప్టెంబర్ 17లు కాలగర్భంలో కలిసిపోలేదు. ఇప్పుడే ఎందుకింత రాజకీయ చర్చ జరుగుతుంది. కారణం స్పష్టం. చరిత్ర పాడువునా తన ప్రత్యేక అస్థిత్వం కోసం తెలంగాణ పురిటినొప్పులు పడుతూ ప్రజాపోరాటాలకు నిలయంగా నిలుస్తూనే ఉన్నది. సకల జనుల నిర్విరామ త్యాగాల వలన ఏర్పడిన సొంత రాష్ట్రంలో అణగారిన జాతుల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేరని ఈ తరుణంలో ప్రతి చారిత్రాత్మక అంశం, పాలకుల నిర్ణయాలు, మరీ ముఖ్యంగా చరిత్ర పాడువున దోపిడికి గురవుతున్న ప్రజల జీవితాలకు సంబంధించిన ప్రతీది చర్చనీయంశమే అవుతుంది. గడిచిన తెలంగాణ ప్రజాపోరాటాల చరిత్ర నేడు అశేష ప్రజానీకాన్ని మరింత మెరుగైన స్వేచ్ఛ పోరాటాలవైపు నడిపిస్తున్నది. సెప్టెంబర్ 17పైన ఓట్లు, సీట్ల లెక్కల్లో మొగ్గు ఎటువైపు ఉంటే అటు మాట్లాడే పార్టీలు, నాయకులు, కుహనా మేధావులు మన మధ్యలోనే ఉన్నారు. వాళ్ళకు ఇప్పుడు ఏది రాజకీయంగా ప్రయోజనకారమో అదే మాట్లాడుతారు. పైగా వాస్తవ చరిత్ర అదేనని బుకాయిస్తుంటారు. కాని చారిత్రను ఎవ్వరు మన్నుకప్పి సమాధిచేయలేరు. చరిత్ర అంటేనే అణిచివేత, అన్యాయ, దోపిడీలపై తిరుగుబాటుల పరంపర. మరి అసలు సంగతి తేలేదెట్లా? గత చరిత్ర సంఘటలపై వ్యాఖ్యానించేటప్పుడు ఎవరిని, ఏ ప్రజారాశులను ప్రామాణికంగా తీసుకోవాలో పరిశోధనచేసే మేధావులకు ఒక స్పష్టత ఉండాలి. అధికార ఆదిపత్యాలనా? లేక అణచివేత వ్యతిరేక పోరాటాలనా? కుల, మత, ప్రాంత అస్థిత్వాలేవైనా సరే ఆయా కాలంలో సామాజిక నిర్మాణంలో అట్టడుగున ఉన్న ప్రజలు, వారి మహోన్నత స్వేచ్ఛ పోరాటాలే చరిత్ర నిర్వచనానికి ప్రామాణికం కావాలి. సెప్టెంబర్ 17, 1948 విషయంలో కూడా నాటి కాలపు సామాన్య ప్రజలైన ఆదివాసి, దళిత బహుజనుల, పేదల, శ్రమ జీవులైన స్త్రీల బ్రతుకు పోరు బాదల్లోంచి చూడాల్సిందే. అదే చారిత్రక అవసరం. ఎందుకంటే పోరాడే ప్రజాశక్తులే నిజమైన చరిత్ర నిర్మాణాలు.

సెప్టెంబర్ 17, 1948 ని హేతుబద్ధంగా అర్థం చేసుకోవటానికి నాటి రాజకీయ చరిత్రను కొంత క్లుప్తంగానైన

పరిశీలించాలి. దేశ వ్యాప్తంగా బ్రిటిష్ వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటాలు 1947 ఆగస్టు 15 న ముగిసినవి. ఆమేరకు బ్రిటీష్ ఇండియా స్వాతంత్ర దేశంగా ఆవిర్భవించింది. అప్పటికే ఒక బలమైన స్వతంత్ర రాజరిక రాజ్యంగా నిలదొక్కుకుంటున్న నైజాం పాలకుడైన మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ నాటి బ్రిటిష్ పాలకులు కల్పించిన అవకాశాల్లో ఒకటైన 'స్వతంత్రరాజ్యం'' గా ఉండే వెలుసు బాటును ఉపయోగించుకోదలచాడు. అందుకే 1947 నవంబర్‌లో నెహ్రూకాంగ్రెస్‌ప్రభుత్వంతో ''యధాతధాస్థితి ఒడంబడిక'' (స్టాండ్‌స్టిల్ అగ్రిమెంటు) ను నిజాం రాజు చేసుకున్నాడు. దాని ప్రకారం ఎ విదేశీ వ్యవహారాలు, రక్షణ వంటి విషయాలలో తప్ప నిజాం రాజు తన స్వతంత్ర పాలనను హైదరాబాద్ స్టేట్‌లో చేసుకోవడానికి నాటి కేంద్ర కాంగ్రెస్ పాలకులు సుముఖత చూపారు. అయితే అప్పటికే నిజాంపాలనలో రాజకార్ల మతహింసకు బలవుతున్న హిందువులు, క్రైస్తవులు, భౌతిక, బౌద్ధిక మతస్వేచ్ఛ కోసం, ఆర్థిక దోపిడికి, సామాజిక అణచివేతకు నిరంతరం గురవుతున్న ఆదివాసి అడవి బిడ్డలు, మట్టి మనుషులైన దళితబహుజనులు, ఒకరేమిటి భూస్వామ్య, దొరపటేండ్లు, జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లు తప్ప అశేష ప్రజానీకం భూమికోసం, భుక్తికోసం, అత్మగౌరవ విముక్తి కోసం ఊరూరు తిరుగుబాటు జెండాలు ఎత్తారు. వీటికి అప్పటి ఆర్య సమాజికులు, హిందు మహాసభ వారు, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ వారు, లోహియ, జయప్రకాశ్ నారాయణ్ వర్గ సోషలిస్టులు, కమ్యూనిష్టులు నాయకత్వం వహించారు. అయినప్పటికీ నాటి పాలక వర్గాలు తమ పరిపాలన అస్థిత్వాలు వేరైనప్పటికీ (రాజరిక నిజాం, పార్లమెంటరీ కాంగ్రెస్ పాలన) తమ అధికారాల కోన సాగింపే లక్ష్యంగా పొత్తులు, ఎత్తులు వేసారని సుస్పష్టం. శ్రమదోపిడికి, బానిస బతుకులకు వ్యతిరేకంగా తెలంగాణ పల్లెలన్నీ ఉప్పెనలా ఉప్పొంగి స్వేచ్ఛా సమాజ స్థాపన కోసం మరోవైపు రక్తతర్పణం చేశాయి. అవి నిరంకుశ నిజాంకు, రాజకార్ల దాష్టీకానికి, స్థానికంగా నిత్యం వేదించే దొరపటేల్ దార్లకు, జాగీదార్లకు, మక్తేదార్లకు చరమగీతం పాడే ప్రజా పోరాటాలు. ఇది సత్యం. కాకపోతే అప్పటికీ రష్యా, చైనా దేశాలలో అక్కడి శ్రామిక జనాలు నాటి నరహంతక రాజరిక వ్యవస్థలను కూల్చేస్తున్న పోరాటాలను గమనించిన నెహ్రూ, పటేల్‌లు తెలంగాణలో సకల జనులు జరుపుతున్న నిజాం వ్యతిరేకపోరు కాస్త సంపూర్ణ ప్రజా విప్లవ పోరై, అప్పుడే సాధించిన తమ అగ్రకుల, ఆదిపత్య వర్గాల పాలన వ్యవస్తకే పెనుముప్పనీ భావించటం వల్ల కావచ్చు, లేదా పాకిస్తాన్ వలె మరో ప్రత్యేక ముస్లిం రాజ్యంగా హైదరాబాద్ రాష్ట్రం ఏర్పాడితే దక్షిణ భారతదేశ సమగ్రతకే ప్రమాదమనీ గ్రహించటం వలన కావచ్చు, కారణాలేమైనప్పటికి 1948 సెప్టెంబర్ 13 న హైదరాబాద్ సంస్థాన విలీనం పేరిట భారతసైన్యం హైదరాబాద్ సంస్థానంపై ''ఆపరేషన్ పోలో'' పేరుతో సైనిక చర్యకు పూనుకొన్నది. కేవలం ఐదు రోజులలోనే నిజాం సైన్యాన్ని, రాజకార్లను ఓడించి హైదరాబాద్ స్టేట్‌ను భారత యూనియన్‌లో భాగంగా చేర్చారు. విచిత్రంగా మీర్ ఉస్మాన్ ఆలీఖాన్‌ను హైదరాబాద్ రాష్ట్రానికి రాజ్‌ప్రముఖ్ (గవర్నర్)గా నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వం.అక్కడితో భారత ప్రభుత్వ సైన్యాలు ఆ యుద్ధంను ఆపి ఉంటే సెప్టెంబర్ 17 ను సాంకేతికంగానైన హైదరాబాద్ విలీన దినంగానైన భావించే అవకాశం ఉండేది. కానీ భారత ప్రభుత్వ సైన్యాలు రెట్టించిన ఉద్రేకంతో తెలంగాణ పల్లెలపై విరుచుకు పడ్డాయి. అలా దాదాపు 1948-1951 మధ్య కాలంలో ఎట్టి నిర్మూలన, భూస్వామ్య దోపిడి వ్యవస్థ అంతం కోసం పరితపిస్తున్న అనేకమంది కమ్యూనిస్టు వాసనలున్న మట్టి మనుషుల ఊపిరులను బలిగొన్నది. ఎంతోమంది ఆదివాసి, దళితబహుజన, పేద ప్రజల నెత్తురు ఏరులైపారింది. అప్పటి వరకు నిరంకుశ నిజాంకు గులాంగిరి చేసిన దొరలు, పటేండ్లు, భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు రూమీ టోపిలు వదిలి ఖద్దర్ బట్టలు, గాంధీ టోపీలు ధరించి మళ్ళీ తెలంగాణ పల్లెల్లో ఆదిపత్య అధికారాలకు

నిలువెత్తు సాక్షాలుగా అవతారమెత్తారు. వేలాది పల్లెల్లో వెలసిన శ్రమజీవుల దండు ఇరుసు ఇరిగింది. ఎర్ర జెండాల రెపరెపలు మూగబోయాయి. కూలీ జనాలకు పంచిన లక్షలాది ఎకరాల భూములు మళ్ళీ అగ్రకుల అదిపత్య వర్గాల చేతుల్లోకి జారుకున్నాయి. శ్రమను దోచిన గడీలు మళ్ళీ రూపం మార్చుకున్న అధికార శిభిరాలైనవి.దొడ్డి కొమురయ్య, బందగీ, రేణిగుంట రామిరెడ్డి, వరంగల్ మొగులయ్య గౌడ్‌లు చిందించిన రక్తం, బైరాన్‌పల్లి, గుండ్రాయిపల్లి, అప్పంపల్లి, పరకాల ప్రజల ప్రాణత్యాగాలు, బండి యాదగిరి, వందేమాతరం రామచంద్ర రావులు చూపిన ధైర్యసాహసాల పోరుకు సందెన పడింది. ఇంతటి రాజకీయ మాయవాదానికి నాటి నెహ్రూ-కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిగట్టింది. ఫలితంగా తెలంగాణలో సామాజికంగా ఉన్నతకులాలు, ఆర్థికంగా ఎదిగిన ఆదిపత్య వర్గాలు నాటి హైదరాబాద్ రాష్ట్రానికి పాలకులైనారు. ఇప్పటికి కొద్దిగా అటుఇటుగా ఆ కుల, వర్గాలే అవసరాల రిత్యా తమ రాజకీయ రూపం, రంగు మార్చుకొని ఏలికలుగా చలామణి అవుతున్నారు. పార్టీలు ఏవైనా కావచ్చు, పరిపాలన ఎంత కాలమైన కావచ్చు, అణగారిన ప్రజాపోరు తెలంగాణ అస్థిత్వానికే అడ్డుకట్ట వేస్తున్నారు. అటుపిమ్మట ఉమ్మడి ఆంధ్రదేశం పేరుమీద చరిత్ర నిండా, సాహిత్యం నిండా అదిపత్య కోస్తాంధ్ర పాలకులు చొరబడుతుంటే మౌనవత్రం పాటించారు. ఎట్లైతేనెం, నిరంకుశ నైజాంతో, భారత సైన్యంతో హోరాహోరిన పోరాడిన అట్టడుగు ప్రజల నెత్తురు సాక్ష్యం నిలువెత్తు పోరాటకేరాటంగా బావితరాల ముంగిట నిలచింది. విశాలాంధ్రలో ప్రజారాజ్య స్థాపన రూపంలో కమ్యూనిస్టులు వేసిన దారులు కావచ్చు, అధికార అదిపత్యంతో వనరులను కబళించే అంధ్ర పాలకుల ఆలోచనలు కావచ్చు, కారణం ఏదైన తెలంగాణలో ఎక్కడ నీటి చుక్కలుంటే అక్కడ గుంటూరు పల్లెలు వెలసినవి. ఉద్యోగ, సహజ వనరుల, రాజకీయ పదవు లలో పెద్దమనుషుల ఒప్పందం కలిపించిన హక్కులు, సమానత్వ వాటాలు గల్లంతయ్యాయి. నోటికాడి కూడు కోల్పోయారు. కొలువులు లేక పరాయి దేశాలకు ప్రాణాలు పణంగా పెట్టి వలసలు పోయారు. తమ ప్రాంతాలలోనే స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లేని బ్రతుకులు సాగిస్తున్నారు. అందుకే తెలంగాణ పల్లెలు నిత్యం స్వాతంత్ర్య ఆకాంక్షల పల్లవిలను మ్రోగిస్తున్నవి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ పాలనలో పెద్ద గుణాత్మ మార్పులేమి రాలేదు.

ఈ అణచివేతలకు అన్యాయాలకు, దోపిడిపాలనకు చరిత్రలో బీజాలు ఎక్కడ పడ్డాయి? వెతుక్కొవలసిన బాధ్యత నేటి తరంపై లేదా? ఈ ప్రశ్నలకు సమాధానం నిజాయితీగా వెతికితే 1948 సెప్టెంబర్ 17 రోజు హైదరాబాద్ స్టేట్ యుద్ధాంతర విలీనంతో కూడిన పాక్షికవిమోచననే అవుతుంది. సంపూర్ణ విలీనం ఎందకు కాదంటే యుద్ధనీతిలో ఆక్రమణనే ఉంటుందితప్ప పరస్పర చర్చల సంవిలీనమునకు అవకాశం ఉండదు. కాకపోతే యుద్ధంలో విజయం సాధించిన వర్గాలు మాత్రమే ఆ ఆక్రమణను విలీనం అంటారు. సాధించిన కొత్త రాష్ట్రంలో అణగారిన ప్రజల ఆత్మగౌరవ, స్వపరి పాలన అస్థిత్వంను కోరుకుంటున్న ఇప్పటి సందర్భంలో 1948 సెప్టెంబర్ 17 ను నేటి అకాంక్షలకు లెంకెవేసి చూడాలి. అది నేటి తెలంగాణ మట్టి మనుషుల అస్థిత్వ పోరాటానికి ఎంతైన అవసరం. అది నిజంగా విమోచనే అయితే నరహంతక నిజాం ప్రభువే మళ్ళీ ఎలా రాజ్ ప్రముఖ్ అయ్యాడు? వేలాది హిందు, క్రైస్తవుల మాన ప్రాణాలు తీసిన ఖాసీం రజ్వీ ఎలా పాకిస్తాన్‌కి చేరగలి గాడు? గైర్‌ముల్కి ఉద్యమాలు ఎందుకు వచ్చిన్నట్లు? "ఇడ్లీసాంబారు గోబ్యాక్" నినాదానికి విలువేంటి? 1969 మొదలు 2014 వరకు ఎగిసిపడిన విద్యార్థి లోక ఉద్యమ నెత్తుటి పొరాటాల అస్థిత్వమేమిటి? ఆత్మగౌరవం, న్యాయధర్మాల స్థాపన కోసం రక్తతర్పణం చేయుటకు సైతం వెనుకడుగు వేయక దూసుకెళ్ళి పోరాట వారసత్వం, ఉద్యమ స్ఫూర్తి ఎందుకీ నెలలో ఇప్పటికీ

కొనసాగుతుంది? పరాయి సంస్కృతిక ఆదిపత్యం, ఆర్థిక దోపిడి, రాజకీయాదిపత్యాలు అంతమై పచ్చని తెలంగాణ కావాలని కలలుకన్న నేటితరం పోరాటాలను సాగించి నందుకే కదా ఒక బెల్ల లలిత హత్య. శ్రీకాంత చారి, పృథ్వి నాయక్, యాదయ్య, వేణు గోపాల్ రెడ్డి, సాయి కుమార్, సువర్ణలు..వందలాదిగా ప్రాణాలు అర్పించారు. చరిత్ర ఇదైతే, సెప్టెంబర్ 17 ను సంపూర్ణ విమోచన దినంగా జరపాలనటంలో న్యాయమెంత? ధర్మమెంత? ఆలోచించాలి. యుద్ధంలో ఓడిన నిజాం యొక్క ముస్లిం అస్థిత్వం మాత్రమే ఆ వాదనకు కారణమైతే తెలంగాణలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు శ్రమిస్తున్న బి.జె.పి. పప్పులో కాలేసినట్లే. రాజకార్లను ఎదిరించిన సోయబుల్లా ఖాన్, బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించి సవాల్ విసిరి కోఠి రెసిడెన్సీలో ప్రాణాలు అర్పించిన తుర్జాబ్ ఖాన్ త్యాగాల మాటేమిటి? దోపిడి గడీల సంస్కృతికి వ్యతిరేకంగా మట్టి మనుషులతో పాటు కదం తొక్కి ప్రాణాలర్పించిన దూదేకుల, పింజారి ముస్లింల పోరాటాలకు చరిత్రలో స్థానం లేదా? అధికార టి.ఆర్.ఎస్. పార్టీ గోడమీది పిల్లి వాటంగా నిన్నటి వరకు విలీనం అన్నది, నేడు జాతీయ సమాఖ్య దివాస్ అంటున్నది. ఇందులో అధికార దాహమే తప్ప అణువంతైన నీతి, నిజాయితి లేదు. కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, బి.జె.పి.కి వ్యతిరేఖంగా వ్యవహరించాలనే ఆత్రుతలో సెప్టెంబర్ 17పై స్పష్టతను కోల్పోతున్నట్లు కనబడుతుంది.

తెలంగాణ ఇప్పటికి కులాదిపత్యం, మతమౌడ్యం లేని సంపూర్ణ సమాజ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ఒక యుద్ధభూమే. అణచివేతలకు గురవుతున్న ప్రజ లందరు ఇప్పటికి దిక్కార స్వరాలే. అందుకే తెలంగాణలో అణచివేయబడుతున్న ప్రతి అస్థిత్వం తమ జాతుల పోరాట వీరత్వాన్ని, త్యాగాలను ఆలంబన చేసుకొని ఉద్యమిస్తున్నారు. కాకతీయుల మీద కత్తి దూసిన సమ్మక్క, సారక్క, జంపన్నలను, మొఘల్ ప్రభువును ఎదురించి నడిచిన సర్వాయి పాపన్నను, విస్నూర్ దొర గడీని దిక్కరించిన చాకలి పొలమ్మను, నీజాం దోపిడీలను ఎదురొడ్డి గోండుల స్వయంపాలనకుప్రాణాలడ్డిన కొమరంభీం, రాంజి గోండులను, రెడ్డి, వెలమ దొరల గడీలలో మానాలు కోల్పోయి, ప్రాణాలిచ్చిన మట్టి మాల, మాదిగ తల్లులను మదిలో దాచుకొని ఆదివాసి, దళిత బహుజనులు, పేదప్రజలు నేడు నికార్సయిన సంపూర్ణ సామాజిక న్యాయ తెలంగాణ కోసం పరితపిస్తున్నారు. స్వంత గడ్డమీద జరుగుతున్న దోపిడి మొదలుకొని నయా-వలస పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాద అణిచి వేతను ఎదిరించుటకు ఇప్పటికి వాళ్ళు సిద్ధంగానే ఉన్నారు. కాకపోతే కడుపునిండిన ఆగర్భ మేధావులే తటపటాయిస్తున్నారు. అందుకే అణగారిన జాతిజనుల గాయమైన ప్రతిగుండె, తెగిపడిన మొండెం, బూడిదైన ప్రతిదేహం సంపూర్ణ ఆత్మగౌరవ తెలంగాణ ఎన్నటికైనా తమదేనని నినధీస్తున్నాయి. కాబట్టి సెప్టెంబర్ 17, 1948 ను తెలంగాణలోని అగ్రకులాలలో అప్పటికే పాలక వర్గాలుగా ఎదిగిన వారికి నిజాం రాజరిక వ్యవస్థ నుండి విమోచన కలిగించిన రోజుగా చూడాలి. అట్లాగే వారే నేటికి పాలక వర్గాలుగా కొనసాగుటకు అవకాశం కల్పించినట్లుగా గ్రహించాలి.అయితే నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలోని దొరతనానికి నిజాం రాజరిక వ్యవస్థను ఎదిరించిన ఆదివాసి, దళితబహుజనులకు, పేద ముస్లింలకు, స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయ సూత్రాల కేంద్రంగా ఏర్పడే భారత రాజ్యాంగానికి లోబడి పనిచేయుటకు సిద్ధమైన పార్లమెంటరీ పాలనను సూత్రప్రాయంగానైన పరిచయం చేసిన సందర్భంగా సెప్టెంబర్ 17, 1948 చరిత్రలో నిలుస్తుంది. ఆ ఆదారంతోనే సంపూర్ణ న్యాయంకోసం, ఆదిపత్యం లేని శాంతి కోసం తెలంగాణ ప్రజారాశులు ఇప్పటికి పరితపిస్తునే ఉన్నారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బాబ్రీ మసీదు విధ్వంసం – కవుల ప్రతిస్పందన

– డా॥. నేతల లలిత, తెలుగు అధ్యాపకులు, ఐడియల్ డిగ్రీ కళాశాల, కాకినాడ.

ముస్లింలు, హిందువులు తెలుగునాట సామాజిక, సాంస్కృతిక జీవన స్రవంతిలో కలిసిపోయి వున్నారు. వారి మధ్య మత విద్వేషాలకు తావులేదు. ఆ పరిస్థితులు కారణంగా ముస్లింలకు తాము మైనారిటీలమన్న స్పృహ లేదు. అందువల్ల ముస్లిం కవులు కూడా ప్రత్యేకంగా తమ వర్గ సాహిత్యాన్ని ఏనాడూ సృష్టించలేదు. 1980 తర్వాత ఈ దేశంలో హిందూత్వ శక్తులు బలపడి ఛాందస భావం విస్తరించడానికి హేతువయ్యింది. ఈ ఛాందసం మైనారిటీ వ్యతిరేక శక్తుల్ని ఒకటి చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ వచ్చింది. అనంతర కాలంలో హిందూ ముస్లింలు మధ్య సంఘర్షణలు, వైషమ్యాలు, భేదాభి ప్రాయాలు ఏర్పడుతూ వచ్చాయి. దీని వల్ల 1990 ఆరంభం నాటికి మైనారిటీ స్పృహ ఏర్పడింది. భారతదేశంలో ముస్లింలు పాకిస్థాన్‌ని ప్రేమిస్తారని, దేశభక్తి లేదని చేసే కొందరి వాదనలు ముస్లింలు ఐక్యతకు దారితీస్తాయి. తొలుత దళితోద్యమంలో భాగంగా కవిత్వాలు రాసిన వీరు ప్రత్యేకంగా సొంతగొంతుక విన్పించారు. దీనికి కారణం దళిత వాదుల్లో కొందరు ముస్లిం వాదుల్ని దళితులుగా అంగీకరించకపోవడమే. మైనారిటీ అనే పదంలో క్రైస్తవులు కూడా వస్తారు కాబట్టి వారి ప్రమేయం లేనప్పుడు మైనారిటీ అని పిలవటం కంటే ముస్లింవాదం అనే పేరుతో ఉద్యమాన్ని కొనసాగించారు.

400 సం॥ల క్రితం బాబ్రి మసీదును మొగల్ చక్రవర్తి బాబర్ పేరుమీదుగా అతని సేనాధిపతి మీర్‌బాకి ఉత్తరప్రదేశ్‌లోని అయ్యోధ్య నగరంలో నిర్మించారు. క్రీ॥శ॥ 16వ శతాబ్ధం నాటి మసీదును ఇప్పుడు రామాలయం అనే చర్చనీయమైన చారిత్రక ఆధారాలు చూసిస్తూ దానిపై హిందువులు వివాదానికి దిగి 1992 డిసెంబర్ 6న కూల్చివేశారు. ఇది ముస్లిం వర్గాల్లో పెను అలజడిని రేకెత్తించింది. వారి మత మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వ్యధ చెందారు. ఈ తెలియని చరిత్రను తప్పుతూ ఇంతటి విధ్వంసాన్ని సృష్టించిన వారి అహేతుక చర్యల్ని ఖండిస్తూ ముస్లిం కవులు కవిత్వం రాశారు.

మతాహంకారంతో జరిగిన బాబ్రి మసీదు కూల్చివేత దర్ఘటనకు ప్రతిస్పందనగా ఖాజా రాసిన కవిత జీహాద్, దీనిలో రామపాదం తాకి రాయి మనిషైతే ఈ మనుషులు మత పిచ్చితో ఉన్మాదులుగా మారి మసీదును ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆనాడు ప్రదర్శించిన త్రిశూలాలు, జెండాకర్రలు, గునపాలు అన్నీ తమ కళ్ళముందు నేటికీ కదం తొక్కుతూనే వున్నాయని, ఇంకా మతహంకారానికి నా జాడలు కుతుబ్‌మీనార్‌లై బులాద్ దర్వాజులై జమ్మా మసీదులై మహారాజా ప్యాలెస్‌లై గుచ్చుకుంటూనే కలవరం పెడుతూనే వుంటాయి.

మైనార్టీలది విద్వేషాల్ని రేపే స్వభావం కాదని, ప్రేమమయ హృదయమని దానికి తార్కాణం తాజ్ మహల్ అని పేర్కొన్నారు. ఎటువంటి అరమరికలు లేకుండా భారత జాతిలో భాగంగా మెలిగే తమకు ఇలాంటి సంఘటనలు ఉత్పన్నమౌతున్నాయంటూ "మనషుల్ని మగ్గాలతో తొక్కి జంతువుల్ని ఊళ్ళల్లో పెంచడం మాత్రం సహించలేను" ఈదేశంలో ప్రముఖ ప్రసిద్ధ కట్టడాలు, చారిత్రక ఘట్టాలు ముస్లింలు నిర్మించినవనే చారిత్రక సత్యాన్ని గుర్తించాలని హితవు పలికారు. మతోన్మాదులు ఎన్ని కట్టడాలు కూల్చినా, ఎంత మందిని చంపి నష్ట పరిహారాన్ని ప్రకటించినా మౌనం వహిస్తాం, కానీ దేశాన్ని మతం పేరుతో చిన్నా భిన్నం చేయడాన్ని మాత్రం సహించమని హెచ్చరించారు.

లౌకిక రాజ్య భావాన్ని అది అమలౌతున్న తీరుని గూర్చి చెబుతూ 'లౌకిక స్వప్నం' అనే కవితలో యాకూబ్ గతాన్ని

తవ్వి కొంతమంది లబ్ధిపొందాలని కుట్రపన్నుతున్నారని, ఆ కుట్రలో భాగమే బాబ్రీ మసీదు కూల్చివేత అని స్పష్టం చేశారు. మూడు గోపురాలు, మూడు సింహాలు, మూడు రంగులు ఈ దేశంలో ప్రశ్నార్థకంగా మారాడాన్ని వివరించారు. పేరుల్లో మత గుర్తింపు తగిలించుకుని అంతా అప్రమత్తమయ్యారని ''ఊపిరి పోసుకోకముందే మతాన్ని నిర్ణయించే భూమ్మీద నున్న కొత్తగా ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నాను. మనిషి మనుగడ తప్ప మిగిలిన వాటికి ప్రాధాన్యానిచ్చే దుష్ట సాంప్రదాయాన్ని దుయ్య పట్టారు. దేవుళ్ళు కూడా మనుషుల్ని పావులుగా వాడు కుంటూన్నారని, మతం పేరుతో జరిగే దురంతాల్ని విమర్శించారు. ''నేను ఒక కట్టడాన్ని దాన్నెవరు కూల్చడానికి ప్రయత్నించినా నేను మనిషిలా ప్రశ్నిస్తాను ప్రతీసారి నేను లౌకిక స్వప్నం గురించే మాట్లాడుతాను'' అంటూ లౌకికవాదాన్ని గూర్చి గొప్పగా వివరించడమే కాక ఆచరణలో కూడా చూపాలని హితవు పలికారు. ఎన్ని సమస్యలు ఎదురైనా అక్షరాలా లౌకిక వాదిగానే జీవిస్తాననే విషయాన్ని తేటతెల్లం చేశారు.

ఎవరి మత విశ్వాసాలు వారి కుంటాయని, ఇతరుల విశ్వాసాల్ని ధ్వంసం చేసిన తర్వాత జరిగిన పరిణామాన్ని చిత్రించిన కవిత యాకూబ్ రాసిన 'కాలనాళిక'. ఇలాంటి చర్యలు, అవమానాలు, అవహేళనలు ఎవరుచేయకుండా కాలమే బాధ్యత వహిస్తుందనే విశ్వాసాన్ని వెలుబుచ్చారు. ''నామతం మానవ కన్నతల్లి అని గొంతెత్తి పిలిచిన వాణ్ని'' తాము స్వేచ్ఛా స్వాతంత్ర్యాల్ని గూర్చి రాజీపడబోమని అందరికి అందుబాటులో వుండాలనే ఆకాంక్షలు వెలు బుచ్చాయి. ఈ దేశం సంస్కృతుల నుంచి ఎవరు తమను దూరం చేయలేరని దాడులు ఎంత ఎదురైతే అంత వికాసం చెందుతాయని స్పష్టం చేశారు.

పసిపిల్లలు వర్షాన్ని ఇష్టపడుతూ తడుస్తూ ఆడు కోవడాన్ని వారి ఆటల్లో కూడా వారిపై మతవైషమ్యాలు పొడచూపడాన్ని 'వాన' అనే కవిత రూపంలో వ్యతి రేకించారు. చిన్నతనం నుంచే మతం పేరుతో మనుషుల్ని వేరుచేయడాన్ని వ్యతిరేకిస్తూ ''ఒక పథకం ప్రకారం నన్ను ముక్కలు ముక్కలుగా నరుకుతుంది. నేను ఎంతమంది పిల్లల్ని కనాలో నేనేం కూరతినాలో అసలు నేనెట్లా బతకాలో తానే నిర్ణయిస్తుంది'' బాబ్రీ మసీదు కూల్చడాన్ని రామమందిర నిర్మాణానికి అడ్డుపడ్డ వారిని తెగనరుకుతాననడాన్ని తప్పుపట్టారు. ఇలాంటి విధ్వంసకర చర్యలు ఎవరు చేపట్టినా ఖండించాల్సిన అవసరం ఎంతైనా వుందని వెలుగెత్తి చాటారు.

ఈ దేశంలో పుట్టిన మైనార్టీల్ని విదేశీయులుగా పరిగణించడాన్ని తప్పుపడుతూ 'భూమి' అనే కవిత రాసారు గౌస్ మొహిముద్ధీన్ భౌమి అనగా విదేశీయుడు అని అర్థం. ఎక్కడ ఏ విధ్వంసం జరిగినా తమ లక్ష్యంగా చేసుకొని విమర్శలు, విచారణలు జరిపించడాన్ని వ్యతిరేకించారు. బాబ్రీమసీదును రామ జన్మభూమిగా భావించిన వారు రేపు తాజ్‌మహాల్ క్రింద ఎవరో ప్రసవించారనీ భావించవచ్చు అలాగే అమర్ నాద్, బద్రినాద్, కేదరనాద్ లాంటి యాత్రలో ఎటువంటి ఆటంకాలు ఏర్పడ్డా అది సృష్టించింది మైనార్టీలనే అభియోగాన్ని మోపగలరని పేర్కొన్నారు. ''ఆఖరికి క్రికెట్టులో చతికిలబడ్డా ననే కర్తను చేస్తూ స్క్రీన్ మిడియాపై ఎగురుతున్న వార్తా విహంగాల రెక్కలు కత్తిరించి కన్నడ బస్తీలను సైతం పాతబస్తీలుగా మార్చావు''. క్రికెట్‌లో పాకిస్థాన్ గెలిస్తే పండుగ చేసుకుంటామని, భారతదేశం ఓడిపోవడానికి మైనారిటీలే కారణమని నిందించే ఉపకార వేతనాల్లో అన్నింటిలో వివక్ష చూపడాన్ని వంచనగా చిత్రించారు. 'సారే జహాసే అచ్ఛా' అంటూనే దానికి భిన్నమైన భావజాలంతో ప్రవర్తించే హిందూ మతోన్మాదుల్ని దుయ్య బట్టారు.

అలాగే బాబ్రీ మసీదు విధ్వంసానంతరం మైనార్టీలు నిరసన ప్రదర్శనలు చేస్తుంటే 1996 డిసెంబరు 6న పాతబస్తీ మసీదు వద్ద పోలీసులు పైశాచికంగా కాల్పులు జరుపుతారు. ఈ కాల్పుల్లో అసదుల్లా అనే యువకుడు మరణిస్తాడు. ఈ యావత్తు సంఘటనను ఇతివృత్తంగా

తీసుకొని గాస్ మొహాయుద్ధీన్ రాసిన కవిత 'ట్రగ్గర్ మరియు కాషాయం'. దీనిలో "వాడు ఒక్కో గుమ్మటాన్ని కూల్చుతుంటే మౌనం మహించిన ట్రగ్లర్లకు నువ్వు నల్లజెండావైనప్పుడే చలనం వచ్చింది" ముస్లిం కట్టడాల్ని కూలగొడుతున్నపుడు మౌనం మహించిన రక్షణా యంత్రాంగం చర్య అని విమర్శించారు. మైనార్టీలకు చీకటి రోజుయితే, హిందువులకు విముక్తి దినం కావడాన్ని వ్యతిరేకించారు.

బాబ్రీమసీదు కూల్చివేత, ముస్లింల పట్ల ప్రభుత్వాల చూపించే వివక్షతలు, హిధూ మతోన్మాదులు చేసే హింసాత్మక చర్యలు మొదలైన అంశాలు చోటు చేసుకున్నాయి. ముస్లింలు జాతీయ స్నేహ భావంతో మెలుగుతారని అలాంటి వారి ప్రవర్తనని అనుమానించ డాన్ని తప్పుపడుతూ ఒక ఇతిహాసం ఒక వర్తమానం అనే కవితను అందించారు యాకుబ్ పాషా "మన ఏడేడు తరాలను డిసెంబర్ గాయం కవిస్తూనే ఉంటుంది". ప్రజా ప్రతి విధులు కూడా మైనార్టీలకు జరిగే అన్యాయాన్ని నివారించడానికి కట్టుదిట్టమైన వ్యూహాత్మక చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. శత్రువు ఎవరో తెలుసుకోగలం కానీ మిత్రులుగా వుంటూ శత్రుత్వాన్ని గోప్యంగా ప్రదర్శించే వారి విషయంలో జాగ్రత్త మహించాల్సి వుందని హెచ్చరించాడు.

ముస్లింలను అభం శుభం తెలియని అమయకులుగా చిత్రించిన కవిత మహమ్మద్ ఖాన్ 'ముసుగు' మక్రి చెట్టులా విస్తరించే మతాలు మానవులకు ఉపయోగపడక పోగా విధ్వంసానికి హేతువులవుతున్నాయని చిత్రించారు. చెట్టు నీడనిస్తూ ఊడల ఉయ్యాలత్తో అలరిస్తూ ఆ నమ్మకం ఎంతోకాలం నిలువలేదని వాపోయారు. "మర్రిచెట్టుపై ఎగరడానికి కాషాయ కొంగల గుంపు రామనామం జపిస్తూ పావురాల రక్తం కళ్ళ జూస్తున్నది" అంటూ చారిత్రక వైభవాన్ని చిన్నాభిన్నం చేయడం, బాబ్రీ మసీదును కూల్చడం వలనేనంటారు. మత మర్రి వెర్రివాళ్ళను చేసి నూరేళ్ళ తాడిచెట్టును దిగమింగిన కాండచిలువగా అభివర్ణించారు. ఈ హైందవ మర్రిచెట్టు నుండి వస్తుంది. కోకిల స్వరం మాధుర్యంకాదని అమాయక పక్షుల ఆర్తనాదాలని మైనార్టీల వెతల్ని చిత్రించారు.

ఈ విధంగా అనేకమంది ముస్లింలు, ముస్లింయేతర కవులు బాబ్రీమసీదు విధ్వంశానికి తీవ్రమైన ప్రతిఘటనను తమ తమ కవితల్లో వెలుబుచ్చారు.

ఆధార గ్రంథాలు :

1. తెలుగులో కవితోద్యమాలు.
2. జల్‌జలా - కవితా సంకలనం.
3. అలావా - కవితా సంకలనం.
4. జీహాద్ - కవితా సంకలనం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మల్లిపురం జగదీశ్ "దుర్ల" – పోరాట కవితలు : విశ్లేషణ

– పాలగడ్డ శ్రైనవతి, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల ప్రక్రియలు ఉద్భవించాయి. ఒక్కో సాహిత్య ప్రక్రియది ఒక్కో ప్రత్యేకత. అటువంటి వాటిలో విశిష్టమైనది. నిత్య నూతనమైనది కవిత్వం. కవిత్వం పాఠకుల మనసును ఆకట్టుకుంటుంది. కవిత్వం కవి యొక్క రచనా నైపుణ్యాన్ని, వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది. తెలుగు సాహిత్యంలో కవితా ప్రక్రియను చేపట్టి పేరొందిన కవుల ఎందరో ఉన్నారు. ఆ కొవలో మల్లిపురం జగదీశ్ కూడా చేరతారు. మల్లిపురం జగదీశ్ బహుముఖ ప్రజ్ఞా శీలిగా కన్పిస్తారు. కథలు, కవిత్వం ఏది రాసినా అందులో ఒక ప్రత్యేకతను, వైవిధ్యాన్ని చూపిస్తారు. చెప్పే విధానంలో తనదైన ముద్రను, నూతన విధానాన్ని అనుసరిస్తారు. జగదీశ్ రాసిన ప్రతి రచనా సామాజిక చైతన్యాన్ని దోహద పడేదే. సాంఘిక రుగ్మతలను తీసుకుని వాటి నిర్మూలనకు తన రచన ద్వారా కృషి చేస్తారు జగదీశ్. సమాజంలో మార్పును కాంక్షిస్తారు. ఎక్కువ శాతం ఆదివాసుల సమస్యలనే కవితా వస్తువుగా తీసుకున్నారు. జగదీశ్ కవిత్వం ప్రముఖుల మన్ననలు పొంది, పాఠకుల హృదయాలలో కలకాలం నిలిచే విధంగా ఉన్నాయి.

పోరాట కవితలు :

తెలుగు సాహిత్యంలో నవీన కవితా రీతి మొదలైన నాటి నుండి నేటి వరకు అనేక అంశాలు కవితా వస్తువులుగా స్వీకరించబడి విస్తరించింది. అనేక మంది కవులు సమాజంలో చైతన్యాన్ని, సంఘ సంస్కరణ ధృక్పథాన్ని తీసుకొచ్చి, నైతిక విలువల్ని, సమాజ పోకడల్ని, సమాజంలో జీవిస్తున్న అనేక మంది మనుషుల మనస్తత్వాన్ని, ఎన్నో సంఘటల్ని కవితలుగా మార్చి తమదైన ఒక ప్రత్యేక ముద్రను సంపాదించుకోగలిగారు.

వర్గ రహిత సమ సమాజ నిర్మాణమే ధేయంగా, తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలబడి వారికి జరుగుచున్న అన్యాయాలను, అక్రమాలను, బాహ్య ప్రపంచానికి తమ కవితల ద్వారా తెలియజేశారు కొందరు కవులు. వారి అనుభవంలో ఎదురైన సంఘటనలు, తారసపడ్డ ఘట్టాలు కవితా వస్తువులైనాయి. అమాయకలైన జనం పక్షాన నిలబడి వారిలో పోరాట పంధాను నేర్పించె ఈ కవిత్వం. సామాన్యుల హక్కుల సాధన కోసం పోరాడక తప్పదని తెలియజేసింది. వర్గరహిత సమాజ నిర్మాణానికి పోరాటమే ఊపిరిగా సాగాలని ఎందరో కవుల తమ కవిత్వం ద్వారా తెలియజేశారు. "పోరాడితే పోయేదేమిలేదు, బానిస సంకెళ్ళా తప్ప" అన్న నెపోలియన్ మాటలను వీరు బలంగా నమ్ముతారు. కావున తమ కవితల్లో, ధనస్వామ్య ప్రభుత్వంపై సామాన్యుడు ఏ విధంగా పోరాటం చేయ్యాలో కవి నేర్పారు. పీడితులు, తాడితులు తమకు జరుగుతున్న అన్యాయాల్ని ఎదిరించి పోరాడక తప్పదని తన కవితల్లో ఉద్భోవించారు జగదీశ్. అటువంటి కొన్ని కవితల్ని పరిశీలిస్తే రచయిత దృక్పధం అవగత మవుతుంది.

జాగో ఆదివాసీ జాగో !!: జాగో ..... ఆదివాసీ! జాగో!!
పీక తెగిపడుతున్నా
కొండలు తరగనేకు
జాగో ..... ఆదివాసీ ! జాగో !!
.....
.....
కొండ .....
కాదిప్పుడు కన్నీటి కుంతడ
అడవి .....
ఆదిపోయిన నిప్పు కాదిప్పుడు
ఈ నేలిప్పుడు ఎర్ర బడ్డ కన్ను

ఈ నేలిప్పుడ,
బిగించిపై కెత్తిన పిడికిలి
ఈ నేలిప్పుడు
గురి తప్పని ఉద్యమాల తూటా

విశ్లేషణ :

ఆదివాసీ ప్రాంతాలలోని విలువైన బాక్సైట్ ఖనిజాన్ని మైదాన ప్రాంత పారిశ్రామిక వేత్తలు తరలిస్తూపోతుంటే బాక్సైట్ ఉద్యమం ఉవ్వెత్తున్న లేచింది. ఆ ఉద్యమానికి మద్దతుగా రచయిత ఈ కవితను రాశారు. ఈ కవిత ద్వారా ఆదివాసులలో పోరాట పంథాను నేర్పారు. జాగో ఆదివాసీ! అంటూ ఆదివాసులను మేలుకొలిపారు. వారికి జరుగుచున్న అన్యాయాలను కవిత ద్వారా వివరించారు. పోరాడితేనే ఆ అన్యాయాన్ని రూపుమాపగలమని తెలియ జేశారు. తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పచ్చని ఆదివాసుల ప్రకృతిని కాపాడుకోవాలని ఉద్భోవించారు. గొంతుకలు తెగిపడినా కూడా వెరకకుండా కొండలు తరగనేయకుండా చూడ మంటాడు కవి. రంగులను మార్చే రాజకీయ నాయకులను గమనిస్తూ ఉండమని అంటాడు. మేక తోలు కప్పుకున్న పులులు ఆదివాసులను ఉద్ధరిస్తామంటునే వారి వెనుక గోతులు తీస్తున్నాయి అని హెచ్చరిస్తాడు. ఆదివాసులని ముందుకు నడిపిస్తామని సంక్షేమ పథకాల పేరుతో, అభివృద్ధి పేరుతో మభ్యపెట్టి పబ్బం గడుపుకుంటున్న వారిని తెలుసుకొని మసలు కోమని చెబుతాడు. ఆదివానులను ఆకాశానికి ఎత్తేస్తామని అంటూనే వారి కాలి కింద నేలను మాయం చేసే మోసగాళ్ళు ఉన్నారని అంటాడు.

వారికి జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరు కోవాడానికి ఆదివాసుల అమాయకులు కారని అంటాడు. వాళ్ళు కన్నెర్ర జేస్తే, వారి పిడికిళ్ళు బిగించి పైకెత్తితే వాళ్ళని ఎదిరించే వారే తీరని నర్మగర్భంగా అంటాడు రచయిత.

పోరు ఎప్పటికీ ఆగదు :

యుద్ధం తప్పని సరైనప్పుడు
ఆయాధం అనివార్యమవుతుంది
అది ఎండు గడ్డి పరకవ్వచ్చు
అక్షరమైనా కావచ్చు
.....
.....
వనాలనే కాదు వాసులనూ నరకడమనే
ఒకానాక సంస్కృతి నేటిదా?
తెగిపడ్డ ఏకలవ్యుని
బొటన వేలు చెబుతుంది ఏనాటిదో?
రాలి పడ్డ శూర్పనఖ
ముక్కు చెవులు చెబుతాయి
.....మన కొండ ఎప్పటిదో!
.....
.....
లక్ష్యం స్పష్టమయ్యి
ఆయుధం అందుకున్నాక
నెమ్మదించాడమోకానే
ఏకలవ్యుడు ఎప్పుడూ
గురితప్పలేదు !

విశ్లేషణ :

తరతరాలుగా ఆదివాసులపై జరిగే దాడులను నివసిస్తూ కవి ఈ పోరాట కవితాను రాసినట్లు నిపిస్తుంది. ఈ కవిత ద్వారా ఆదివాసులకు పోరాడటమెలాగో నేర్పిస్తున్నారు జగదీశ్. యుద్ధం చేయలంటూ ఆయుధం ఉండాల్సిందే అంటాడు. ఆదివాసులను అణగ ద్రొక్కడము నేటిది కాదని ఇతిహాసాల కాలం నాటి నుండి కొన సాగుతున్నాయని అంటాడు. అందుకు ఉదాహరణగా తెగపడ్డ ఏకలవ్యుని బొటనవేలని అడగ మంటాడు. రాలిపడ్డ శూర్పనఖ ముక్కు చెవులు చెబుతా యాంటాడు. వేలుతెగినా, ముక్కుచెవులు నెత్తురోడినా యుద్ధం కొనసాగించడమే అంతిమ లక్ష్యమని ఆదివాసు లను పోరాటబాట చూపుతాడు. ఆదివాసులు ఎవరిపై యుద్ధంచేయలో లక్ష్యం స్పష్టమయ్యిందని, కాని లక్ష్యసాధన నెమ్మదించిందని బాధపడతాడు.

మాట్లాడతాం :

మాకు దీపావళి లేదు
ఉన్నదల్లు చీకటి
నాడు కప్పిన అన్‌రాక& దుప్పటి
మౌనం ఇప్పుడు నిషేధం
మాట్లాడ్డం తప్పనిసరి
ఇప్పుడు మాట్లాడ్డం అంటే
ఆ యుధాల్ని సిద్ధం చేయడమే
ఇప్పుడు మాట్లాడ్డం అంటే
నిశ్శబ్ధంగా మాటు కాయడమే
ఇప్పుడు మాట్లాడ్డం అంటే
కొండ మింగబోతున్నోడి పీక మీద అడుగెయ్యడమే
మాట్లాడుతాం ! మాట్లాడుతాం !
కొండ మీద దీపాలు వెలిగేదాక మాట్లాడుతాం !
మా దీపాలు ఆర్పినోడి దీపం ఆర్పిదాక మాట్టాడుతాం !

విశ్లేషణ :

అమాయక ఆదివాసులు నివాసం ఉండే ప్రాంతాలను పారిశ్రామికీకరణ పేరుతో నాశనం చేస్తుంటే చూస్తూ మౌనంగా ఉండరని ఈ కవిత ద్వారా హెచ్చరిస్తాడు. కవి మౌనంగా ఉంటే ఆదివాసులకు ఎంత అనర్థం జరుగుతుందో కవికి తెలుసు కావున మాట్లాడ్డం తప్పనిసరి అంటాడు. మాట్లాడ్డం అంటే తిరగబడటమే నని పోరాట స్ఫూర్తిని కలిగిస్తాడు. కొండలను మింగడానికి వస్తున్న వాడిని తరిమేయడమే లక్ష్యంగా ఉండాలని దిశానిర్దేశం చేస్తాడు. ఆదివాసుల్లో చైతన్యాన్ని నింపి వారిలో విప్లవ భావజాలం రగిలేలా చేస్తుంటె ఈ కవిత తరతరాలుగా వారికి జరుగుచున్న అన్యాయాలు, అక్రమాలును చూసి తట్టుకోలేక కవితా రూపాన్నిచ్చాడు జగదీశ్.

వెలుగు విస్ఫోటనం :

అడవి .....
నిశ్శబ్ధంగానే ఉంటుంది
దాని మౌనం వ్యూహాత్మకం
.....
.....
నిశ్శబ్ధం
ఒక రహస్య స్థావరమై
మాట్లాడుతూనే వుంటుంది
దాని మౌనం వ్యూహాత్మకం
అసలు రూపం విస్ఫోటనం

విశ్లేషణ :

నిశ్శబ్ధంగా ఉండట మంటే మౌనంగా ఉన్నారని అర్థంకాదు చేతకాని తనం అంతకన్నా కాదు. ఆ నిశ్శబ్ధానికి కారణం వ్యూహాత్మకం వారి మీద జరుగుచున్న దాడులను మౌనంగా భరిస్తూ దాడి చేసే వారిపైకి ప్రతి దాడి చేయడానికి వ్యూహాన్ని రచిస్తున్నారు ఆదివాసుల. వారి భుజాన ఉండే కావిడిబద్ద ఒక ఆయుధం, వారు తాగే పొగాకుచుట్ట దావానలంతో సమానం అణచివేత అధికమైన చోట తిరుగుబాటు తప్పనిసరి అని ఈ కవిత ద్వారా కవి నర్మగర్భంగా సూచించారు.

కొండభాష :

ఊహించిందే
ఇది ముందుగా తెలిసిందే
మారేను ..... ఓటయ్యండి అంటే నమ్మడం
పొరపడడం నిజమే
తోడేలు రంగేసుకుంటే గోవైపోతుంది?
.....
.....
లాభం తప్ప జనం జీవితాలు అక్కరలేని
కుర్చీలకు కొండ నిజరూపం చూపించాల్సిందే
కొండంటే వాడికి తెలిసింది తవ్వడమే
అడివంటే వాడికి తెలిసింది కాల్చడమే
కొండంటే మండడం
అడివంటే అంటుకోవడం

విశ్లేషణ :

అమాయక ఆదివాసులు రాజకీయ నాయకుల

మాయ మాటలు నమ్మి మోసపోవడాన్ని గమనించిన కవి వారిలో పోరాట పంథాను నేర్పించడానికి ఈ కవితా రాశారు. మేక వన్నెపులుల మాయ మాటల్లో పడకుండా ఉండాలని ఉద్భోద చేస్తాడు. జనాన్ని ఉద్ధరిస్తామని అంటూనే వారి వెనుకాలే గోతులు తీసే రాజకీయ నాయకులను నమ్మొద్దని అంటాడు. వారికి కావలసింది లాభమే తప్ప ప్రజల జీవితాలు కాదనె తెలియజేస్తాడు. ఆదివాసులపై చిన్న చూపు చూసే నాయకులకు తమ నిజరూపం చూపించాల్సిందేనని అంటాడు. ఆదివాసుల సంపదను దోడుకుంటూ, ఆదివాసులపై సవతి తల్లిప్రేమ చూపే రాజకీయ నాయకులు ఉన్నంత వరకు వారిలో అభివృద్ధి శూన్యం. ఆదివాసుల నివాస ప్రాంతాల్లో ఉండే విలువైన ఖనిజాలను, అటవీ సంపదను తరలిస్తూ, ఎన్నికల ఉపన్యాసాల్లో మాత్రం వారిని అభివృద్ధి చేస్తామని వాగ్ధానాలు ఇవ్వడం ఆదివాసుల గమనిస్తున్నారు అని అంటారు. ఇటువంటి కహనా రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఈ కవిత సందేశం.

వుంటమాట :

ఎవుల గెలిస్తే మాత్రము కొండకి రావాల?
మాల్లా ఓట్లను కోని ఐదేళ్ళ దాక ఎవడ్రాడుగదా !!
ఐతొక్కమాటా .....
మేము కొండోల్ల మనుకొని ఓట్లడిగి
ఇన్నాల్లూ రాజ్యమేలిన రాజులు
నేల కొరిగినారు
.....
.....
.....
ఇది కొండోడి మాట
మాటంతే మాటె
ఒట్టి మాట కాదు
రేపది రాజుకుని
రగులుకోనున్న పోడుమంట

గిరిజనుల మని చెప్పి నకిలీ ధృవపత్రాలతో గిరిజన ప్రాంతాలను పాలించే రాజకీయ నాయకులను హెచ్చరిస్తూ పై కవిత సాగింది. కొండోల్లమని చెప్పి రాజ్యమేలిన రాజులు నేలకొరిగినా కొత్త కొండోల్లు తెర మీదకి వచ్చారని అంటాడు. వారిని తరిమి తరిమి కొట్టే దాకా పోరాడాల్సిందేనంటాడు. ఆదివాసులు ఐక్యమై ఒకే త్రాటిపై నిలిచనప్పుడు, కలసికట్టుగా అందరిది ఒక మాట అయినప్పుడు ఇటువంటి నాయకులను తరిమి కొట్టడం సాధ్యపడుతుందని భావిస్తాడు కవి. ఆదివాసుల మని చెప్పి ఆదివాసుల ఓట్లతో రాజ్యమేలిన రాజులు ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎక్కువగా కన్పిస్తారు. ఎన్నికలలో ఆదివాసులకు కేటాయించిన సీట్లలో తరతరాలుగా అక్కడి జమీందారులే పోటి చేసి పాలిస్తున్నారు. నిజమైన ఆదివాసీ ఎన్నికలలో ఏనాడు పోటి చేయలేదు. పోటీ చేసినా గెలవలేడు. ఇది గమనించిన కవి తన ఆత్మ వేదనను పై కవిత ద్వారా వెల్లడించాడు.

పాటదారి :

ఇలె నేనల్లెన పాట
నేను పేర్చిన పాట
నలుగురిని కూర్చినేనే
ఒక సమూహమై పాడిన పాట
రేపటి ప్రవాహమవ్వొచ్చు
ఉప్పెనై ప్రపంచాన్ని ప్రశ్నించొచ్చు
పాటంటే ఒక ఆయుధం
పాటంటే ఒక జీవన నాధం
పాటంటే ఒక నిప్పుకణం
నా దృష్టంతా రేపటి మీదే
పల్లవి పదునైన దైతే
చరణాలు వాటం తటవే వేడెక్కుతాయ్
పాట దానంతట దేరగులకుంటుంది
పదిమంతికి దారి చూపుతుంది

విశ్లేషణ :

ఈ కవిత ద్వారా ఆదివాసుల్లో పోరాడేతత్వాన్ని

నేర్పిస్తాడు కవి. పాటల ద్వారా, కవితల ద్వారా ప్రజలను చైతన్య పరచడం సులువు. కథల్లో, నవలల్లో చెప్ప లేకకున్న అంశాని సైతం ఒక చిన్న కవిత ద్వారానో, పాట ద్వారానో చెప్పవచ్చు. ఆదివాసుల సమస్యలను తెలియచేసి, వారిని సంఘటిత పరిచి, సమాహ శక్తిగా ఎదిగేలా చేయాడానికి కవిత్వం ఎంతగానో దోహదం చేసింది. కొంత మంది తన కవిత్వాన్ని పిచ్చి రాతలు గానె రచించనా అదె ఒకనాటికి ఆయుధంగా మారు తుందని ఆశాభావం వ్యక్తం చేస్తాడు. తమ వారిని చైతన్య పరచడానికి కవిత్వం తనకి అత్యవసరమని అందుకే ఆదారిని ఎంచుకున్నానని తెలియజేస్తాడు. రచయిత దృష్టి ఆదివాసుల తన వారిని రేపటి భవిష్యత్తు గురించేనని భావితరాల వారి అభ్యున్నతి కోసం తాను సమెదగా మారడానికి కూడా సిద్ధమేనని అంటాడు.

కలం :

గతం చీకటి
వర్తమానం నెత్తురు
భవిష్యత్ దహనం
జ్వలనం నా కర్తవ్యం

విశ్లేషణ :

ఒక పెద్ద కథ ద్వారా చెప్పలేని విషయాన్ని కూడా ఒక చిన్న కవిత ద్వారా చెప్పవచ్చు. కవి యొక్క కలానికి ఉన్న పదును అటువంటిది. అందుకే కత్తి కంటే కలం గొప్పదని "..... అని నానుడి. ఈ కవిత ద్వారా ఆదివాసులలో పోరాట స్ఫూర్తిని రగుల్చుతూ కర్తవ్యబోధ చేస్తాడు కవి. గతమనే చీకటిలో మగ్గిన ఆదివాసులు వర్తమాన పోరాటంలో నెత్తురు చిందిస్తూ భవిష్యత్తు కోసం ఆశగా చూస్తున్నారని అంటాడు. కవి యొక్క కలం వర్తమామనే నెత్తురు మంటలో జ్యోతిస్తుందని అంటారు. అది భవిష్యత్ రహనానికి కారణమవుతుంది. అతని యొక్క గతమంతా చీకటిలోనే గడిచిందని నర్మగర్భంగా తెలియజేస్తాడు. కవి యొక్క కాలానికి ఎంత సామర్థ్యముంలో ఈ ఒక్క కవిత ద్వారా పాఠకునికి తెలిసిపోతుంది.

ఆధార గ్రంథాలు :

1. దుర్ల కవితా సంపుటి - మల్లిపురం జగదీశ్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నన్నయ ఆరణ్యపర్వం – నల, దమయంతుల అన్యోన్యత

– డా॥. యాళ్ళ ఐ.ఐ.ఎస్. సత్యనారాయణ, తెలుగు అధ్యాపకులు, న్యూఢిల్లీ.

నన్నయ తెలుగు సాహిత్య ప్రపంచానికి పరిచయం చేయనవసరం లేని మహనీయుడు. తెలుగుభాషలో శ్రీమదాంధ్ర మహాభారతాన్ని($2^{1/2}$ పర్వాలు) రచించి తెలుగు ప్రజలకు సాహిత్య భిక్షపెట్టిన ఆదికవి. యుగళ సహస్రవధాని డా: కడిమెళ్ళ వరప్రసాద్ గారు "పద్యమ్ము నెవడురా పాతిపెట్టెదనంచు ఉన్మాదియై ప్రేలుచున్న వాడు" అని పద్యం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. నన్నయగారు పద్యమనే ఫలాన్ని 11వ శతాబ్దంలో పాతి పెట్టగా అది మొలకెత్తి, ఎదిగి మారాకు వేసి వటవృక్షమై పద్యవిద్యకు ఆశ్రయాన్నిచ్చింది. ఈ మొత్తం శ్రీమదాంధ్ర మహాభారతాన్ని ప్రపంచపు విజ్ఞాన సర్వస్వం అనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు.

మనం ప్రస్తుతం 21 వ శతాబ్దంలో జీవనం సాగిస్తున్నాం. సమాజంలో ఉన్న ప్రజల యొక్క అవసరాలు పెరగడంతో ఖర్చులు కూడా పెరిగాయి. ఈనాటి పోటీ ప్రపంచంలో భార్యభర్తల ఇరువురి సంపాదన లేకపోతే సంసార సాగరం ఈదడం కష్టమవు తుంది. ఇటువంటి పరిస్థితులలో భార్యభర్తలిద్దరూ కష్టించి పనిచేయాల్సిన అవశ్యకత ప్రస్తుత సమాజంలో ఏర్పడింది. దీంతో ఒకరికొకరికి మధ్య అంతరం పెరిగి వారి మధ్య అన్యోన్యత కొరవడుతుంది. దీని వల్ల ఎవరి వ్యక్తిగత జీవితాలు వారివిగా సమాజంలో సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ ప్రభావం అభం శుభం ఎరుగని పిల్లల పై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడుతుంది. కాబట్టి నన్నయ గారు రచించిన శ్రీమదాంధ్ర మహాభారతం ఆరణ్యపర్వంలోని నల, దమయంతుల మధ్య ఉన్న అన్యోన్యతను నేటి సమాజానికి అనువవర్తింప చేయడం ఈ వ్యాసం ఉద్దేశ్యం.

కౌరవుల మాయాజూదంలో ఓడి వనవాసానికి వచ్చిన పాండవుల దగ్గరకు బృహదశ్వుడు అనే ఋషి వస్తాడు. ఆయనకి ధర్మరాజు అతిథిసత్కారాలు చేసి వాళ్ళు అధర్మ పరాయణులైన శత్రువులచేత పడిన పాట్లు, జూదంలో జరిగిన మోసం ఆయనకు సవిస్తారంగా చెప్పి మాలాగ నివానస్థలాన్ని, రాజ్యాన్ని, చుట్టాలను విడిచిపెట్టి మృగాలతోపాటు అరణ్యాలలో ఈ విధంగా కష్టాలపాలైన ఇతర రాజులు ఉన్నారా? ఉంటే దయచేసి తెలపండి పరమఋషిశ్రేష్ఠుడా! అని ధర్మరాజు ప్రశ్నించినప్పుడు బృహదశ్వుడు నన్నయ ఆరణ్యపర్వం ద్వితీయాశ్వాసంలో నలోపాఖ్యానం గురించి చెప్తాడు.

నిషధేశ్వరుడైన వీరసేనుడి కొడుకు నలుడు. ఈయనకు జూదం అంటే చాలా ఇష్టం. ఇతడు తన పరాక్రమంచేత రాజులందరిని జయించి సార్వభౌముడై ప్రజలు మెచ్చేవిధంగా రాజ్యపరిపాలన చేశాడు. విదర్భలో రాజైన భీముడు సంతానం లేనివాడు. అతడు అతని భార్య దమనుడనే గొప్పఋషిని ఆరాధించారు. వారికి దమయంతి అనే కూతురు, దముడు, దాంతుడు, దమనుడు అనే ముగ్గురు కొడుకులు పుట్టారు. కొంతకాలం తర్వాత

కం॥ "నలుగుణములు దమయంతికి ? నలునకు
దమయంతి గుణగణంబులు జను లి
మ్ములఱు బొగడుట నిరుపురకును ?వెలసె
మనోభవ వికార విభ్రమ మెదలన్"

– (ఆర.ప, ప - 10, పుట - 171)

పై పద్యంలో నలుడి సద్గుణాలు దమయంతికి, దమయంతి గుణగణాలను నలుడికి పొగుడుతూ ప్రజలు అభివర్ణించి చెప్పటంచేత వారి ఇద్దరికి ఒకరిపై ఒకరికి ఇష్టం ఏర్పడింది. ఇక్కడ ఒకరిపై ఒకరికి మంచి ఉద్దేశం ఏర్పడడానికి ప్రజల యొక్క పాత్ర ఎంతవరకూ

ఉంటుందనేది మనం గమనించాలి. నలుడుకి, దమయంతికి మధ్య దూతగా హంస ఉంటుంది. ఈ హంస నలుడి గొప్పతనాన్ని దమయంతికి, దమయంతి గొప్పతనాన్ని నలుడుకి చెప్పడం వల్ల ఒకరి పై ఒకరికి అమితమైన ప్రేమ ఏర్పడుతుంది. అయితే నలుడి ప్రేమలో మైమరచి ఉన్న దమయంతి వ్యవహారం చెలికత్తెలు విదర్భ రాజైన భీముడికి తెలియజేస్తారు. దానితో ఆయన దమయంతికి స్వయంవరం ప్రకటిస్తాడు. స్వయంవరం గురించి నారద మహర్షి ఇంద్రుడుకి చెప్పగా దానిని చూడడానికి వస్తున్న ఇంద్రుడు, దిక్పాలకులకు భూమిపై నడుస్తున్న నలుడు కనిపిస్తాడు. అప్పుడు దేవతలు ఆకాశంలో వారి విమానాలను నిలిపి భూమిపైకి వచ్చి నలుడితో ఈ విధంగా పలుకుతారు. 'ఎల్లప్పుడు సత్యవ్రతాన్ని దీక్షతో పాటించే ఓ నిషధమహారాజా! నువ్వు మాకు అనువైన దూతగా మా అభీష్టం నెరవేర్చాలన కోరుతున్నాం. నువ్వు దమయంతికి మమ్మల్ని పేర్లతో, బిరుదాలతో ప్రశంసాపూర్వకంగా పరిచయం చేయాలి. అప్పుడు దమయంతి తన ఇష్టం వచ్చినవారిని మాలో ఒకరిని వరుడిగా ఎన్నుకొంటుంది అని ఇంద్రుడు చెప్పగా అప్పుడు నలుడు మీరూ, నేనూ ఒకే ధ్యేయసిద్ధకోసం ప్రయత్నిస్తున్నవాళ్ళం. అటువంటప్పుడు మీరు ఈ పనికి నన్ను వినియోగించడం న్యాయమా! అని నలుడు దేవేంద్రుడుని ప్రశ్నిస్తాడు. నువ్వే కదా మేము ఏ విషయాన్ని అర్థించినా చేస్తానని మాట ఇచ్చావు. ఆడిన మాట తప్పుతావ అని అనడంతో అంతఃపురంలో ఉన్న దమయంతి దగ్గరకి వెళ్ళి జరిగిన విషయం చెప్తాడు. అప్పుడు దమయంతి

తా॥. "ఏ నేడ? నింద్రాదులేడ? వారలకు ?నెప్పుడు
మ్రొక్కుదుబీ నేను నీ ధనమ
భూనాధ! నీ గుణంబులు హంనచేతఉ
?బొలుపుగా విని మనంబున నిల్పియున్న
దానబీ భవన్నిమిత్తమున నిట్లఖిల ?ధారుణినాథ
సార్థంబు రావింపఉ
గా నిష్ణ వలసె లోకఖ్యాతకీర్తి! ?కరుణించి
పతిబుద్ధిఉ గావింపు మిందు"

- (ఆర.ప, ప - 47, పుట - 185)

మానవమాత్రురాలైన నేనెక్కడ? దేవతలైన ఇంద్రాదు ఎక్కడ? నేను వారిని సదా సమస్కరించి అర్చిస్తానుకదా! ఓ నలమహారాజా! నేను నీసొత్తును మాత్రమే. నీగుణాలు హంస చెప్పింది మొదలు నిన్నే సదా నా మనస్సులో ధ్యానిస్తున్నాను. నీ రాక కోసం ఈ రాజులందరినీ ఆహ్వానించవలసి వచ్చింది. సుగృహీత నామధేయుడువైన ఓ నలమహారాజా! దయచేసి నాకు పతిగా ఉండటానికి అంగీకరించమని ప్రార్థిస్తున్నాను. ఒకవేళ నువ్వు నా భర్తగా ఉండడానికి అంగీకరించకపోతే నేను ఉరిపోసుకొని లేదా విషం తాగి లేదా నిప్పులో దూకి లేదా నీటిలో పడి ప్రాణాలను విడుస్తాను అని అంటుంది. అంటే ఇక్కడ మనం గమనించవలసిన విషయం మనస్ఫూర్తిగా మనసు పడ్డవాడిని పొందడం కోసం ఆమె నలుడుపై చూపిన అన్యోన్యత ఎంతటిదో మనకు తేటతెల్లమవుతుంది. ఇంద్రాది దేవతలలో ఎవరో ఒకరిని పెళ్ళి చేసుకోవడం వల్ల దమయంతి భోగభాగ్యాలను అనుభవించవచ్చు కాని నలుడిపై ఉన్న పవిత్ర ప్రేమ కారణంగా ఆమె ఆ పని చేయలేదు. అంటే మనిషిని మంచి వ్యక్తిత్వాన్ని బట్టి ప్రేమించాలి తప్ప అందాన్ని, ఆస్తిని బట్టి కాదు అనేటటు వంటి విషయం మనకు తెలుస్తుంది.

మొత్తానికి దమయంతి స్వయంవరంలో ఇంద్రుడు మొదలైన దిక్పాలకుల సమక్షంలో నలుడి కంఠంలో పూలదండవేసి వరుడిగా ఎన్నుకొంటుంది. అప్పుడు నలుడు దమయంతిని మహావైభవోపేతంగా వివాహం చేసుకుంటాడు. ఇంద్రాది దేవతలు నలుడికి వరాలిచ్చి స్వర్గానికి వెళ్తుండగా మధ్యమార్గంలో ద్వారపురుషుడితో వస్తున్న కలి కనిపిస్తాడు. వారు కలిని 'నీవు ఎక్కడకి పోతున్నావు?' అని ప్రశ్నించగా భూలోకంలో దమయంతీ స్వయంవరం జరుగుతుందని విన్నాను. అందులో నేను దమయంతి చేత వరించబడతాననే సంబరంతో

వెళ్తున్నాను అని అనడంతో వాళ్ళందరు నవ్వి ఆ సుకుమారి దమయంతి ఒరులను ఎవ్వరిని మెచ్చక నలమహారాజుని వరించింది అని దేవతలు చెప్పడంతో కలికి నలుడిపై కోపం వచ్చింది. నలుడికి రాజ్యవైభవం పోగొట్టాలని, నలదమయంతులకు పరస్పర వియోగాన్ని కల్పించాలని కలిపురుషుడు నిర్ణయించుకున్నాడు. నలుడు ద్యూత(జ్యూదం) ప్రియుడని తెలిసి పుష్కరుడనే రాజు దగ్గరకి కలి వెళ్ళి తనను తాను పరిచయం చేసుకొని నలుడి రాజ్యాన్ని గెలచుకోవచ్చు అని ప్రోత్సహించాడు. ఈ జూదంలో నలుడు సర్వం కోల్పోయి దమయంతిని వెంటపెట్టుకొని రాజధాని నుండి బయటకి వెళ్ళాడు. మాయా పాచికలు పక్షుల రూపంలో వచ్చి నలుడు కట్టుకున్న వస్త్రాన్ని ఎగరేసుకుపోవడం వల్ల దమయంత కట్టిన వస్త్రం యొక్క చెరగునే తానుకూడ ధరిస్తాడు. అప్పుడు నలుడు దమయంతితో ఈ విధంగా పలుకుతాడు.

క॥ ''అడవులలో నాతోఁ గడు ?నిడుములు
వడనోపబీ వరగు మిందుముఖీ! యి
ప్పుడు నీ బంధుజనంబుల ?కడ కనవుడుఁ
దరుణి శోక గద్గద యగుచున్''
- (ఆర.ప, ప - 71, పుట - 196)

చంద్రబింబం వంటి ముఖం గల ఓ దమయంతీ! నాతో ఈ అడవులలో కష్టాలు పడుతూ తిరగడం ఎందుకు. ఇప్పుడు మీ పుట్టింటికి వెళ్ళి బంధుజనంతో సుఖంగా ఉండు అని అంటాడు. అంటే భర్త పడే కష్టాలు భార్య పడకూడదు అనే లోకనీతి ఇక్కడ మనకు కని పిస్తుంది. ఇది నలుడు దమయంతిపై చూపే అన్యోన్యతగా కూడా మనం గుర్తించాలి.

తే॥ ''అధికదుఃఖరోగార్తున కౌషధంబు ?
సురుచిరంబుగ భార్యయ చూవె యెందుబీ
నొనరు భార్యానవేతుఁడై యున్నవాని
?కెంతలయ్యును నాపద లెఱుక పడవు''
- (ఆర.ప, ప - 74, పుట - 197)

అన్ని రోగాలలో గొప్పరోగం దుఃఖం. గొప్పదుఃఖమనే రోగంతో పీడితుడైనవాడికి మంచిమందు భార్యయే సుమా! భార్యతో కూడి ఉన్నవాడికి ఎంతటి కష్టాలైనా అనుభవిస్తున్నట్లు అనిపించవు అని దమయంతి భర్త అయిన నలుడిపై గల అన్యోన్యతను చాటుకుంది. అంటే సమాజంలో భార్య భర్తల మధ్య వచ్చే దుఃఖాలను ఒకరిపై ఒకరికి ఉండే ఆప్యాయతానురాగాలతో తరిమి కొట్టాలని గుర్తించాలి.

నలుడు దమయంతి అడవిలో అతనితోపాటు పడే కష్టాలు చూడలేక ఎక్కడికైనా వెళ్ళిపోవాలని నిర్ణయించు కుంటాడు. అలా చేస్తే దమయంతికి అతను కనిపించక పోవడం వల్ల ఆమె తన బంధువుల దగ్గరకు వెళ్ళి సుఖంగా ఉంటుందని ఆలోచించి ఆమె చీరలో కొంతభాగం చించి కట్టుకొని ముందుకుసాగాడు. అంటే ప్రాణానికి ప్రాణమైన తన భార్య అతని వల్ల పడే కష్టాలను చూడలేక తన సుఖం కోసం ఇటువంటి కఠిన నిర్ణయాలు తీసుకున్న దయార్ద్రహృదయుడుగా నలుడు మనకు కనిపిస్తాడు.

ఉపయుక్త గ్రంథాలు :

1. కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతం, సంపుటం - 4, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణలు.
2. ఈనాడు దినపత్రికలోని మార్చి 2016 వ సంవత్సరం ఎడిటోరియల్ పేజీలోని వ్యాసాలు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆధునిక సాహిత్యం – 'న్యూవేవ్' కథావేదిక

– కొండయ్య కోసూరు, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, మదురై కామరాజు విశ్వవిద్యాలయం, మదురై.

'న్యూవేవ్' సాహిత్య నేపథ్యం :

20వ శతాబ్దం చివరి దశలో సాహిత్య ప్రక్రియలు కొత్త పుంతలు తొక్కాయి. వాటిలో కథా సాహిత్యానికి ఒక ప్రముఖ స్థానం ఉంది. సమాజంలోని వాస్తవాలను వాస్తవీకరణ చిత్రణతో పాఠకుల హృదయాలకు సూటిగా, సున్నితంగా చేరువ అయ్యేలా విలక్షణ లక్షణాన్ని కథా సాహిత్యం నిలుపుకుంది. అప్పటి వరకు వస్తున్న సంప్రదాయాన్ని అనుసరించిన కవిత్వం ఏ కొంత మేరకో సమాజంపై ప్రభావం చూపగలిగింది. ఆధునిక కాలంలో సమాజ దిశ, దశను నిర్దేశించిన ఘనత కథా సాహిత్యానికి దక్కుతుంది.

19వ శతాబ్ధాంతములో దిగంబర కవిత్వం, విప్లవ కవిత్వం సాహిత్య లోకాన్ని ఆ కవిత్వోధ్యమాల రచనా విధానంతో ఒక కొత్త ఆలోచనా దృక్పథాన్ని, మార్పును పాఠక లోకంలో తీసుకు రావడానికి ప్రయత్నం చేశాయి. అవి పూర్తిస్థాయిలో అనుకున్నంత స్థాయికి చేరలేక పోయాయి. ఆ క్రమంలో నూతన ఆలోచన సరళితో ఆనాటి సాహిత్య సంప్రదాయాలను పక్కకు నెట్టి సమాజంలోని మౌఢ్యానికి, ఛాందసానికి తమ మార్గం వ్యతిరేకమనే భావాన్ని పాఠకులలో రేకెతిస్తూ 'న్యూవేవ్' అనే కథా వేదిక ఏర్పాటు అయింది.

'న్యూవేవ్' వేదిక కన్నడ సాహిత్యంలో ప్రశంసించదగ్గ రచయిత అయినటువంటి గిరీష కర్నాడ్ స్ఫూర్తితో తెలుగు సాహిత్యంలో ప్రాదుర్భవించినదని" ఏ.కె. ప్రభాకర్‌రావు గారి అభిప్రాయం. (అమ్మ చెట్టు కథలు: 9). అయితే కన్నడ సాహిత్యంలోని న్యూవేవ్ నాటక సాహిత్యానికి ప్రాముఖ్యత వహించింది.

తెలుగులోని 'న్యూవేవ్' అనేది కథా సాహిత్యానికి సంబంధించి వస్తున్న సాహిత్య ప్రక్రియ. ఈ రెండింటిని పరిశీలించినపుడు వాటిమధ్య సారూప్యం ఉన్నట్లు కనపడలేదు. అందువలన కన్నడ సాహిత్యంలోని న్యూవేవ్ ప్రక్రియకు తెలుగులోని న్యూవేవ్ ప్రక్రియకు అంతర్యం ఉంది. తెలుగు న్యూవేవ్ రచయితలు 'న్యూవేవ్' అను పదాన్ని మాత్రమే గ్రహించి ఉండవచ్చు.

'న్యూవేవ్' కథావేదిక ఆవిర్భావం :

నాటినుంచి నేటివరకు తెలుగు సాహిత్యంలో వచ్చిన ప్రక్రియలన్నీ సంప్రదాయాలకు, ఛాందస భావాలకు దగ్గర సంబంధం కలిగి ఉంటూ వచ్చాయి. వాటిని వ్యతిరేకిస్తూ నమనమాజంతో కూడిన నవనమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ కొంతమంది రచయితల ఏకాభిప్రాయాల సమాహారమే 'న్యూవేవ్' కథావేదిక ఆవిర్భావానికి మూలమైంది. ఇది 1971 లో హైదరాబాదులో స్థాపించబడింది. ఈ వేదికలో శ్రీపతి, చంద్ర, నగ్నముని, భైరవయ్య, సి.ఎస్.రావు, శ్రీకంఠమూర్తి, డి. వెంకట్రామయ్య, వి.రాజారామ్‌మోహనరావు, ముప్పిడి ప్రభాకరరావులు సభ్యులుగా ఉన్నారు.

ఈ 'న్యూవేవ్' రచయితలు ప్రముఖంగా ఒక ప్రత్యేక వాదానికి సంబంధించిన కథలే ఇతివృత్తాలుగా స్వీకరించి పాఠక లోకానికి అందించక పోయినా సామాన్య ప్రజల జీవన స్థితిగతులను ఇతివృత్తాలుగా స్వీకరించి నవసమాజ నిర్మాణమే ధ్యేయంగా ఈ 'న్యూవేవ్' కథావేదిక ఆవిర్భవించింది.

'న్యూవేవ్' లక్ష్యాలు – లక్షణాలు :

'న్యూవేవ్' వేదిక రచయితలు తమ రచనలలో లక్ష్యాలు, లక్షణాలు ఉండే విధంగా రచనలు చేశారు. వారి లక్ష్యాలు, లక్షణాలను పరిశీలిస్తే క్రింది విధంగా ఉన్నాయి.

లక్ష్యాలు :

"మెజారిటీ ప్రజలకి మన దేశంలో జరుగుతున్న అన్యాయాలతో సాహిత్య రంగంలో, రాజీలేని పోరాటం సాగించడం, నిజాయితీని నిర్మాణ మార్గంలో మళ్లించడం న్యూవేవ్ ప్రధాన లక్ష్యం"(1971 'న్యూవేవ్' 'హెూరు' సంకలనం).

లక్షణాలు :

1. "అణగారిన పీడిత వర్గాల పక్షం వహిస్తూ సమాజాన్ని ముందుకు తీసుకు పోయే అభ్యుదయ దృక్పథంతో రచన సాగించడం".
2. "వీరి రచనలలో ఏ వాదానికి సంబంధం లేదు. కథ రాయడమే ప్రధానం".
3. "సంప్రదాయం, కులపరమైన మరియు మత వరము లేనటువంటి కథలు మాత్రమే స్వీకరించడం ప్రధాన లక్షణం.
4. "సమాజ చైతన్యం ప్రధాన ధ్యేయం".
5. "సాంప్రదాయ మౌడ్యానికి, భావ ఛాందసానికి, కృతక భాషకు వ్యతిరేకం".
6. 'కథా స్వరూప స్వభావంలోను, వస్తు స్వీకరణలోను, కథా శిల్పంలోను ఒక ప్రత్యేకతను నిలుపుకోవడం".

నూతన పోకడలు వస్తుశిల్పాలకు సమప్రాధాన్యం:

'న్యూవేవ్' కథా సాహిత్యంలో వాస్తవాలను తాత్విక దృష్టితో పరిశీలించి పరిగణించి సమాజానికి అన్వయిస్తూ కథల్లో సందర్భాను సారంగా జీవనానుభవసారాన్ని తాత్విక స్థాయికి తీసుకెళ్ళడం 'న్యూవేవ్' సాహిత్యంలో ఉంటాయి. ఇందులో ప్రధానంగా సమాజంలోని అంశాలు ఉంటాయి.

కథావస్తువును ఎంపిక చేసుకొవడంలోనూ, కథా శిల్పాన్ని కథలో ఇమిడి పోవునట్లు చేయడం, కొత్త పోకడలు కథలో ఒదిగి పోవునట్లు చేయడం. రచనా విధానంలో చెప్పదలుచుకున్న విషయాన్ని ఆలస్యం చేయకుండా సంయమనాన్ని పాటిస్తూ కథా రచనను రక్తి కట్టించడం ఉంటుంది.

సమాజం నిర్మాణానికి మూలకారకుడైన మనిషి పట్ల, మనిషిలోని మంచితనం పట్ల నడలని నిబద్ధత కలిగి ఉంటుంది.

నిర్దిష్ట స్థలకాలాలలో జీవిస్తూ, అందులో ఒదిగిపోతూ దృష్టిలో పడిన విషయాన్ని కథావస్తువుగా మలుచు కుంటూ, ఆ సమాజంలోని కట్టుబాట్లను అధిగమించి నూతన సమాజ నిర్మాణానికి పునాదులు వేయడం మొదలైన ప్రధాన లక్షణాలు 'న్యూవేవ్' కథావేదికలో ఉన్నాయి.

'న్యూవేవ్' రచయితలు - రచనలు :

సమాజంలోని మార్పే ధ్యేయంగా ఏర్పడిన 'న్యూవేవ్' కథావేదికలో శ్రీపతి, చంద్ర, నగ్నముని, భైరవయ్య, సి.ఎస్.రావు, శ్రీకంఠమూర్తి, డి. వెంకట్రామయ్య, వి. రాజా రామోహనరావు, ముప్పిడి ప్రభాకరరావు మొదలగువారు సభ్యులుగా ఉన్నారు. 'హెూరు', 'జనం' కథాసంకలనాలు 'న్యూవేవ్' వేదికచే ప్రచురింప బడ్డాయి. ఈ రచయితలు 12 కథలు వెలువరించారు. వాటిలో ముప్పిడి ప్రభాకరరావు రాసిన 'వేదిక' కథ ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఉంది. ఈ వేదిక వారి రచనలు 'విద్యుల్లత' పత్రికలో ప్రచురితమయ్యాయి. అందులో వచ్చిన 'ఎర్ర బండి' కథ వలన ఆ పత్రిక నిషేధానికి గురైంది.

నగ్నముని కొన్ని వియోగ కథలు రాశారు. ఆ మార్గం లోనే కొంత కవిత్వం రాశారు. అదే విధంగా వి.రాజా రామ్మోహనరావుగారు 'తెల్ల చీకటి' అనే కథా సంపుటిని ఈ వేదిక ద్వారా పాఠక లోకానికి అందించారు. ముప్పిడి ప్రభాకరరావు కథా రచయితగా సాహిత్య లోకానికి పరిచయమైన తొలి రోజులలో రాసిన 'వర్షం' కథ 'జ్యోత్స్న' అనే మాస పత్రికలో ప్రచురించబడింది. ముప్పిడి ప్రభాకరరావు రచించిన 'వేదిక', సి.ఎస్. రావుగారి 'వేట' కథలు మంచి కథలుగా మన్ననలు పొందినా కొన్ని అనివార్య కారణాల వలన ప్రచురణకు నోచుకోలేదు. తరువాత దేశి ప్రచురణవారు 'కథలు 12' సంకలనంలో

వేదిక కథను ప్రచురించారు. 'ఈ లెక్క చెయ్యండి' కథ ఇప్పటికీ ఆ ముద్రితముగానే మిగిలిపోయింది. ఆ క్రమంలోనే ముప్పిడివారు 'లోకం చూశాక', 'అమ్మ చెట్టు' అనే కథా సంకలనాలను వెలువరించారు.

కొద్దిమంది ఈ 'న్యూవేవ్' కథా రచయితలు హైదరాబాదులో శ్రీదివి వెంకట్రామయ్య గారి ఇంట్లో క్రమం తప్పకుండా కలుసుకునేవారు. ఈ విధమైన సాహిత్య సమావేశాలు కొన్ని సంవత్సరాల పాటు జరిగాయి. ఈ సమావేశాలలో వారు రాసిన కథలపై చర్చలు జరిగేవి. ఈనాటి పత్రికలలో వచ్చే ఇతర కథా రచయితల కథలపై కూడా సమీక్షలు జరిగేవి. ఈ కథావేదిక ప్రముఖ కథా రచయితలను, ప్రముఖులను ఆకర్షించింది. అక్కడ జరుగుతున్న సమావేశాలకు హాజరైన వారిలో ముఖ్యంగా చాగంటి సోమయాజి, రామకోటి, కాళీపట్నం రామారావు, శ్రీకాకుళం త్రిపుర, చరబండరాజు, మీనాదేవి, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, గిరీష కర్నాడ్ మొదలగు ప్రముఖులంతా ఆ సమావేశాలకు హాజరై కథా చర్చల్లో పాల్గొనేవారు. ఇలా ఒక స్థాయికి రాబోతున్న 'న్యూవేవ్' వేదిక రచయితలలో కొంత నిర్లిప్తత ఏర్పడింది. అందువలన వారిలో కొందరు సాహిత్య జీవితాలనుంచి నిష్క్రమించారు. కొందరు అజ్ఞాతంగా ఉండిపోయారు.

ఈ పరిణామ క్రమమంతటికీ శ్రీ ముప్పిడి ప్రభాకరరావు గారు ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు.

'న్యూవేవ్'లో ముప్పిడి ప్రభాకరరావు స్థానం :

'న్యూవేవ్' కథా రచయితలు వారివారి పరిధిలో కథలు రాస్తునప్పటికి ముప్పిడి ప్రభాకరరావు గారి రచనలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 'న్యూవేవ్' లో ఉన్న రచయితలందరూ కూడా ప్రతిభావంతమయిన రచనలు చేససినవారే. అప్పటికే రెండు వందలకు పైగా కథలు రాసిన రామవరపు వేణుగోపాల్‌ని 'న్యూవేవ్' రచయితగా నిరాకరించి ' ఈ లెక్క చెయ్యండి', 'వేదిక' అనే రెండు కథలు మాత్రమే రాసిన ముప్పిడి ప్రభాకరరావు గారిని 'న్యూవేవ్' రచయితగా అంగీకరించడం వారి రచనా ప్రత్యేకతకు తార్కాణం.

1971 లో ప్రారంభమయిన 'న్యూవేవ్' కథావేదిక ఏ ఉద్దేశాలతో కథా సాహిత్యాల మీద ఒక ఒరవడిని తీసుకువచ్చారో ఆ మార్గాన్నే అనుసరించి ముప్పిడి ప్రభాకరరావు గారు ఇప్పటికీ రచనలు సాగిస్తున్నారు. ముప్పిడి ప్రభాకరరావు మొదటి కథ 'ఈ లెక్క చేయండి' కథ నుండి 'లోకం చూశాక', 'అమ్మ చెట్టు' కథా సంపుటాలు మొదలైనవి 1970 నుండి నేటివరకు అవిరళ కృషితో సాగించిన రచనలు.

'న్యూవేవ్' కథా రచయితగా ఇప్పటికీ రచనలు చేస్తూ 80 సంవత్సరముల వయసులో కూడా ఎంతో ఓపికతో, ఎంతో చలాకీగా, సంతోషంగా 'అమ్మ చెప్పింది నేనే వినలేదు' అంటూ ముప్పిడి ప్రభాకరరావుగారు సరికొత్త రచనలో నిమగ్నులై ఉన్నారు.

ఆధారగ్రంథం :

1. 'అమ్మచెట్టు' కథలు - పరిశీలన

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"ప్రాచీనాంధ్ర కావ్య అవతారికల్లో సుకవి, కుకవి స్తుతి"

- పంతాలు నాగేశ్వరరావు
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

- కోట్ల గోవిందరావు,
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

కావ్యం రాసే వ్యక్తికి ముఖ్యంగా రెండు రకాల భావనాదృష్టి ఉండాలి. 1) అంతరవర్తనం 2) బహిరవర్తనం. ఇవి ఒక దానిపై మరొకటి ఒక గొడుగువలె ఉంటాయి. మొదటిది కవి అంతర్గత సంబంధి అంటే ఒక కాలంలో తనకళ్ళెదుట జరిగిన సమాజ వ్యవస్థా రూపాన్ని మనస్సులో ఒక మాలాకారుడు పూవులను ఒక వరసగా ఎలా ఒక రీతిన అమర్చునో అలాగే సమాజ దృశ్యాల్ని వర్ణించడానికి ఒక క్రమ పద ప్రయోగాన్ని దెందమున అక్షర నిర్మాణం చెయ్యడం రెండోది బహిరవర్తనం. ఏలనగా ముందుగా అక్షరీకరించిన కావ్య నిర్మాణాన్ని పండితుల సదస్సుల్లో, కావ్య పండిత సభల్లో బాహ్యంగా తన కావ్య కన్యను పరిచయం చెయ్యడం. ఇలా చెయ్యడం వల్ల కూడా ఒక రకమైన ప్రయోజనం దాగి ఉంది. అదేమిటంటే కావ్యం యొక్క ప్రయోజనం. అసలు ఈ కావ్యం ఎందుకు? ఎవరికి? దీని వల్ల వచ్చిన పరిణితి ఏవిధంగా కలుగుతుంది ప్రజలకు / పాఠకులకు అని పండితులు చేసే చర్చే కావ్య విమర్శ. ఈ తెరగున విమర్శించడం వల్ల ఈ కావ్యం మంచి కావ్యమో లేక నీరస కావ్యమో అనే సందేహాన్ని పండితులు ఉప లక్షిస్తారు. అలాంటప్పుడు అంది పండితులు / బుధులు యొక్క సర్వ జనాంగీకార యోగ్యమైతే అది మంచి కావ్యమనీ, పండితుల నిరాదరణకు గురైన కావ్యాన్ని నీరసకావ్యమని, ఎలా చెప్పవచ్చునో అదే విధమున మంచి కవులను కోకిలతోనూ, కుకవులను (అల్పకావ్య రచనా కర్తలను) కాకిలతో పొల్చిన దాఖలాలను సాహిత్యంలో అక్కడక్కడ కొందరు కవులు తమ రచనల్లో విరివిగా ప్రస్తావించిన లేఖనాలు ఉన్నాయి. తెలుగు కావ్యాలకు అవతారికలు అద్దంలో ప్రతిబింబంలాంటివి. ఈ అవతారికల్లో కవి వంశావళి, సాహిత్య జీవితం, అంకితాలు, కవిస్తుతులు, కృతి స్వీకర్తలు మొదలైన విషయాలను తెలుసుకోవడానికి ఉపకరించు చక్కని సాధనాలు అవతారికలు. వాటిని సూచనా ప్రాయంగా పరిచయం చెయ్యడం ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశ్యం.

ఆంధ్ర సాహిత్య కవితా వృక్షమునకు కాసిన తొలి కావ్యఫలము మహాభారతం. దానిని మొదటగా పాఠకులు ఆస్వాదించడానికి అవకాశం కల్పించిన నన్నయ తన కావ్యము నందు కావ్యాన్ని వివేచించే సద్విమర్శకునికి సద్గుణ సంపత్తి, పరమ వివేకము సచ్చరిత్రము మొ॥ లక్షణములు ప్రధానంగా ఉండాలని ఆకాంక్షించాడు. దీనివల్ల నన్నయ కాలం నాటికి ఒక కావ్యమును దాని గుణాన్ని వర్గీకరించే తీరు ఉందని భావించవచ్చును. ''సారమతిం కవీంద్రులు... అను పద్యపాదమున మొదటిసారిగా కవిత్వ లక్షణాలను పేర్కొన్న ప్రథమాంధ్ర తెలుగు కవితా నిర్మాణ దక్షుడు. ఆకాశంలో మనం అప్పుడప్పుడు కొన్ని అద్భుతాలు చూస్తుంటాం. అలాగే తెలుగు సాహిత్యంలో కూడా ఒక అద్భుతం జరిగింది. అలా అంతరిక్షం నుండి తెలుగు కవితా లోకంలో జారిపడిన ఉల్కాపాతం నన్నెచోడుని కుమార సంభవం. కావ్యమునకు అవతారిక హృదయం లాంటిది. ఎందుకంటే దానిలో కవి యొక్క సర్వాంశములు లిఖించడానికి అవకాశం ఉంటుంది. కుకవి నిందను అవతారిక యందు చేసిన ప్రథమాంధ్ర కవి నన్నెచోడుడు అని చెప్పవచ్చును. కుకవులపై ధ్వజమెత్తిన మొదటి రాజకవి కూడా నన్నెచోడుడే.

"నెరయ రసవంతమగు క్వతి కెరగనేర
రల్పరసకృతి కెరగదు రల్పులెల్ల
జెరకు పిడిచిన రసమున కెరగిరాక
పిప్పి కరిగెడు నీగల పెల్లువోలె" [1]

అని కుకవినిందలో కవి అల్పులు ఎప్పుడూ కూడ అల్పకావ్యాలను మెచ్చుకుంటారని, ఉత్తమ కావ్య సౌందర్యాన్ని దర్శించే నేర్పు వీరికి ఉండదని, వీరు చెరుకు రస మధురత్వము అనే మంచి కావ్యాన్ని దర్శించక, చెరకు పిప్పిలాంటి అభిరుచి గల కావ్యాలను ఆ కాలంలో దర్శించేవారు కాబోలు. ఇంకా "కుకవి గుణాలనైనా దోషాలుగా చేస్తాడు గాని దోషాలను గుణాలుగా చేయలేడు" యని

"నేర డదియట్ల దొంతులు సేరి నాయి
దోర్పనేర్చుగా కదియేమి సేర్పనేర్చు"[2]

నన్నెచోడుని అభిప్రాయంలో కుకవి ఎలాంటివాడంటే పేర్చిన దొంతలను కూల్చే స్వభావం కలిగిన వాడని భావం. కుక్కలు కూడా చక్కగా పేర్చిన దొంతల వరుసలను దొర్లించడం చేస్తాయి. మళ్ళీ దానికి పేర్చడం తెలియదు. కాబట్టి నన్నెచోడుడు కుకవిని కుక్కలతో పోల్చడం జరిగింది.

నా జాతి ప్రజలు కోసం కవిత్వం రాస్తానన్న తొలి తెలుగు కవి తిక్కన. తన మొదటి కావ్యమైన నిర్వచనోత్తర రామాయణంలో పీఠికా ప్రాయముగా సుకవిత్వ లక్షణములను, కావ్యదోషములను ఉగ్గడించియున్నాడు.

"పలుకుల పొందు లేక రసభంగము సేయుచు బ్రాతవడ్డమా
టల దమ నేర్పు చూపి... జరించు కుకవుల్ ధర దుర్విటులట్లు చూడగాన్" [3]

కవుల్లో రెండు విధాలుగా ఉంటారు. మంచికవి, చెడ్డకవి. మంచికవి కావ్యంలో పొందికైనా మాటలను కూర్చి రసానందం కలిగేలా చేస్తాడు. కుకవి పొందిక లేని మాటలు కూర్చి రసభంగం చేస్తాడు. చదివే పాఠకులకు హృదయానందం కలిగించలేడు. ఇటువంటి రచన చేసిన వారిని 'దుర్విటుని' వంటివారని, తిక్కన కవికి పలుకుల పొందిక తెలియాలని, ప్రజలకు తెలిసిన పదాలనే వాడాలని, అప్పుడు ఆ కవి సుకవియై సవిటుడౌతాడని తిక్కన అవతారికా పద్యముఖమున తెలుసుకొనవచ్చును. కుకవులు ప్రాతపడ్డ మాటలయందే తన కవిత్వాన్ని నేర్పు చూపిస్తారని తిక్కన అధిక్షేప పరిహాస తీరును ఇందు దర్శించవచ్చు. విక్రమార్క చరిత్రను మొదటగా తెలుగువారికి పరిచయం చేసిన జక్కన తన విక్రమార్క చరిత్రలో సుకవి, కుకవి గూర్చి ప్రస్తావించారు.

"కవితా ప్రౌఢిమలేని యజ్ఞులు వృథా గర్వాందు లేలౌదురో"[4]

అని జక్కన కవుల తత్వాలను ఒక పద్యమున నుడివెను. కవి ఎప్పుడూ అలంకారిక మర్యాదలను పాటించాలని, ప్రతి కావ్యంలోనూ కొత్త మార్గం చూపాలని, కవి నిర్మతత్పరుడుగా నిగర్విగా సుకవి ఉండాలని, కొంతమంది కవితా ప్రౌఢిమ లేకుండానే తమను తామే గొప్ప కవులుగా అహంకరిస్తూ ఉంటారని, వీరిని మత్సర గ్రస్తుడు, ప్రతిభలేని కవిగా, జక్కన అభిమతం. అంటే జక్కన దృష్టిలో సుకవి నిగర్విఅనీ, కుకవి గర్వి అని అర్థం చేసుకోవచ్చును. ఈ తర్వాత చెప్పుకోవల్సిన కవి "ఇందూరు రాజకవి"గా ప్రసిద్ధి చెందిన కొరవి గొపరాజు. తన సింహాసన ద్వాత్రింశికలో కావ్య సర్వజ్ఞత్వము గూర్చి ప్రస్తావించియున్నాడు.

"కావ్యమెంత సులభమో ధాత్రిన్" [5]

కావ్యమును సర్వజ్ఞత్వము ఉట్టిపడేటట్లు రాయడం మంచి సుకవి కర్తవ్యం. ఒక కావ్యాన్ని ఒక విజ్ఞాన సర్వస్వంగా రాయడంతో కవి నేర్పును అవగతం చేసుకోవచ్చు. ప్రముఖ సాహిత్య పరిశోధకుడు డా॥ కొర్లపాటి శ్రీరామమూర్తి తన తెలుగు సాహిత్య చరిత్ర ప్రథమ భాగంలో "సింహాసన ద్వాత్రింశిక విజ్ఞాన సర్వస్వం" అని ప్రశంసించారు. ఉభయ భాషా ప్రయోగ కుశలుడైన శ్రీనాధుడు తన భీమేశ్వర పురాణంలో అక్కడక్కడ

కవులను విమర్శించిన తీరు కనిపిస్తుంది. ముఖ్యంగా కొండవీటి కవులను గూర్చి చాటువుల రూపంలో కవి విమర్శ చేసారు.

"గాడిద! నీవునున్ కవివి గాదు గదా అనుమాన మయ్యెడిన్" [6]

శ్రీనాథుడు కొండవీటి ప్రాంతంలో ఉన్న కవుల కావ్య నిర్మాణాలను గూర్చి ప్రజ్ఞాహీనులైన కవులను గాడిదలతో పోల్చుచున్న ఒక చాటువు సాహిత్యలోకంలో ప్రచారం జరుగుతుంది. ఇంకా చాలామంది తమ కావ్యాల్లో సూచనాప్రాయంగా సుకవి, కుకవులను సందర్భాను సారంగా పేర్కొన్నారు. వారందరిని పేర్కొనడం ఇక్కడ సాధ్యం కాదు. పరిశోధన పరిధిని దృష్టిలో ఉంచుకొని కొంతమంది కవుల కావ్యాల్లో పేర్కొనబడిన వారిని పరిచయం చేస్తాము.

మంచి కవి వ్రాసిన కావ్యం సూర్యకాంతిలాగా నాలుగు కాలాల పాటు పాఠకులపై తన కావ్యకాంతి ప్రసరింప చేస్తూ ఉంటుంది. అదేవిధంగా ప్రబంధ కాలంలో కూడా ఈ కవుల గూర్చి ఉల్లేఖనాలు కనిపిస్తున్నాయి. అల్లసాని పెద్దన తనకాలంలో కొంతమంది కవులు కుటుంబాన్ని పోషించుకోవడానికి తాళపత్రాల అనే నిధి నుంచి కొంత కావ్య సంపదను దోచుకుని కావ్యం రాసి రాజు ముందు ప్రత్యక్షమయ్యి వారిచే ఇనాములు స్వీకరించే కవులు ఆనాడు ఉన్నారని అటువంటివారిని పెద్దన కుకవి అని, మౌలికతలేని అప్రతిభావంతుడిగా పెద్దన వీరిని భావించారు. ఇటువంటి గ్రంథ చోరులను కవులుగా గాక కుకవులుగా సంకుసాల నృసింహకవి, హరిభట్టు, సోమప్ప కవి మొ॥వారు తమ కావ్యాల్లో పేర్కొన్నారు. సాధారణంగా కవికి పాండిత్యం స్వతహాగా వస్తుంది. అది జన్మత: వ్యక్తికి అలవడి సహజాతంగా రాయగలిగే నేర్పును కలిగిస్తుంది. ఆ విధంగా వ్రాసే రచన ఏదైనా సరే కవికి దీర్ఘకాలం గౌరవాన్ని కలిగిస్తుంది. అది ఎట్లాగంటే... ఈ కవి మాటల్లో విందాం.

"సుకవులు చెప్పిన కవితానికరములు
శిలాక్షరములు నిలకడ గాంచున్
కుకవులు చెప్పిన కవితానికరములు
జలాక్షరములు నీచత నణగున్" [7]

సాహిత్యాన్ని ఒక్కొక్కరు ఒక విధముగా విభజించినట్లు అంటే కవిత్వవేది సాహిత్యాన్ని దేశ చరిత్రతో విభజించినట్లు, ఆరుద్ర రాజుల వంశాల చరిత్రను విభజన చేసినట్లు కూచిరాజు ఎర్రన కవిత్వ జీవితకాలం ఆధారంగా కవులను విభజించారు. ఇతని దృష్టిలో సుకవి కవిత్వం శిలాక్షరములవంటిది అని, అది శాశ్వతంగా ఉంటుందని, కుకవుల కవిత్వం జలాక్షరముల వంటిదని, అంటే మధ్యలోనే రాలిపోతుందని సుకవి, కుకవి జీవిత దృక్పథాన్ని తన కావ్యంలో వివేచించారు. 'వందే వాల్మీకి కోకిలం' అను ఆర్యోక్తి, సంకుశాల నృసింహకవి కవిని కోకిలగా భావించాడు. కోకిల తన కంఠమాధుర్యంతో మంచి శ్రవణ తరంగాన్ని ఎలా ప్రసరింప చేస్తుందో అదే విధంగా మంచి కవి తన కవితా వాగ్విలాసాన్ని ప్రదర్శించాలని లేకపోయినట్లే కోకిల కాకిలాగా ఎట్లూ సమానంగా ఉంటుందో సుకవి కూడా కుకవిగా పిలుస్తారని సంకుశాల వారి అభిప్రాయం.

అప్పుడే పుట్టిన పిల్లవాడ్ని ఎంత జాగ్రత్తగా చూసుకోవాలో అలాగే కవికూడా కవితా నిర్మాణం చేసేటప్పుడు అంత జాగురకతతో మెలిగి ఉండాలి. పదాల పొందికలో గాని, వాక్యాల నిర్మాణంలో గాని, ఛందస్సు విషయంలో గాని కవి చాలా జాగ్రత్తను వహించాలి. అతడే మంచి కావ్య నిర్మాణ దక్షుడిగా సుకవి (మంచికవి)గా పిలవబడతాడు. అలాకాక కావ్యంలో సాహిత్య సాంప్రదాయం పాటించని కవిని కుకవిగా పిలువవచ్చునని సోమప్పకవి అభిప్రాయం. కవి పదాల యొక్క శబ్ద హృదయాన్ని కలిగి ఉండాలి. సరికొత్త /నూతన కావ్య నిర్మాణమును చేపట్టి సరికొత్త మౌళికతను అనుసరించి కావ్య రచనను చేస్తేనే సుకవిగా పండితులు పిలుస్తారు / పొగుడుతారు. ఇలా శబ్ద హృదయం తెలియనివాడు. కొత్తదారి తొక్కని కవి

కుకవి అని తన కవికర్ణ రసాయనంలో సంకుశాల నృసింహకవి తీర్పును మనము సర్వదా అంగీకరించాలి.

అభినవ భోజుడుగా ప్రసిద్ధి పొందిన రఘునాథ నాయకుడు రఘునాథ రామాయణమున కవిస్తుతులను బట్టి అతని కావ్య మర్మజ్ఞతను అంచనా వెయ్యవచ్చు.

"శ్రీకర వాగ్విశుద్ధి విలసిల్లు కవుల్ రస నిర్ఝరీ...
..... దుష్కవు
ల్కోకిల సంఘముల్మధుర కోమల లీలల బల్క కాకలీ
కాకు విశేష సున్వరము కాకుల మూకలు పల్కనేర్చునే" [8]

పై పద్యంలో రఘునాథనాయకుడు సుకవిని కోకిల తోనూ, కుకవిని కాకులతోనూ పోల్చాడు. సుకవి అంటే ఇందు రామాయణం రాసిన వాల్మీకిని సుకవిగానే ప్రశంసించాడు. ఎందుకంటే చక్కని వాగ్విశుద్ధి కంఠంతో వెదజల్లే ఒక రస మధురమైన కవితను చెప్పే తీరు ఆయన కవిత్వంలో తొణికిసలాడుతుందని చెప్పవచ్చు. అలా కవితను పాడలేని విధంగా రాసేవారిని కాకుల్తో పోల్చారు. ఎందుకంటే కాకులు కోకిలలాగా పాడలేవు. కాబట్టి ఈ పోలిక సముచితంగా ఉంది.

కుకవులను చాలా తెరగులుగా కొందరు కవులు తమ కావ్య అవరికాల్లో పద్యాల్లో అక్కడక్కడ ప్రస్తావించారు. చిత్రకవి సింగరాచార్యులు తమ బిల్హానీయ కావ్యంలో కుకవులను ఈగలతోనూ, కనుపర్తి అబ్బయామాత్యుడు కవిరాజ మనోరంజనంలో కూడా అల్ప కావ్య రసజ్ఞలను ఈగలతోను పోల్చిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా దక్షిణాంధ్ర సాహిత్యం, అనంతర కావ్యాల్లో కూడా ఇటు వంటి ప్రస్తావనలు కనిపిస్తాయి. దామెర్ల వెంగళ నాయకుడు కుకవిని కొన్ని అలక్షణమైన వాటితో పోల్చారు. అవి సంత్రాసి, దొంగ, పేద, చెవిటి, మూగ, పగటి చంద్రుడు, మూర్ఖుడు, వాలిన చెట్టు, లోభి' అని పరిపరివిధాలుగా కుకవిని తన గ్రంధాంతమున కాకుండా అవతారికలో పేర్కొన్నాడు. ఈ కాలంలోనే కుకవిని పశు పక్ష్యాదులతో పోల్చిన కవి లింగనమఖి కామేశ్వరకవి, గ్రామ సింహాల్లాంటి కుకవుల్ని రాజులు వచో దండాలతో బెదిరించాలని వెంకటప్పరాజు అభిప్రాయం. ఎందుకంటే ఆ కాలంలో (17,18 శతాబ్దాల్లో) చిల్లర రాజులు ప్రాబల్యం ఉంది. వాళ్ళ దగ్గర కవుల సంఖ్య అధికమై పోటీ పెరగడం వల్ల కవులకు ఇబ్బందులు కలగడం వల్ల సుకవులు బతకాలంటే సంస్థానాల నుండి కుకవులను బయటికి తరమాలని అభిప్రాయపడ్డాడు. ఇంతవరకు కుకవులను అనేకమంది కవులు వివిధ రకములుగా, వర్గీకరించడం జరిగింది. వారిని వివిధ కీటకములతోనూ, పక్షులతోనూ పోల్చడం జరిగింది. ఇప్పుడు సాహిత్యంలో ఈ రెండు వర్గాల కవులు ఉండాలని ఆకాక్షించిన ఒకరిద్దరు కవులు గూర్చి ఇప్పుడు పరికిద్దాం.

ఒక మనిషిలోని మంచి, చెడు అనునది ఏ విధంగా ఉంటుందో అలాగే కవుల్లో కూడా సుకవులు, కుకవులుంటారని చెప్పవచ్చును. ఇందుకు ఉదాహరణగా రామరాజ భూషణుడు, కూచిమంచి తిమ్మకవి చెప్పిన మాటలు ఈ సందర్భమును ఒకసారి ప్రస్తావించుకుందాం. భట్టుమూర్తి తన నరస భూపాలీయం అను లక్షణ గ్రంథంలో ఒక నాణానికి రెండు ముఖాలు ఎట్లా ఉంటాయో అలాగే సుకవి, కుకవి రెండు పార్శ్వాలు వంటి వారని అభిప్రాయపడ్డాడు. ఇంకాస్త ముందుకెళ్ళి 'సుకవి రాణించాలంటే కుకవి ఉండాలని, అందువల్ల కుకవికి కూడా సమప్రాధాన్యత ఇవ్వాలని తిమ్మకవి భావన.

పైన చెప్పబడిన అంశాల్లో ఏకాలంలోనైనా సరే సమగ్రమైన సుకవిత్వం రాయడం ఎవరివల్ల కానేరదు అనే విషయాన్ని గమనించాలి. ఎందువల్లనంటే విశ్వనాథ సత్యనారాయణ భారతదేశ అత్యున్నత సాహిత్య పురస్కారానికి ఎంపికైన "శ్రీరామాయణ కల్పవృక్షం' అనే గ్రంథంలో చాలా దోషాలు ఉన్నాయని పరిశోధకులు పరిశీలన చేశారు. ఆ దోషాలను విశ్వనాథవారే స్వయంగా ఒప్పుకున్నారు కూడా. ఒక మంచి గ్రంథంలోని అరకొర దోషాలు ఉన్నా సరే మిగతా సుకవితత్వం ఆ దోషాన్ని స్వీకరిస్తుందని చెప్పవచ్చును.

పాదసూచికలు :

1) నన్నెచోడుడు కుమార సంభవం (1-30)

2) నన్నెచోడుడు కుమార సంభవం (అవతారిక 29 పద్యం)

3) తిక్కన - నిర్వచనోత్తర రామాయణం (అవతారిక - 6 పద్యం)

4) జక్కన - విక్రమార్క చరిత్ర (అవతారిక - 15, 16 పద్యం)

5) కొరవి గోపరాజు - సింహాసన ద్వాత్రింశిక (1-22)

6) ఇరివెంటి కృష్ణమూర్తి - చాటువులు పుట - 58

7) కూచిరాజు ఎర్రన్న - సకలనీతి కథాసారం (1-10)

8) రఘునాధనాయకుడు - రఘునాధ రామాయణం (1-13)

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

'వందేళ్ల కథకు వందనాలు' కథలు – శిల్ప వైవిధ్యం

– ముళ్ళి పెంచల ప్రసాద్, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

కథ ఎప్పుడు పుట్టింది? ఎలా ప్రాచుర్యాన్ని పొందింది? అని ప్రశ్నించుకుంటే సమాధానం కొంత అస్పష్టంగా వినిపిస్తుంది. ఎందుకంటే తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియ నిన్న మొన్న రూపుదిద్దుకున్నది కాదు. దానికి కొన్ని వేల సంవత్సరాల చరిత్ర ఉంది. మానవుని పుట్టుకతో పాటే కథా ప్రక్రియ ఆవిర్భవించి ఉంటుందని అనేక మంది కథా విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. కథ ఆవిర్భావాన్ని గురించి పేర్కొంటూ ముదిగంటి సుజాత రెడ్డి తన 'సంస్కృత సాహిత్య చరిత్ర' గ్రంథంలో 'మానవుని మస్తిష్కంలో కథ ఉద్భవం ఎప్పుడు జరిగిందో చెప్పడం కష్టం. మానవుని భాష ఎంత ప్రాచీనమైనదో కథ కూడా అంతే ప్రాచీనమైనదని పేర్కొంటుంది. మానవుడు మాటలు నేర్చిన నాటి నుంచే తన తోటి వారికి, తనకంటే చిన్నవారికి తన అనుభూతులను, అనుభవాలను, తాను చూసిన వింతలను, అద్భుత సంఘటనలను వివరించి చెప్పడం ప్రారంభించి ఉంటాడు. బహుశా అదే 'కథ' ప్రక్రియకు నాంది పలికి ఉంటుంది' అని అంటారు.

కథకు, మానవ జీవితానికి అవినాభావ సంబంధం ఉంది. కాబట్టే మానవుని నిజ జీవితంలో తరచుగా కథా ప్రస్తావన వినిపిస్తుంటుంది. ఎవరైనా వ్యక్తి మనకు ఎదురుపడి ఏదో కొత్త విషయాన్ని చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడనుకోండి. వెంటనే మనం 'ఏంటి కథ' అని ప్రశ్నిస్తాం. అలాగే చెప్పాల్సిన విషయాన్ని చెప్పకుండా ఏదేదో మాట్లాడుతుంటే 'దొంకతిరుగుడు లేకుండా కథేంటో చెప్పు' అంటాం. ఎదుటి వ్యక్తి మనపై లేనిపోని అపోహలను కల్పించి చెబుతున్న సందర్భంలో 'వాడన్నీ కథలు చెబుతున్నాడు. నమ్మొద్దు' అంటాం. ఇలా మానవుని జీవితంలో వివిధ సందర్భాలలో కథ గురించిన ప్రస్తావనను చూడొచ్చు. వీటన్నింటి సారాంశాన్ని పరిశీలించినప్పుడు కల్పించి చెప్పేదే కథ అన్న విషయం స్పష్టమౌతుంది.

అయితే నేడు సాహిత్య ప్రక్రియగా విరాజిల్లుతున్న కథకు, తొలినాళ్ళ నుండి మానవ జీవితంలో అంతర్భాగంగా కొనసాగుతూ వస్తున్న కథకు కొన్ని సామ్యాలు ఉన్నప్పటికీ రెండూ దేనికవే ప్రత్యేకమైనవిగా దర్శనమిస్తాయి. ఆధునిక సాహిత్యంలో విస్తృత ప్రాచుర్యం పొందిన నేటి కథ లేదా కథానిక ప్రక్రియ ఆంగ్లభాషా ప్రభావంతో తెలుగులోకి వచ్చి స్థిరపడింది. ఆంగ్లంలో 'షార్ట్ స్టోరీ' అనే పదానికి సమానార్థకంగా తెలుగులో 'కథ లేదా కథానిక' అనే పదాన్ని నేడు మనం వాడుతున్నాం. సృజనాత్మకమైన వచన సాహిత్య ప్రక్రియల్లో కథానిక ప్రక్రియ క్లిష్టమైనదంటారు ప్రఖ్యాత రచయిత హెచ్.ఇ.బేట్స్. అయితే ఈ కథానిక ప్రక్రియ నానాటికి కొత్త పుంతలు తొక్కుతుంది. సామాజిక చైతన్యాన్ని, ప్రాంతీయ మూలాలను, మానవుని జీవన వాస్తవికతల్ని అనేక పార్శ్వాలుగా ఆవిష్కరిస్తూ, వస్తుపరంగానే కాకుండా, రూప పరంగా కూడా నానాటికీ ముందుకు సాగిపోతుందీ ప్రక్రియ. ఎంతో మంది కథకులు సామాజిక సమస్యలను ఊతంగా చేసుకొని కథలు రాసి పాఠకుల అభిమానాన్ని, ఆదరణను పొందారు, ఇంకా పొందుతున్నారు కూడాను.

ఇంతటి విశేష ప్రజాదరణ పొందిన కథా ప్రక్రియకు వస్తు, రూపాలు రెండు కళ్ళని చెప్పవచ్చు. రచయిత ఏం చెబుతున్నాడన్నది వస్తువైతే, ఎలా చెబుతున్నాడన్నది రూపం లేదా శిల్పం. ఉత్తమ కథకు వస్తువూ, శిల్పం రెండూ అభిలషణీయమైనవే. అయితే శిల్పం ఖచ్చితంగా ఇలానే ఉంటుందని నిర్ణయించలేము. ఇట్టి శిల్ప

విశిష్టతను గురించి పేర్కొంటూ పోరంకి దక్షిణామూర్తి తన కథానికా స్వరూప స్వభావాలు గ్రంథంలో ''కథానికా శిల్పమనేది వస్తువుతో ముడిపడి ఉన్నదే కానీ ప్రత్యేకమై అస్థిత్వమున్నది కాదు. ఒకే వస్తువును నలుగురు రచయితలు నాలుగు విధాలుగా దర్శించవచ్చు. ఇలా దర్శించడంలోని భిన్నత్వాల వల్ల వస్తు, శిల్ప విచక్షణ భావమేర్పడుతుంది'' అంటాడు. దీనిని బట్టీ కథానికా శిల్పమంటే దర్శన వైశిష్ట్యమేనన్న విషయం స్పష్టమౌతుంది. ఈ దర్శన వైశిష్ట్యాన్నే రచనా శిల్పం అని కూడా పిలువవచ్చు. కథానికా శిల్ప వర్గీకరణలో భాగంగా పోరంకి దక్షిణామూర్తి రచనా శిల్పాన్ని వస్తువిన్యాస శిల్పం, పాత్రచిత్రణ శిల్పం, సంఘటనఘటనా శిల్పం, సంఘర్షణోత్పాదన శిల్పం, సన్నివేశకల్పనా శిల్పం, కథనశిల్పం, వర్ణనాశిల్పం, శీర్షికాశిల్పాలుగా విభజించారు. వందేళ్ల కథకు వందనాలు కథా సంకలనంలోని కథల్లో ఇట్టి శిల్ప విశేషాలను ఒకసారి గమనిద్దాం.

వస్తువిన్యాస శిల్పం:

కథకుడు తానెన్నుకున్న కథా వస్తువును ప్రణాళికా బద్ధంగా రూపొందించుకొని, కథకు నిర్మాణ సౌష్టవాన్ని, భావ సౌందర్యాన్ని ఏర్పరచుకొనే తీరును వస్తువిన్యాస శిల్పంగా పేర్కొనవచ్చు. ఇది కథలో ఎత్తుగడ మొదలుకొని వర్ణనలు, నడక, విషమ పరిస్థితి, ముగింపుల వరకు మూలభావాన్ని అంతర్లీనంగా గుర్తుచేస్తుంటుంది. ఉదాహరణకు-

కాలువ మల్లయ్య రాసిన 'అమ్మ మీది సొమ్ములు' కథలో రాఘవా,సరోజాలు తమ తల్లి ఒంటిపైగల బంగారు ఆభరణాలకోసం కథ ప్రారంభం నుండి ప్రయత్నాలు చేయడం ప్రారంభిస్తారు. సరోజ అయితే తల్లి ఆరోగ్యం సరిగా లేదని తెలుసుకొని చూడటానికి వస్తూ పండ్లు కొని తెచ్చి, వాటిని తినిపిస్తూ ''అమ్మా! నువ్వు త్వరలోనే చనిపోవడం ఖాయం. ఏం బతికినా కొన్ని రోజులో... మహా అయితే నెలలో...! మంచంలో పడున్న నీ మీద సొమ్ములుండేంజేస్తాయి...? అవెలాగూ నాకే యిస్తావు కదా...! నువ్వు చనిపోయింతర్వాత అన్నయ్య, వదినలు సొమ్ములు నాకివ్వడానికి కిరికిరి చేస్తారేమో...! అందుకోసం ఇప్పుడే నాకిచ్చెయ్యి'' అంటుంది. ఇలా కథ ఆద్యంతమూ తల్లి ఒంటిపైనున్న సొమ్ముల చుట్టూ ఆసక్తిగా నడుస్తోంది. ఇంతలో తల్లి చనిపోవడం, రాఘవ తల్లి ఒంటిపైనున్న సొమ్ములను సరోజకు ఇవ్వడానికి ఇష్టపడకపోవడంతో కథ పరాకాష్టనందుకుంటుంది. చివరకు రాఘవా సరోజలు ఆ బంగారు నగలకోసం తమ మధ్యగల రక్త సంబంధాలను తెంచుకునెందుకు సైతం సిద్ధపడుతారు. అటువంటి సందర్భంలో తల్లి ఒంటిపైనున్నవి నకిలీ నగలని తెలియడంతో కథ మలుపు తిరుగుతుంది. చివరకు వేనమామ చంద్రయ్య వచ్చి చెప్పిన సమాధానంతో రాఘవా సరోజలు సిగ్గుపడుతాడు. ఇలా కథ ముగుస్తోంది. మొత్తంగా పరిశీలించినప్పుడు కథ ఆధ్యంతమూ మూల భావం చుట్టూ ఆసక్తిగా నడుస్తోంది. దీనినే వస్తువిన్యాస శిల్పమంటాము. ఈ వస్తువిన్యాస శిల్పంలో భాగంగానే ఎత్తుగడ, నడక, మలుపు, కంఠ స్వరం, ముగింపు వంటి మరికొన్ని శిల్ప విశేషాలు కూడా కనిపిస్తాయి.

పాత్ర చిత్రణ శిల్పం :

కథా ప్రక్రియలో కథా వస్తువు తరువాత ప్రధాన భూమికను పోషించేవి పాత్రలు. కాబట్టే వల్లంపాటి వెంకటసుబ్బయ్య తన 'కథాశిల్పం'లో పాత్రలను గురించి ప్రస్తావిస్తూ 'కథా వస్తువును భరించేవారు, కథాంశాన్ని సూచించేవారు పాత్రలు' అంటారు. ఈ పాత్రచిత్రణను ఒక్కొక్క కథకుడు ఒక్కొక్క రీతిలో చిత్రిస్తుంటాడు. కథకుడు పాత్రల మానసిక, వైయుక్తిక మూర్తిమత్వ భేదాలను ఆవిష్కరించే తీరునే 'పాత్రచిత్రణ శిల్పం' అని పేర్కొనవచ్చు. పాత్రచిత్రణమనేది వ్యక్తుల సాధారణ అభివ్యక్తీకరణలకు భిన్నంగా ఉంటూ పాఠకుడ్ని ఆలోచింపజేసేదిగా ఉండాలి. అలా రూపుదిద్దుకున్న పాత్రలు సాహితీ లోకంలో చిరస్మరణీయమౌతాయి. ఉదాహరణకు గురజాడ అప్పారావు 'కమలిని', పురాణం సుబ్రహ్మణ్యశర్మ

'నీలి', బుచ్చిబాబు 'కుముదం', కాళీపట్నం రామారావు 'సీతారాముడు' వంటి పాత్రలు ఈ కోవకు చెందినవిగా చెప్పవచ్చు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి రాసిన అవ్వ తిరునాళ్ళలో తప్పిపోయింది కథలో సుబ్బమ్మవ్వ పాత్ర సహజసిద్ధంగా, చదివిన ప్రతీ పాఠకునికి దగ్గరగా చూసిన పాత్రగా తోన్తుంది. మన ఇంట్లో వయస్సు మీద వడ్డ ముసలివాళ్ళు ఉంటే, వారి ప్రవర్తన ఎలా ఉంటుందో మనకు తెలుసు. వారి ప్రవర్తన వల్ల ఇంటిళ్ళపాది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు మనం చూస్తూనే ఉంటాం. అలానే ఈ కథలో సుబ్బమ్మవ్వ పాత్ర కూడా సహజ సిద్ధంగా కనిపిస్తుంది. పాఠకుని మనస్సును ఆకట్టుకుంటుంది. ఇలా పాత్రలను మలిచే తీరునే 'పాత్రచిత్రణ శిల్పం' అని అంటారు.

సంఘటన ఘటనా శిల్పం :

కథకు ఆకర్షిక కేంద్రాలు సంఘటనలు' అంటాడు పోరంకి దక్షిణామూర్తి. వీటిని సహజంగా, సమర్థవంతంగా, ప్రభావవంతంగా నిర్వహించడంలో రచయిత చూపే చొరవనే సంఘటన ఘటనా శిల్పమని పేర్కొంటారు.

రావిశాస్త్రి రాసిన 'వర్షం' కథలో కలకత్తా వెళ్ళడానికి బయల్దేరిన పురుషోత్తం ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో చిక్కుకొని ఒక టీ దుకాణంలో తల దాచుకోవడం ఒక సంఘటన. ఈ సంఘటన చుట్టూ కథ హృద్యంగా నడుస్తోంది. చివరకు తాను వెళ్ళాల్సిన రైల్వే స్టేషన్ నుండే బొగ్గుల మూట నెత్తిన పెట్టుకొని పోతురాజు అనే చిన్న పిల్లవాడు ఆ జోరు వర్షంలో పరిగెత్తుకుంటూ టీ కొట్టులోకి రావడంతో కథ వేగాన్ని అందుకుంటుంది. పోతురాజు ధైర్యాన్ని, తెగువను చూసి పురుషోత్తంలో చలనం కలుగుతుంది. ఆ ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలోనే తడుస్తూ రైల్వేస్టేషన్ వైపు అడుగులు వేయడం ప్రారంభించడంతో కథ ముగుస్తుంది. ఇలా కథలో కొన్ని సంఘటనలను చిత్రించి ఆ సంఘటనల ఆధారంగా కథకుడు కథను ముందుకు నడిపించడాన్ని సంఘటన ఘటనా శిల్పం అంటాము.

సంఘర్షణోత్పాదన శిల్పం :

కథలో చిత్రించబడిన సంఘటనలు పాత్రల మనసులో సంఘర్షణ ఉత్పాదించి, తద్వారా కథా గమనానికి తోడ్పడినట్లైతే, అట్టి రచనా విశేషాన్ని సంఘర్షణోత్పాదన శిల్పం అంటారు. భాస్కరభట్ల కృష్ణారావు రాసిన 'ఇజ్జత్' కథలో రంగారావు భూమిని తాతల తండ్రుల కాలం నుండి సాగుచేసే రైతు మల్లయ్య. రంగారావు తన చెల్లెలి పెళ్ళి కోసం ఆ సాగు భూమిని అమ్మాలనుకున్నప్పుడు మల్లయ్య అందుకు ఒప్పుకోడు. రంగారావు వాళ్ళ ఊరి కరణం రామచంద్రయ్యతో మాట్లాడి మల్లయ్యను పిలింపించి ఒప్పించేందుకు ప్రయత్నిస్తాడు. మల్లయ్య అందుకు ససేమిరా ఒప్పుకోకపోవడంతో ఊరి ప్రజలందరి ముందూ మల్లయ్య వీపుపై బండరాయిని పెట్టి అవమానపరుస్తాడు కరణం రామచంద్రయ్య. ఇది కథలో ప్రధానమైన సంఘటన. ఈ సంఘటన ఉత్పాదించిన పర్యవసానమే కథ చివరకు మానసికంగా కృంగిపోయిన మల్లయ్య ఆత్మహత్య చేసుకోవడం. ఇలా కథలోని ఒక సంఘటన మానసిక సంఘర్షణను ఉత్పాదించి తద్వారా కథను ముందుకు నడపడంలో తోడ్పడితే అట్టి శిల్ప విశేషాన్ని సంఘర్షణోత్పాదన శిల్పం అంటాము.

సన్నివేశకల్పనా శిల్పం :

కథా వస్తువుకు అనుగుణంగా కథకుడు నేపథ్యాన్ని, పరిసరాలను, వాతావరణ పరిస్థితులను రూపొందించుకొని క్రమంగా ఒక్కొక్క సన్నివేశాన్ని తగ్గట్టుగా పాత్రలను ప్రవేశపెడుతూ కథను ముందుకు నడిపిస్తాడు. ఇలా కథను సహజసిద్ధంగా నడిపించడంలో రచయిత చూపే ప్రతిభను 'సన్నివేశకల్పనా శిల్పం' అంటారు.

ఉదాహరణకు పాలగుమ్మి పద్మరాజు రాసిన 'పడవ ప్రయాణం' కథలో 'పొద్దుకుంకిన తరువాత లోకమంతా దిగులుగా ఉంది. పడవ మెల్లగా నీటిమీద జారుతోంది. నీరు పడవ ప్రక్కన కలకలమంటూ రాసుకుంటోంది.

కనుచూపుమేరలో జీవన సంచలనం లేని ప్రపంచకం నిశ్శబ్దంగా జుంమ్మంటోంది. ఆ ధ్వని చెవులకు వినపడక దేహాన్నంతటినీ తాకుతుంది. మనస్సు లోలోపల అది నిండుగా కంపిస్తున్నట్టు ఉంటుంది. దూరంగా చెట్లు సాగుతాయి. దగ్గరగా ఉన్న చెట్లు తలలు విరబోసుకున్న పెద్ద దెయ్యాలాగా జీబురుమంటూ వెనక్కి నడుస్తాయి. పడవ కదలదు. కాలవగట్టుకదులుతుంది. పడవలోపల ఏవేవే బస్తాలుంన్నాయి. ధాన్యం, బెల్లం, పప్పు, చింతపండు వగైరా బస్తాలవి' అంటూ కథకుడు కథాంశానికి తగ్గట్టుగా పరిసరాలను, వాతావరణాన్ని రూపొందించుకొని, క్రమంగా కథావస్తు ప్రస్తావనను చేస్తాడు. ఇలా ఒక సన్నివేశాన్ని కల్పించుకొని తద్వారా కథ గమనాన్ని ముందుకు నడిపించడాన్ని సన్నివేశ కల్పనా శిల్పంగా పేర్కొంటారు కథా విమర్శకులు.

వర్ణనా శిల్పం :

కథకథనంలో వర్ణనలు కూడా ప్రధాన భూమికను పోషిస్తాయి. సందర్భోచితంగా వర్ణనలు చేయడం కూడా కథకు వన్నె తెస్తాయి. పురాణం సుబ్రహ్మణ్య శర్మ రాసిన 'నీలి' కథ ప్రారంభంలో 'ఒక మహారణ్యం తగులబడి పోతున్నది. జంతువులు చెల్లాచెదురుగా పరుగులు పెడుతున్నాయి. బండరాళ్ళు సైతం పెటేలు పెటేలుమని విచ్చుపోతూ ఎగిరి పడుతున్నాయి' అంటూ కథకుడు వర్ణన చేస్తాడు. ఈ వర్ణన చదివినప్పుడు తరువాత ఏం జరుగబోతుందో అనే ఆసక్తి పాఠకుని మనసులో కలిగి కథనూ పూర్తిగా చదివించడానికి తోడ్పాటునిస్తుంది. దీనిని బట్టీ సందర్భానుసారంగా చేసే వర్ణనలు సైతం కథాగమనాన్ని నిర్దేశిస్తాయని, కథ ఉన్నతికి తోడ్పడు తాయని చెప్పవచ్చు.

కథన శిల్పం :

'కథాదృక్పథ నిర్ధేశంలో', భాషాశైలిలో, వర్ణనా విధానంలో, సంవిధాన పద్ధతిలో భాసించే నైపుణ్యాన్ని 'కథన శిల్పం'గా పరిగణిస్తారని పోరంకి దక్షిణామూర్తి పేర్కొంటాడు. ఇందులో కథకుడు తాను రాసిన కథకు తానే సాక్షీభూతుడై సంపూర్ణ సర్వజ్ఞత్వం ప్రదర్శించడం ఒక పద్ధతైతే. కథలో రచయితే ఒక పాత్రగా ప్రవర్తిస్తూ కథను ముందుకు నడిపించడం మరో పద్ధతి. వీటినే 'ప్రథమ పురుష, ఉత్తమ పురుష' కథనాలని పేర్కొంటారు. ఈ రెండు పద్ధతులు కథన శిల్పంలో ప్రధాన భూమికను పోషిస్తుంటాయి.

ప్రథమ పురుష కథనంలో కథకుడు పాత్రల మనస్సులోని ఆలోచనలను ఊహించి చెప్పగలడు. కథను అదృశ్యంగా పర్యవేక్షిస్తూ ముందుకు నడుపుతాడు. ఉదాహరణకు గురజాడ అప్పారావు రాసిన 'దిద్దుబాటు' కథానికలో 'తలుపు! తలుపు!!' అంటూ కథ ప్రారంభమౌతుంది. ఇవి గోపాల్రావు పాత్ర తన ఇంటి ముందు తలుపు తడుతున్న సందర్భంలో కథా సన్నివేశంలో కథకుడు ఉండి విన్న మాటలు. ఆ తరువాత 'తలుపు తెరవబడలేదు', గది గడియారం టింగుమని గంట కొట్టింది. ఇవి ఆ సన్నివేశంలో కథకుని పరిశీలన దృష్టి. 'ఎంత ఆలస్యం చేస్తిని? బుద్ధి గడ్డి తిన్నది. రేపటి నుండి జాగ్రతగా ఉంటాను'. అన్న మాటలు పాత్ర మనసులో మెదిలిన ఆలోచనలు. వీటిని కథకుడు కథలో ఊహించి రాస్తాడు. అంటే ప్రథమ పురుష కథనంలో కథకుడి ఆలోచనలకు, ఊహలకు సంపూర్ణ సర్వజ్ఞత్వం ఉంటుందని తెలుస్తోంది. వీటన్నింటి సారాంశాన్ని పరిశీలించినప్పుడు ప్రథమ పురుష కథనంలో కథకుడు అదృశ్య శక్తిలా ఉంటూ కథను గమనిస్తూ, నడిపిస్తాడన్న విషయం స్పష్టమౌతుంది.

అదేవిధంగా ఉత్తమ పురుష కథనంలో కథకుడే కథలో ఒక పాత్రగా ప్రవర్తిస్తూ 'నేను' అనే ఉత్తమ పురుష ప్రత్యయాన్ని తరచూ కథలో ప్రయోగిస్తూ కథను ముందుకు నడిపిస్తాడు. ఉదాహరణకు-

మునిపల్లె రాజు రాసిన 'బిచ్చగాళ్ళ జెండా' కథలో 'నేను రెండవ ప్రపంచ సంగ్రామంలో వైమానికోద్యోగిగా, చావుబ్రతుకుల మధ్య ఆకాశంలో జరిగిన విమాన పోరాటంలో గాయపడ్డాను'అని ప్రారంభించడం. 'నేను

క్లబ్ నుండి తిరిగి వచ్చే సరికి బిచ్చుగాళ్ళ జెండా చుట్టూ పోలీసులు, మేజిస్ట్రేటులూ కనిపించారు' అని కథను ముగించడం చూడొచ్చు. ఇలా కథకుడు కథలో తానే స్వయంగా పాత్రగా ఉండి కథను నడిపే పద్ధతిని ఉత్తమ పురుష కథనం అంటారు. ఈ రెండు కథనపద్ధతులు కథా శిల్పంలో ద్యోతకమౌతాయి.

శీర్షికా శిల్పం :

సుందరమైన విగ్రహానికి నొసటి తిలకంలాగే చక్కటి కథకు మరింత చక్కదనం చేకూర్చేది 'పేరు లేదా శీర్షిక' అంటాడు పోరంకి దక్షిణామూర్తి. ఇలా కథకు శీర్షికను నిర్ణయించడంలో కథకుడు చూపే చొరవకు సంభందించినది శీర్షికా శిల్పం.

పురుషునికి స్త్రీ తోడు ఎంత అవసరమో, స్త్రీకి కూడా పురుషుని తోడు అంతే అవసరం అని తెయజేయడమే ఓల్గా రాసిన 'తోడు' కథలోని సారాంశం. కాబట్టే ఆమె తన కథకు 'తోడు' అనే శీర్షికను నిర్ణయించింది. అలాగే మధ్యతరగతి ఉద్యోగి అయిన కోనేటిరావు జీవితం సర్వకాల సర్వావస్థలలోను ఎటువంటి మార్పును చవి చూడలేదని, యాంత్రికంగా సాగిపోతుందని వివరిస్తూ శ్రీశ్రీ రాసిన కథ 'కోనేటిజన్మ'. ఇది కోనేటిరావు జీవన స్థితిగతులను చిత్రించిన కథ కాబట్టి రచయిత ఈ కథకు 'కోనేటిజన్మ' అన్న పేరును నిర్ణయించాడు. అదేవిధంగా తరాలు మారుతున్న కొద్దీ స్త్రీల జీవన స్థితిగతుల్లో సంభవించిన మార్పులను చిత్రించడమే ప్రధాన ఇతి వృత్తంగా చిత్రించిన కథ 'తరాలు - అంతరాలు'. కాబట్టే రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి తన కథకు 'తరాలు - అంతరాలు' అన్న శీర్షికను సూచించింది. ఇలా వందేళ్ళ కథకు వందనాలు' కథా సంకలనంలోని కథల్లో కథకులు సందర్భోచితంగా కథలోని మూలభావాన్నిగానీ, ఏదేనీ ప్రతీకనుగానీ, సంఘటనను గానీ, కార్యాకారణ సంబంధమున్న మరేదైనా అంశాన్ని గానీ కథకు శీర్షికగా సూచించడం మనం ఇక్కడ గమనించవచ్చు. ఇవి శీర్షికా శిల్పాన్ని ఉద్ఘాటిస్తాయి.

ముగింపు :

ఈ విధంగా 'వందేళ్ల కథకు వందనాలు' కథా సంకలనంలోని కథల్లో అనేక మంది కథకుడు వారివారి ఆలోచలనలకు, దృక్పథాలకు అనుగుణంగా శిల్ప సౌందర్యాన్ని పోషించారు. కొందరు కథన శిల్పాన్ని ఆచరిస్తే మరికొందరు సంఘటణోత్పాదన శిల్పాన్ని, మరికొందరు సన్నివేశకల్పనా శిల్పాన్ని, ఇంకొందరు సమగ్రంగా అన్ని శిల్ప విశేషాలతో కూడిన కథలను చిత్రించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు.

ఆధార గ్రంథాలు :

1. కథానిక స్వరూపస్వభావాలు : పోరంకి దక్షిణామూర్తి
2. కథాశిల్పం : వల్లంపాటి వెంకట సుబ్బయ్య
3. సంస్కృత సాహిత్య చరిత్ర : ముదిగంటి సుజాతా రెడ్డి, ముదిగంటి గోపాల్‌రెడ్డి
4. వందేళ్ల కథకు వందనాలు(సంకలనం) : గొల్లపూడి మారుతిరావు
5. తెలుగు కథానిక : పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అంగర వెంకట శివప్రసాద రావు కథలు – కుటుంబ విలువలు

– నద్దనపుట్టి గణేష్, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

మానవ మనస్తత్వాలలో కౌటుంబిక, నైతిక, మానవీయ విలువలను తన కథలలో నిబిడీకృతం చేసినవారు అంగర వెంకట శివ ప్రసాదరావు. అంగర వెంకట శివ ప్రసాదరావు 1949లో విశాఖపట్నంలో జన్మించారు. అంగర వెంకట నారాయణరావు, శాంతమ్మ వీరి తల్లిదండ్రులు. ఇతని భార్య సావిత్రి. ఎ.వి.ఎన్. కళాశాలలో బి.కాం వరకు చదివారు. కొంతకాలం ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసారు. తర్వాత కాలంలో కోరమాండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అసిస్టెంట్ మేనేజర్‌గా కూడా పని చేసి 2007లో రిటైర్మెంట్ అయ్యారు. వెంటనే గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉద్యోగంలో చేరారు. ప్రసాదరావు ఇద్దరు కుమారులు రవికాంత్, శశికిరణ్. అంగర వెంకట శివప్రసాద్ రచయితగా ప్రోత్సహించింది పెదనాన్న అయిన శ్రీ అంగర వెంకట కృష్ణారావు. ఏది ఎలా రాయాలా ఏది రాయ కూడదో చెప్పినది కృష్ణారావు, ప్రసాదరావు 100కు పైగా కథలు రాశారు. 2 నవలికలు రాశారు. ఈయన రాసిన కథల్లో కుటుంబ విలువలు ఎలా క్షీణిస్తున్నాయో తెలిపే ఇతివృత్తాలు ఉన్నాయి.

అంగర వెంకట శివప్రసాద్ కథల్లో కుటుంబ జీవన చిత్రణ :

భారతీయ సాంప్రదాయక వ్యవస్థలలో కుటుంబం అనేది తన ఉనికిని కోల్పోకుండా కాలానుగుణ మార్పులకు లోనౌతూ కొనసాగబడుతోంది. సంఘజీవిగా నివసించే మనుషులు తమదైన అవసరాలు, సాంప్రదాయాలు, వారసత్వాలను కుటుంబాన్ని ఏర్పరచుకోవడంతోనే తీర్చుకొంటూ తరాలకు అందిస్తున్నారు. ఒకనాడు సమిష్టి కుటుంబాలుండేవి. కాలక్రమేణా చిన్నకుటుంబంతో వాటి స్థానంలో ప్రతిష్టించారు. తర్వాత ఆధునికత, పాశ్చాత్యతల ప్రభావంతో న్యూక్లియర్ ఫ్యామిలీలు, సహజీవనాల వంటి వింత పోకడలు చోటుచేసుకున్నాయి. ఏదేమైనా కుటుంబానికంటూ కొన్ని విలువలు, సమాజంలో గౌరవ స్థానాలు అనేవి ఉంటాయి. విలువలను కాపాడుకోవడంతో పాటు కుటుంబ పటిష్టత, సభ్యుల నడుమ బంధాలు దెబ్బ తినకుండా చూసుకోవాల్సి రావడం ఒక సవాలుగా ఉంటుంది. కుటుంబ కథనాలతో సాగే ఇతివృత్తాలతో పాఠకులు కూడా మమేకం అవుతుంటారు. ఏదో ఒక విషయాన్ని సమాజంలో కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు కావాల్సిన చైతన్యం వంటివి చెప్పడానికి రచయితలు లోకరీతిని ఇలాంటి కథల్లో చూపుతుంటారు.

రచయిత అంగర వెంకట శివప్రసాద్ గారి కథల్లోని కుటుంబ కథలలో సహజత్వం బాగా ఆకట్టుకునేలా మన ఇంటి పరిస్థితుల నడుమ నడిచే తీరు వీటి ప్రత్యేకత. అలాంటి కథనాన్ని 'షరతు' కథలో చూడవచ్చు. కుటుంబ విలువలు, బంధాలు ఆచరించే వారికి బాధ్యతలు ప్రేమానుబంధాలు ఉంటాయి. కానీ తెంచుకొని పరాయి వాళ్ళలా ఉండిపోయేవారు ఉంటారు. చేతి ఐదువేళ్ళు ఒకేలా ఉండవు. కానీ చేయి వాటిని కలిపి పనులు చేయిస్తుంది. కుటుంబం కూడా అంతే. ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలను కన్నతండ్రిని తల్లి చనిపోయాక చూసుకోవడంలో ఒక్కొక్కరు ఒక్కొక్క నైజాన్ని కనబరిచారు. తండ్రి బాధ్యతని స్వీకరించగలిగిన ఆర్థిక స్థోమత ఉన్న పెద్దకొడుకు భార్యాపిల్లలతో తన కుటుంబంలో పడి తండ్రిని పూర్తిగా విస్మరించి తమ్ముడికి అప్పగించేస్తాడు. ఆర్థిక స్థోమత లేకున్నా భార్య వేరే చోట ఉద్యోగం చేస్తున్నా. వంటరాకపోయినా తండ్రి చేయని రెండవ కొడుకు వదల్లేదు. గతిలేని పరిస్థితులలో

వృద్ధాశ్రమంలో ఉంచి క్రమం తప్పక వెళ్తూ ప్రేమాను రాగాలను పంచాడు. అతని పనిని అక్కచెల్లెళ్ళు దూషించారే గానీ తండ్రి బాధ్యతని వారు స్వీకరించలేదు. ఆశ్రమంలో అండలేని స్త్రీతో తండ్రికి వివాహం జరిపించి ఇంటికి తీసుకొచ్చుకొన్న వ్యక్తిత్వంతో విలువలున్న కొడుకుగా నిరూపించుకొన్నాడు.

రచయిత ఈ కథ ద్వారా పిల్లలు ఎలా ఉండకూడదో, ఎలా ఉండాలో రెండు రకాల పాత్రల ద్వారా కుటుంబ విలువల్ని ప్రబోధించిన తీరు బాగుంది. ఆధునిక కాలంలోని కొడుకులు కొందరు తాము ఎదగడం వరకే తల్లిదండ్రుల ఆసరాని స్వార్థంతో కోరుకుని సంపాదనా పరులయ్యాక రెక్కలొచ్చిన పక్షుల్లా ఎగిరిపోయి కన్నవారికి పూట తిండి పెట్టలేని వారిగా మారుతున్నారు. ఇలాంటి వారే సంఘంలో అధికంగా ఉంటున్నారు. కనీస రక్త సంబంధాన్ని, బంధాల పాశాన్ని ఎరగని ఇలాంటి వారి వలన వృద్ధాప్యంలో కన్ను కాలు పనిచేయని స్థితిలో రోడ్ల మీదనో, శరణాలయాల్లోనో వగచే వృద్ధ జనకుల అంతు లేని కథలెన్నో ఉంటున్నాయి. కథలో మరో కోణాన్ని రచయిత చూపించారు. అదేంటంటే దిక్కులేక వృద్ధాశ్రమా లలో మగ్గే వారుంటారు. మరో దారిలేక కన్నవారిపై ప్రేమ పాశంతో వృద్ధాశ్రమాలలో చేర్చేవారి ఆలోచనా కోణంలోని ఉన్నతత్వాన్ని కూడా చూపి దిక్కులేనివారే కాదు దిక్కుని వెతుక్కొంటూ దిక్కులేక చేర్చేవారిలోని అనురాగ దృక్పథాన్ని గమనించగలం.

వృద్ధాప్యంలో తోడు కోసం జరిగే పెళ్ళిళ్ళను కుటుంబాల్లో సమర్థించరు. వారి కోణం ఒక దృష్టితోనే ఉంటుంది. కానీ ఆదరువు, ఆసరా కోసం చేసుకోవడం అది కూడా గౌరవంగా వివాహ సంబంధాలు ద్వారా జరగడమనే దాన్ని అర్థం చేసుకొనే తీరులో ఉత్తమత్వాన్ని ప్రదర్శించమని చెప్పిన నందేశం నమాజాన్ని ఆలోచింపజేస్తుంది. కుటుంబాలలో విలువల పరిణతి కూడా చూపబడింది. ఇలా తండ్రీ - కొడుకుల మధ్య కుటుంబ బాంధవ్యాలు, అనురాగాలెలా ఉండాలో 'షరతు' కథ ద్వారా తెలిపారు. అలాగే 'నువ్వు - నేను' కథలో భార్యాభర్తల మధ్య ప్రేమ బంధం జీవితాంతం శాశ్వతంగా ఉండాలనే విషయంతో పాటు అత్తమామల్ని తల్లిదండ్రుల్లా చూసుకున్న అల్లుడి ఉన్నత వ్యక్తిత్వం ఈ కథలో చూపబడింది. రచయిత యొక్క దృక్కోణం బంధాల బలవర్ధకాన్ని సమర్థించే విధంగా పేరుకి కుటుంబ కథైనా ఇందులోని విలువలు, చైతన్యం సమాజంలోని ప్రతి ఒక్కరూ అంది పుచ్చుకొనే స్థాయిలో రాసారు.

కుటుంబ వ్యవస్థలో వైవాహిక బంధాలదే పెద్దపీట. పెళ్ళికి మునుపు యువతీయువకులు అపరిచితులు, పెళ్ళిచూపులు అనేవి వారి తొలిచూపులు. భిన్న కుటుంబ నేపథ్యాలతో విభిన్న మనుషులు, మనస్తత్వాలు నిశ్చితార్థంతో దగ్గరి సంబంధీకులుగా మారుతారు. వివాహ వేదికపై సమాజం ముందు భార్యాభర్తలుగా తమదైన సొంత కుటుంబంలోకి తొలి మెట్టుని ఎక్కుతారు. ఒకరికోసం మరొకరు అభిప్రాయాలను మార్చుకొంటూ ఇద్దరం వేరుకాము ఒక్కరమనే అర్ధనారీ శ్వర తత్వానికి నాంది పలుకుతారు. ఒకరి ఇంటి సభ్యులు మరొకరికి దగ్గరివారై బంధుమిత్రుల రాకపోకలు, ఆవరణలతో నిత్య సందడి నిలయాలలో చిలకా గోరింకల్లా కాపురం చేస్తారు. భార్యాభర్తల అనుబంధానికి వారసులుగా జన్మించిన పిల్లల పెంపకంలో ఇరువురు బాధ్యతల్ని పంచుకొంటూ విధి నిర్వహణలో తలమునకలై ఆనందాల హరివిల్లులను అందుకొంటారు. సవ్యంగా జరిగినంతవరకు ఒక వైవాహిక బంధానికి కుటుంబం ఇచ్చే నిర్వచనం ఇది. కానీ సుఖదుఃఖాలు కావడి కుండలు. సమస్యలు మొదలైనపుడే అసలు రంగు వెలిసిపోయేదా? లేక నిలబడేదా? అనే విషయం తేటతెల్లం అవుతుంది.

గతకాలంతో పోల్చుకుంటే నేటికాలంలో ఆలుమగల బంధాలు అవసరార్థమే అన్నట్లుగా తయారయ్యాయి. ఒద్దికలేని భార్య, విచక్షణ లేని భర్త, తెలియచెప్పాల్సిన

పుట్టింటి, అత్తింటి అతి జోక్యం వలన విభేదాల కాపురాలు చీటికీ మాటికీ గొడవలతో పెళ్ళైన నెలల కాలంలోనే కోర్టు గుమ్మాలెక్కుతున్నాయి. అలాంటి వారికి కనువిప్పు కలిగించేలా కథానాయకుడు అతని భార్య శ్రీ గాయత్రిల "దాంపత్య బంధం" కథలో చూపబడింది. కట్నకానుకలు వద్దని చెప్పడంలో వ్యక్తిత్వం గోచరిస్తుంది. పెళ్ళితో పుట్టింటి కన్నా అత్తింట పూర్తి జీవితాన్ని గడుపుతూ సంపూర్ణ సేవలను అందించే స్త్రీ తెచ్చే డబ్బు కోసం బంధాన్ని ఆశించడం తగనిది. తన వంశాన్ని కాక అత్తింటి వంశనామాన్ని ధరించి ఆ ఇంటి వారసులను కని పెంచ బోయే విధిని కర్తవ్య నిర్వహణలో భాగం చేసుకొంటుంది. అలాంటి స్త్రీని అత్తింటి వారు సాదరంగా ఆహ్వానించాలి. కానీ నేటి పెళ్ళిళ్ళు కట్నకానుకల కోసమేననే ఆర్భాటాలకు తలవంచాయి. అలాంటి వారికి కట్నాలొద్దన్న కథా నాయకుని కుటుంబనీతి ఆదర్శనీయంగా ప్రమాద వశాత్తు మంచానికి పరిమితమైన భార్యని వదిలి మరో పెళ్ళి చేసుకోమని ఆమెని కన్నవారే చెప్పినా జీవితాంతం ఏకపత్నీ వ్రతునిగానే ఉండిపోయిన అతని పాత్ర నేడెందరికో మార్గదర్శకం. "మీరొక్కమారు ఆలోచించండి ఆ ప్రమాదం నాకు జరిగి ఉంటే.. నామానాన నన్ను వొదిలేసి మీ అమ్మాయికి మరో పెళ్ళి చేసేవారా...? శ్రీ అందుకు వొప్పుకునేదా?" అంటోన్న కథానాయకుని మాటల్లోని స్వచ్ఛత కుటుంబ విలువలకు పరాకాష్ఠగా చెప్పవచ్చు. భార్యాభర్తలలో హెచ్చుతగ్గుల తేడాలుండవనీ ఒకరి సేవలు, బాధ్యతలు మరొకరు పంచుకోవడమే దాంపత్య బంధానికి భాష్యమని తెలిపిన ఈ కథలో ఎన్నో కుటుంబ విలువలను ప్రతిపాదించారు.

'నలుగురు కాదు ముగ్గురే' అనే చిన్న కుటుంబ కథలో సంసారాలను సరిదిద్దే అనుభవమున్న పెద్దలే కన్నబిడ్డల కాపురాలు కూల్చే ప్రయత్నం చేయడం కథాంశంగా ఉంది. నేటి ఆధునిక కుటుంబాల్లో ఇలాంటి తీరువలనే మావిడాకుల తోరణాలతో సంసారంలోనికి అడుగుపెట్టిన నవ దంపతులు విడాకుల కోసం క్యూ కట్టడాల వైఫల్యాలను మూడు రోజుల ముచ్చటగా సాగే బంధాలను చూస్తున్నాం. కొత్త కాపురాలతో కుటుంబ సమస్యలు రావడానికి కారణం అవి దంపతుల నడుమ చిచ్చు రేపి దూరాన్ని పెంచే హేతువులుగా మారడమనే రీతిని ఈ కథ వివరిస్తూ విలువల లేమిని చూపుతూనే వాటిని పాటించడమే పరిష్కారంగా అంతర్భావాన్ని ఆలోచనగా రేకెత్తిస్తుంది.

పెళ్ళి అనేది భిన్న వాతావరణంలో పెరిగిన ఇద్దరిని, రెండు కుటుంబాల సాక్షిగా ఏర్పడే దాంపత్య బంధం. దీనిలోనికి అడుగుపెట్టిన యువతీ యువకులు భార్యాభర్త వేరు కాదని ఒక్కరిగా ఒక్కటై మెలగడమేనని తెలియ జెప్పాల్సిన పెద్దలు వేరు కుంపట్లను ఏర్పాటు చేయించడం సరికాదు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లల్ని అపురూపంగా పెంచుకుంటారు. విద్యాబుద్ధులు చెప్పించి వివాహాల్ని జరిపిస్తారు. ఈ సమయంలో అమ్మాయి తల్లిదండ్రుల అత్తింట మెలగాల్సిన తీరుతెన్నులను మననం చేయాలి. జనకులుగా తాము సొంతింట్లో సాగినట్లు అత్తింట్లో జరిపించుకోవడం కుదరదని కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలను చూరగొంటేనే అది సాధ్యమని మంచి మర్యాదలను నేర్పాలి. ఆమె నాలుగు భాగాల జీవితంలో మూడు వంతులు అత్తింట గడపాలన్న ఇంగిత జ్ఞానం ఉన్న ఆడపిల్ల తల్లిదండ్రులు చెప్పాల్సిన కనీస బోధిది. పెళ్ళయ్యాక ఆడపిల్లకి పుట్టిల్లు ఒకాసరా మాత్రమేనని అత్తిల్లే ఆమెకు సర్వస్వమని నేర్పించాలి. కానీ నేడు అలా చెప్పక పెళ్ళైన వారంలోపే భర్తని కొంగుకు కట్టుకొని వేరు కాపురాలు పెట్టమనే విషపు ఆలోచనలను నూరిపోస్తున్నారు.

అత్తింటివారు కోడల్ని కూతురిగా ఆదరించాలి. తమ ఇంట మహాలక్ష్మిగా మెలిగే సానుకూలతని ఆమెకు కల్పించాలి. కానీ నేటి అత్తలు కట్న కానుకలను ఆశించి కోడలి స్థానంలో ఒక సేవకురాలిని చూస్తున్నారే గానీ ఆమెని తమ ఇంటి సభ్యురాలిని చేసుకోవడంలో అలసత్వం చూపుతున్నారు. కూతుర్నోకంట, కోడల్ని మరో

కంట చూస్తుండటం విభేదాలకు దారి తీస్తుంది. కోడలు కొడుకుని తమ నుండి వేరు చేయడానికి వచ్చిందనే దృక్కోణంలోనే చూస్తూ మాటల గారడీలతో ఆమెని కించపరుస్తున్నారు. ఇలా అత్తింటి, పుట్టింటి నడుమ నలిగే నవదంపతులు ఎవరి పుట్టిళ్ళను వారు సమర్థించుకొంటూ వేర్పాటు ధోరణులు ప్రదర్శిస్తున్నారు. దీనివలన బలపడాల్సిన బంధాలు దూరాన్ని పెంచుకొని వేరువేరని తలచి గొడవలకు దారి తీసి చిలికి చిలికి గాలివానల్ని కుటుంబంలో సృష్టింపబడుతున్నాయి. పిల్లలకు కుటుంబ విలువలు నేర్పాలని లేదంటే విచ్ఛిన్నతలు తప్పవని ఈ కథ హెచ్చరిస్తోంది. ఈ విధమైన కుటుంబ కథనాలు ఓ తల్లి కథ, సీతాలు, పంపకాలు, సహగమనం, ఇదే న్యాయం, అమ్మ భడవకానా వంటివి కనిపిస్తున్నాయి. వీటిలో కుటుంబ విలువలు, సమస్యలు, చైతన్యాలు ఇతివృత్తాలుగా రచయిత అంగర వెంకట శివప్రసాద్ కూర్చారు.

ముగింపు :

సమాజంలో నివసించే వ్యక్తులకు బాధ్యతలుండాలి. ఆలోచనా జ్ఞానం లేని చెట్టు ప్రాణిగా ఉన్నందుకు నీడనందిస్తుంది. అలాంటిది జ్ఞానం సమృద్ధిగా ఉండే మనిషి మరెంతో ఉన్నతత్వాన్ని ప్రదర్శించాలి. కుటుంబ విలువలు ఆనందాన్ని, బాధ్యతను కాంక్షించేలా తీర్చిదిద్దు కోవాలని రచయిత అభిప్రాయంగా, పాఠకుల హృదయా లను హత్తుకునే సంఘటనలతో తెలియజేసారు.

ఆధార గ్రంథాలు :

1) షరతు - అంగర వెంకట శివ ప్రసాదరావు
2) నువ్వు నేను - అంగర వెంకటశివ ప్రసాదరావు
3) నలుగురు కాదు ముగ్గురే - అంగర వెంకట శివ ప్రసాదరావు
4) కథాశిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మా ఊరి, మా మంచి రాజు గారి కథ – పాత్రలు విశ్లేషణ

– పొట్నంగి సత్యనారాయణ, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

ఆధునిక కథలో కథన శిల్పం ప్రధాన లక్షణం. దాదాపు ప్రాచీన కథలన్నీ ఒక నాయకుని చుట్టూరానో ఒక నాయిక చుట్టూరానో తిరుగుతాయి. మరీ ముఖ్యంగా వారి వీర, శృంగారానుభవాల చుట్టూరా అవి పరిభ్రమిస్తూ ఉంటాయి. కాండ్రేగుల శ్రీనివాసరావు గారి కథలలో నాయకుని బలపరాక్రమాలు కాని, నాయిక శృంగార విజయాలు కానీ ముఖ్యం కాదు. పాత్రల మనస్తత్వం ముఖ్యం. ప్రాచీన కథలో దేశకాలాలు ఉండవు. శ్రీనివాసరావు గారి కథలలో అక్కడక్కడ కొన్ని నగరాల పేర్లు వినిపించినా ఆ నగరాల జీవన చిత్రణలో ప్రత్యేకత ఉండదు. సాధారణీకరణం చేయటం జరుగుతుంది. కాండ్రేగుల శ్రీనివాసరావు గారు గొప్ప ప్రతిభ ఉన్న రచయిత. సమకాలీన సమాజంలో జరుగుతున్న పరిణామాలను గ్రహించి తన కథలలో పరిచయం చేశారు. కథా లక్షణాలు అయిన క్లుప్తత, అనుభూతి ఐక్యత, సంఘర్షణ నిర్మాణ సౌష్ఠవం శ్రీనివాసరావు గారి కథలలో చోటు చేసుకున్నాయి. కథావస్తువు రచయిత జీవితంలో నుంచి కానీ పుట్టవచ్చు. జీవితం నుంచి రచయిత కథావస్తువును ఎన్నుకోవటంలోను, దాన్ని చిత్రించడంలోను అతని భావజాలం తప్పకుండా ఉంటుంది.

తెలుగు నేలలో సంస్కృతి సాంప్రదాయాలు, కళలకు ప్రత్యేక స్థానం కలిగి ఉన్న ఉత్తరాంధ్రలో విజయనగరంలో నవంబరు 15, 1964 సం॥లో సత్యారావు, నూకాలమ్మ దంపతులకు కాండ్రేగుల శ్రీనివాసరావు గారు జన్మించారు. తండ్రి రైల్వే ఉద్యోగి. వృత్తిరీత్యా విజయనగరం వదిలి విశాఖపట్టణంలో స్థిరపడ్డారు. శ్రీనివాసరావు గారి భార్య రాజ్యలక్ష్మి. హైస్కూల్లో ఉన్నప్పుడే శ్రీనివాసరావు గారి రచనా వ్యాసంగానికి బీజం పడింది. పుస్తకాల కోసం రోజూ లైబ్రరీకి వెళ్ళడం వలన ఆయనకు పుస్తక పఠనం అలవడింది. సోవియట్ భూమిలో బాల కథలు, చందమామ, బాలమిత్ర సహా వార పత్రికలన్నీ చదివేవారు. శ్రీనివాసరావు గారు తన చిన్నతనంలోనే చుట్టుప్రక్కల జరిగే అన్యాయాన్ని చూసి కథల రూపంలో వ్యక్తపరిచే వారు. శ్రీనివాసరావు గారి కథలో, పాత్రలు కల్పితాలు, ఊహాజనితాలు కావు. తాను చూసిన వినిన నిజజీవితంలోని సత్యసంఘటనలు అందుకే ఆయన కథలు చదువుతున్నంత సమయం తెలియని కాలంలో ప్రయాణం చేసినట్లుంటుంది పాఠకులకు. అందువలన శ్రీనివాసరావు గారి కథలు సహజత్వానికి వాస్తవికతకు గ్రామీణ విధానానికి అద్దం పడతాయి.

మా ఊరి, మామంచి మారాజు గారు కథలో పాత్రలను చెప్పుకోవాలంటే ముఖ్యంగా కృష్ణమరాజు పాత్ర అంజిగాడు, గంగునాయుడు, వెంకటస్వామి, బస్సుల నాయుడు మరియు ప్రసూనాంబ పాత్రలను ఈ కథలో చిత్రీకరించారు రచయిత. వీటి ప్రాధాన్యాన్ని బట్టి ఈ పాత్రలను తెలుసుకుంటే.

కృష్ణమరాజు :

ఈ పాత్ర ఈ కథకు ఆయువు పట్టులాంటిది. ఈ పాత్ర ఆధారంగా ఈ కథాగమనం నడుస్తుంది. విజయనగరం పూసపాటి రాజావార్ల సామంతరాజులకు చెందిన వంశంలో పుట్టి పెరిగిన ఆధునిక, ఆఖరి రాజవంశీయుడు కృష్ణమరాజు. తాతముత్తాతల నుండి తండ్రి నుండి కొంత ఆస్థులను పొంది ఆ ఆస్థులను సమాజ సేవకై వెచ్చిస్తూ గ్రామస్థుల కష్టాలకు తోడుగా సహాయసహకారాలు అందిస్తూ ఆస్థులను తరగదీసేవాడు.

ఇతని భార్య ప్రసూనాంబ భర్త అడుగుజాడల్లో నడుస్తుంది. కృష్ణమరాజుకు సేవకులుగా అంజిగాడు, గంగునాయుడులను నియమించుకున్నాడు.

కృష్ణమరాజు ప్రతిరోజు ఉదయాన్నే దివాణంలో ఉన్న వసారాలో కూర్చొని వచ్చి పోయే ఊరి జనాలను పలకరిస్తూ వారిని పిలిపించి మంచి మర్యాదలు చేయించే అలవాటు ఉండేది. గ్రామీణులు ఇతని విధానంకు కొంత చిరాకు పడేవారు. గంటలకొద్దీ అతని వద్ద కూర్చొని కాలక్షేప కబుర్లతో కాలం వెళ్ళబుచ్చుటకు ఇష్టపడేవారు కాదు. కానీ రాజుగారు అన్న ఓ చిన్న భయభక్తులతో దాని నుండి తప్పించుకునేవారు కాదు.

గ్రామీణ ప్రజలందరి బాగుకోరే రాజుగారు వారికి అవసరమయిన ఆర్థిక సహాయం కూడా చేస్తుండేవారు. ఇతని మనస్తత్వం నిరాడంబరతనం కలిగినది. నిష్కల్మష మైన వ్యక్తిత్వం ఇతనిది. పాతకాలంలో మనుషులందరూ ఒకరితో ఒకరు మాట్లాడుకొని కష్టసుఖాల్లో చేదోడు వాదోడుగా ఉండాలని, ఎవరికివారే యమునా తీరే అన్నట్లు ఉండరాదనే స్వభావం కలిగిన వ్యక్తి. తిరుపతి వెళ్ళాలనే కోరిక కలిగియున్న పేదవాడైన వెంకటస్వామికి డబ్బులిచ్చి తిరుపతి వెళ్ళడానికి సహాయం చేశాడు. సంగీతం నేర్చుకోవాలనే కుతూహలంతో ఊరిలో తిరిగే బిచ్చగాడిని తన ఆస్థానంలోకి రప్పించి, ఆ బిచ్చగాడి కుటుంబాన్ని మొత్తం పోషించే వాడు. చివరకు ఆ బిచ్చగాడికి సంగీతంపై అంతగా అవగాహన లేదని తెలుసుకొని కొంత చింతించినా అడిగి రప్పించుకున్న బిచ్చగాడిని నిర్ధయగా పంపించలేదు.

అనుకోకుండా తను చేసిన తప్పిదాన్ని గ్రామజనా లెవరైనా రాజుగారి ఎదురుగా వేళెత్తి చూపితే సహించేవాడు కాదు. నామోషీగా భావించేవాడు. అందుకే తన పాతి కెకరాల వరిచేనులో బాగా పెరిగిపోయిన కలుపుమొక్క లను సందర్భం లేకున్నా ఖర్చు పెట్టించి తీయించాడు. అలాగే తన గ్రామీణులకు నోటి నుండి "రాజవారి నలభై ఎకరాల జీడిమామిడి తోటలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వినబడగానే ఈ మూలంగా తనకు చెడ్డపేరొస్తుందనే భయంతో ఆ నలభై ఎకరాల జీడితోటను నరికి వేయించాడు.

చివరికి తన భార్య ప్రసూనాంబ తుదిశ్వాస విడిచి తనను ఒంటరిని చేయడంతోను, తన పిల్లలు విదేశాలకు వెళ్ళిపోవడం, ఆఖరకు తనను అంటిపెట్టుకున్న అంజిగాడు గంగునాయుడు కూడా విడిచి వెళ్ళిపోవడంతో కృష్ణంరాజు. ఒంటరయిపోయి గ్రామీణుల నిరాదరణకు గురయ్యి, ఉరుకులు పరుగుల ప్రపంచంలో ఇక తనతో మాట్లాడేవారు లేక ఒంటరిగా మిగిలిపోయి తీవ్రమైన ఆవేదన అనుభవిస్తాడు. ఈ పాత్రను ఓ మంచి మనసున్న రాజుగా చిత్రించారు రచయిత.

ప్రసూనాంబ :

ఈ ప్రసూనాంబ పాత్రను కృష్ణమరాజుకు భార్యగా చిత్రించారు. ఈ పాత్రను ఎక్కువగా ప్రస్థావించలేదు. తన భర్త సంగీతం నేర్చుకొనుటకు కోరి మరీ రప్పించిన బిచ్చగాడి కర్ణ కఠోరమైన రాగాలాపనకు పిచ్చెక్కిపోయి[1] ఆ హార్మోనియం పెట్టెని ముక్కలు చేసి పొయ్యిలో పెట్టేస్తానని అంజిగాడి ద్వారా రాజావారికి అల్టిమేటం ఇస్తుంది" ఆ బిచ్చిగాడి స్థావరాన్ని ఊరిలోకి మార్పిస్తుంది. ఆఖరకు ఈమె తుదిశ్వాస విడిచి కృష్ణమరాజును ఒంటరి చేస్తుంది. అతని ఏకాకి జీవితానికి కారణం అవుతుంది.

అంజిగాడు :

ఈ పాత్ర స్థానం ఈ కథలలో చాలా తక్కువగా ఉంది. ఇతను కృష్ణమరాజు గారి దగ్గర పని వాడిగా ఉంటూ అతను చెప్పినది తూచా తప్పకుండా పాటించే వాడు. రాజాగారు చెప్పగా బిచ్చగాడిని ఊరంతా వెతికి రప్పించి రాజావారి ముందుంచుతాడు.

గంగునాయుడు :

ఈ పాత్ర కృష్ణమరాజుగారు ఉన్నంత వరకూ ఉంటుంది. రాజాగారి అడుగు జాడలో నడుస్తుంది ఈ పాత్ర. కొన్ని సందర్భాల్లో రాజాగారి మనస్సులో ఉన్న ఎన్నో మాటలు ఈ గంగునాయుడు పాత్ర ద్వారా వెళ్ళడవు తాయి. వృధాగా రాజావారి ఆస్థి కరిగిపోతుంటే నాకెందు కులే అని కూర్చొని ఉండిపోయే రకం కాదు. అందుకే

కొన్ని కొన్ని సందర్భాల్లో రాజావారి అతి సహాయంకు, అతి చేష్టలకు అడ్డు చెప్పేవాడు కానీ రాజాగారి కోపాన్ని గ్రహించి అతను చెప్పినట్లే చేసేవాడు. చివరకు తన పిల్లలతో పాటుగా పట్నం పోయి రాజాగారిని విడిచి వెళ్తాడు.

ఈ సందర్భంలో తనను విడిచి వెళ్ళిపోతున్న గంగు నాయుడుకు తన మెడలో ఉన్న పులిగోరు గొలుసు తీసి ఇవ్వగా "అది ఈ గుండె మీద ఉంటేనే దానికి అందం. మీ గుర్తుగా మీ జేబులో పెన్ను ఇవ్వండి చాలు..."[2] అంటూ చిరు కానుకనే స్వీకరించే నిస్వార్ధ మనిషి గంగునాయుడు.

వెంకటస్వామి :

పిల్లాపాపలతో కలిసికట్టుగా తిరుపతి దేవుడి దర్శనానికి వెళ్ళడానికి టికెట్లకు అడ్వాన్స్‌ను బస్సుల నాయుడుక్క ఇవ్వగా అనుకోని సందర్భంలో మిగతా డబ్బులు తన వద్ద లేనందున ఆ టికెట్లను రద్దు చేయుటకు బయలుదేరగా రాజావారి పిలుపుతో దివాణంలోకి వెళ్ళి అతని ఆతిథ్యంతో పాటుగా కొంత డబ్బులు కూడా పొంది ఆనందిస్తాడు. "అయ్యా నా చర్మం వొలిచి చెప్పులు కుట్టించినా, నా రుణం తీరదండీ... సాక్షాత్తూ ఆ ఏడు కొండలవాడే మీ రూపంలో మమ్ములను అనుగ్రహించాడు" అంటూ రాజాగారికి నమస్కారం పెడతాడు.

బిచ్చగాడు :

కృష్ణమరాజు గారు మెచ్చుకోగా అతని అభ్యర్థనకు కట్టుబడి హార్మోనియం వాయిస్తూ సంగీతం నేర్పించుటకు ఆ స్థానంలో కుటుంబంతో పాటుగా ఉంటాడు. తనకు అసలు సంగీత జ్ఞానమే లేదని రాజావారు గ్రహించి అక్కడ నుండి ఊరిలోకి పంపించగా అతన్ని ఊరి నుండి గ్రామీణులు పంపించేస్తారు

ఈ కథలో పాత్రలను సందర్భంబట్టి రచయిత. తగు సంభాషణలను, సన్నివేశాలను కల్పించి చిత్రించారు.

ఆధార గ్రంథాలు :

1) కథాశిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య
2) తెలుగు కథా మందారాలు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ మల్లిపురం జగదీశ్ అడవితనం – కథలోని అభివృద్ధి, సామాజిక స్థితి, ఆదివాసీ జీవన పరిశీలన

– శివయ్య రొజులపాటి, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.

మల్లిపురం జగదీశ్- ఆదివాసీ జీవితాలను సంపూర్ణంగా పరిశీలించి, స్వయంగా అనుభవించి, నిజం చెప్పటం తప్ప దాగుడుమూతల ముసుగులాట ఆడని తన స్వచ్ఛమైన ఆదివాసీ మనసుతో సంగతులన్నీ అక్షరాల్లో గుదిగుచ్చి చెప్పే కథకులు, వృత్తి రీత్యా ఉపాధ్యాయులు. అందుకేనేమో, చదువుకున్న ఆదివాసీ నాగరక మోహత్వాన్నీ, పచ్చి గాలి పీలుస్తూ చెంగున ఎగిరే అడవితనపు జీవితాల్నీ సమతూకంగా చెప్పగలిగే నేర్పుని తమ కలంతో చూపెట్టగలిగారు, తన స్వరంతో పాడి వినిపించగలిగారు. ఉత్తరాంధ్ర రచయితల్లో తన కలాన్ని, స్వరాన్ని ప్రకటిస్తున్నారు. బతుకు, ఉనికి, ఆవాసం, వర్తమానం లేకపోతే ఇక ఆదివాసీ భవితవ్యం ఏమిటని నిస్సంకోచంగా ప్రశ్నిస్తున్నారు. గతం నుండి వర్తమానం గుండా భవిష్యత్తులోకి ప్రవహించే జీవన సమరంలో తమను ఏమారుస్తూ, జార్చేస్తున్న, వెనక్కి నెట్టేస్తున్న నేటి సామాజిక అసమానతలని, అసంగత్వాన్నీ నిశితంగానూ, కఠినంగానూ వెల్లడిస్తుంటారు రచయిత మల్లిపురం జగదీశ్.

ఒక మాట :

అర్థశాస్త్ర పితామహుడు ఆడం స్మిత్ తన The Wealth of Nations గ్రంథంలో చెప్పిన నిర్వచనం ప్రకారం ఉత్పత్తి కారకాలు అంటే భూమి-మానవ వనరులు-పెట్టుబడి-వ్యవస్థాపకత సమతూకంలో అమరినప్పుడు వినియోగదారుడి అవసరాలు తీరతాయి, శ్రమకు తగిన విలువ లభిస్తుంది, ఉత్పత్తిదారునికి అర్థవంతమైన లాభం అందుతుంది.

కానీ ఎంతోమంది చెమట చుక్కలమీద సంపాదన పెంచుకోవడంలో పెట్టుబడిదారులకు ఉన్న ఆసక్తి, తమలోని రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడుతున్న కార్మికుల పట్ల మానవత్వంతో స్పందించదగ్గ గుణాన్ని మాయం చేస్తోంది. ఇదీ ఆనాటి నుండి నేటి దాకా సాగుతున్న ప్రపంచీకరణ ప్రభావం.

సహజమైన జీవనశైలికి దూరంగా తమది కాని చోట ఇమడలేక, ఉన్నచోట ఉపాధి దొరక్క సతమతమయ్యే వెతల జీవితం, కొత్త బంగారు లోకంలో తమ మూలాల్ని మరిచిపోయిన మొద్దుతనం మధ్య ఆలోచనల్లో అయినా సహజత్వం లేదేమనే బాధ ఈ కథలో కనిపిస్తోంది.

కథా సంగ్రహం :

పుట్టుకతోనే అబ్బిన సహజమైన జీవనశైలికి వృత్తిఉద్యోగాలు ఆటంకాలు అయినాయంటే అర్థం, పనిప్రదేశం ఆ సహజత్వాన్ని మరిపించేటంత గొప్పగానైనా ఉండాలి, లేదా పనిప్రదేశపు జీవనశైలి వ్యామోహంలో పుట్టిన చోటుకి దూరంగా అయినా జరిగిపోయి ఉండాలి. ఈ రెండూ కాదంటే ప్రమాదవశాత్తూ తగులుకున్న గాలానికి బలైపోయి విడిపించుకోలేని బలహీనత అయినా అయి ఉండాలి. ఏ సందర్భంలో అయినా మనిషితనాన్ని విడవద్దు అంటోంది ఈ కథ, అదే అడవితనం అంటున్నారు కథకులు, స్వచ్ఛమైంది ఏదైనా అది అడవి తనమే.. మనిషిని మనిషిగానే ఉంచుతుంది కనుక.

ఈ కథ ఏనాటిదో కాదు, ఈ నాటి పరిస్థితుల్లోనిదే. చదువుకొని, బాగా జీతం వచ్చే ఉద్యోగంలో కుదురుకొని నగరంలో జీవిస్తున్న 'ఒకనాటి' ఆదివాసీ అతడు. తన ఉద్యోగం, భార్య, కొడుకు ఇదే జీవితం. వీటితో సంబంధం లేకుండా అతనికంటూ ఒక 'సోషల్ లైఫ్'.

భార్య మటుకు నగర జీవితంలోనూ ఆదివాసీ మనస్సుని పదిలపర్చుకున్న మానవి. కాబట్టే భర్త తమ ఊరు ఊసు తేకపోయినా, ఊర్లో ఉంటే పిల్లాడికి అక్కడి 'మాట'లు వచ్చేస్తాయని తీసుకొచ్చి నగరంలో పడేసినా, ఊరు మనసులో మెదలగానే, తాము పుట్టి పెరిగిన కొండా-కోనల జ్ఞాపకాలతో తనను తాను బ్రతికించుకుంటూ ఉంటుంది. భర్త ముభావం చూస్తూ నిద్రలేని రాత్రులు, అర్ధరాత్రి ఉన్నట్టుండి మెలకువలు, తెలియని అశాంతితో కాలం గడుపుతూ ఉంటుంది.

గిరిజన ఉద్యోగుల వనభోజనాల నాడు సాటివారితో కలిసి వేదిక మీద పాదం కదిపినందుకు అతనికొచ్చిన కోపం ఇంకా మర్చిపోలేదు ఈ భార్య. పెళ్ళైన ఆడది అలా చేయడం తగదంటాడు ఆమె భర్త. అతనికిప్పుడు నగరం వేరు, ఊరు వేరు. ఊరు కొండల్లో, అడవి మార్గాల్లో అవసరానికి ఏమీ దొరకవు, వైద్యం అందదు అని మాత్రమే చెప్తాడు. తల్లిదండ్రుల్ని కూడా ఇక్కడికే రప్పించి, పంపిస్తుంటాడు గానీ తాము మాత్రం వెళ్లనక్కర లేదంటాడు. డిపార్టుమెంట్ స్టోర్ లో కావలసిన వస్తువునల్లా కార్డు గీకి కొనుక్కోమంటాడు, తనకేమీ చెప్పనక్కరలేదంటాడు. కుటుంబం అంటే ప్రేమ, అన్నీ అమర్చాడు. ఊరు పేరు మాత్రం తీసుకురాడు, ఊరి వార్త ఏదైనా చెప్పబోయినా పట్టించుకోడు.

భార్యకి మాత్రం ఊరొక సంబరం, ఓ అందమైన జ్ఞాపకం. ఊరంటేనే ఒక డప్పుల హోరు, మరపురాని అనుభూతి. భర్తకి మాత్రం ఊరంటే ఉదాసీనత, నగరం ఇచ్చే మత్తు కావాలి, ఆ మత్తులో అన్నీ మరవాలి.

భార్యకి, కొత్త పంటలు వచ్చిన నాడు కొత్తల పండగ చేసి, తమ ఆదివాసీ దేవత గొడ్డలమ్మకి చీర పెట్టి మొక్కాలి, డప్పుల హోరులో థింసా ఆడాలి, కొండపూల పరిమళం గుండె నిండా నింపుకోవాలి - అని కోరిక. పండగనాడు చేసే దుర్గ ఉత్సవంలో డప్పుకొట్టే నాగడు ఊరందరికీ తల్లో నాలుక లాంటి వాడు. రోగమొస్తే మోసుకెళతాడు, సమస్య వస్తే సమూహాన్ని కూడగడ తాడు. భర్త కూడా ఓ నాడు డప్పు కొట్టినవాడే, ఊరి సందళ్ళలో భాగం అయినవాడే, కానీ ఉద్యోగం పుణ్యాన అన్నీ 'కోరి వదిలేసుకున్న'వాడయ్యాడు.

ఇలాంటి స్థితిలో, ఓ నడిరేయి, భార్యకి ఆమె స్నేహితు రాలు తార ఫోన్ చేస్తుంది. తన భర్త నాగడితో కలిసి పనులకోసం ఊరిడిచి నెల్లూరు, అక్కడినుండి చెన్నై వెళ్లారు. భవన నిర్మాణ పనిలో చేరారు. పని ఎక్కువ, డబ్బు తక్కువ ఇవ్వడంతో మేస్త్రీలతో, మేనేజర్లతో గొడవ పడతాడు నాగడు. మనిషితనం వీడని అడవితనం మరి. అన్యాయాన్ని ప్రశ్నించే సహజ గుణం అతడిది.

నాగడు ఓ నాడు జబ్బు పడతాడు. రోగానికి చికిత్స చేయించాల్సిన బాధ్యత మేనేజర్ దే అయినా అతను మొహం చాటేస్తాడు. హాస్పిటల్ ఖర్చులకి అప్పు చేస్తాడు నాగడు. కోపం, తగవు, భాష రాదు, సాటి వారూ తనలా వలస వచ్చినవారే. వారెవారూ ఎదురు తిరిగే ధైర్య చేయలేకపోవడంతో, తనను పనిలోంచి తీసేయడంతో, ఒక్కడూ అక్కడ నిలవలేక, భార్యను తీసుకొని రైలు బండిలో ఊరుకి ప్రయాణం కడతాడు. టికెట్టు తీయలేదని పోలీసులు పట్టుకుంటారు. కదులుతున్న రైల్లోంచి దూకేస్తాడు. కుడిచేయి తెగింది. రైల్వే హాస్పిటల్లో ఉంచారు. ఏమీ తోచని తార స్నేహితురాలికి ఫోన్ చేసింది.

గాయం నాగడికా, లేక తనకా, కాక తన ఒడిలో పుట్టిన వాళ్ళకి తగిన బతుకుని ఇవ్వలేక పోయిన ఊరికా - ఎవరికి గాయం అని ఆలోచిస్తూ ఉండిపోతుంది, భార్య పాత్ర.

అపరాత్రి వేళ నిద్రపోకుండా, నిద్రపోనివ్వకుండా ఈ గోలేంటని విసుక్కుంటాడు భర్త. విషయం చెప్తుంది భార్య. ఐతే ఏమిటంటాడు అతడు. ఊరి వాళ్ళు కదా.. తమ వాళ్ళు కదా సాయం చెయ్యాలి అంటుంది ఈమె. ఏడుస్తుంది.

దిగ్గున లేచిన భర్త, ఇలాంటి ఏడుపు ఎప్పుడూ తన కోసం ఏడవలేదు కానీ, ఇప్పుడు వాడి కోసం ఏడుస్తున్నా వంటాడు. అతని మనసులోని ఏనాటి మత్సరమో ఇపుడు బైట పడింది.

ఒక కళాకారుడిగా నాగడి పట్ల ఉన్న అభిమానానికి భర్త మనసులోని ఈర్ష్య ఇలా బైట పడేసరికి బాధ పడటం కంటే, జాలి పడుతుంది. భర్త ఇలా మారడానికి కారణం నగరం లోని కొత్త స్నేహాలు, పార్టీలు, సంపాదన. అతడు, ఇవన్నీ నాగరిక లక్షణాలు, పుట్టి పెరిగిన ఊరి అలవాట్లు అనాగరికపు ఆటవిక లక్షణాలు అని ధ్రువపర్చుకున్నాడు మనసులో.

నాగడు తనకు తెలీకుండానే నగరానికొచ్చి గాయ పడ్డాడు. తన భర్త నగరానికొచ్చి కోరి మరీ గాయపడ్డాడు. గాయానికి మందు మానవత్వం కోల్పోని 'అడవితనమే' నని, ఆ అడవితనాన్ని బతికించికోవాలంటే తార, నాగడులకి సాయం చెయ్యాలని బయలుదేరుతుంది, భార్య.

భార్య పాత్రలో నిలిచి ఉన్న 'అడవితనం', ప్రతి మనిషి తత్వం కావాలని ఈ కథకులు, నిజ జీవితంలో ఉపాధ్యాయులైన మల్లిపురం జగదీశ్ చెప్పిన మానవత్వపు పరిమళం శ్రోతలు గ్రహించి ఉంటారు.

కథలోని అభివృద్ధి, సామాజిక స్థితి, ఆదివాసీ జీవనం - శ్రమ దోపిడీ :

మూలాలు విడిచిన ఇద్దరు మనుషుల బ్రతుకు గాయాలు చూపిన కథ ఇది. ఆదివాసీ జీవితాల్లోని అభివృద్ధి జీవనం తీసుకొచ్చిన మార్పుల ఫలితాల్ని వినిపించిన గాథ ఇది. జనం కోసం, మాట కోసం, బ్రతుకు కోసం గాయపడ్డ నాగడు ఒక వైపు, జనాన్ని విడిచి, తనదే లోకంగా బతుకుతూ, అడవి నుండి రూపాంతరం చెందిన నగర జీవి భర్త పాత్ర ఇంకో వైపు, వీరిని పరిశీలిస్తూ తనలోని అడవితనాన్ని బతికించుకుందుకు నిలిచిన భార్య పాత్ర మరో వైపు - రేడియోలో ఈ కథ విన్న శ్రోతలకి ఈ వైరుధ్యం బాగానే అర్థం అయి ఉండాలి.

కథలోని పాత్రలు అందరూ ఆదివాసీలే. ఊళ్ళో అందరికీ చేదోడు వాదోడుగా నిలిచి మెలిగినవారే. తుడుం డప్పు కొట్టి, పదం కదిపి అడి పాడిన అందమైన జీవితం గడిపినవారే. కాలంతో పాటు ఎన్నో మార్పులు.

చదువు, ఉద్యోగాల రీత్యా అడవి విడిచి నగరాని కొచ్చిన భర్త నాగరిక సమూహంలో ఒకడిగా పరిగణింప బడాలి అనుకుంటాడు. ఉద్యోగం, సంపాదన, స్నేహితులు - వాళ్ళతో పార్టీలు, మద్యపానం ఇవి ఆధునిక సామాజిక లక్షణాలుగా భావిస్తాడు. తన ప్రస్తుత సామాజిక స్థితి ఒక నాటి తన గిరిజన గ్రామానికి భిన్నమైనది, ఉన్నతమైనది అనుకుంటాడు.

కాబట్టే భర్త పాత్రధారి, మొరటు ఆదివాసీ జీవనం కంటే, సుకుమారంగా కనిపించే ఆకర్షణల నగర జీవనమే తన పిల్లాడికీ ఉండాలని ఊరికి వెళ్లడమే మానుకుంటాడు. కుటుంబానికి అన్నీ అమర్చి పెట్టడమే గొప్ప బాధ్యతగా భావిస్తాడు.

ఊళ్ళో జీవనాధారం లేక, నమ్ముకున్న అడవితల్లి తిండి పెట్టలేక పోవడంతో, అనేక మంది మాదిరే నాగడు కూడా భార్య తారతో కలిసి ఉత్తరాంధ్ర ప్రాంతం నుండి చెన్నై చేరతాడు. ఆహారం వేరే, భాష వేరే, మనుషుల మనస్తత్వాలు వేరే, పర్యావరణం వేరే, మొత్తానికి నగర వాతావరణమే వేరు. శ్రమ దోపిడీ, ఎదురు నిలిచి మాట్లాడితే వేరే పని చూసుకోవాల్సిందే.

ఊళ్ళో ఎవరికి ఏ అవసరం వచ్చినా తోడుగా నిలిచే తత్వం కలిగిన నాగడు, ఇక్కడ నగరంలో మానవత్వాన్ని ప్రశ్నించినందుకు చివరికి పనిలోంచి తీసివేయబడతాడు. ఆదివాసీలంటే నగరజీవికి ఉండే సహజమైన చిన్నచూపుకి, సహజంగానే సాయం చేసే-కష్టించి పనిచేసే లక్షణాలుంటే నాగడి లాంటి గిరిజనుల మనసులకి పొంతన కుదరదు.

నగరజీవులకి అడవులంటే- విహార కేంద్రాలు, పర్యాటక ప్రదేశాలు, సాహస క్రీడలకి వినోదం కలిగించే ఆవాసాలు. జంతువుల వేట ఒక తమాషా. ఆదివాసీల నిర్మల సౌందర్యంతో నాలుగడుగులు పాదం కలిపి దాన్నో ఉత్తేజభరిత సామ్యవాద చర్యగా భావించే ఉల్లాసభరిత వ్యాఖ్య.

అడవులు, కొండలు కొట్టి వేసి కలప, రాళ్ళతో నగరాల్లో భవనాలు, రహదారులు నిర్మించుకోవడానికి చూపించే శ్రద్ధ ఒక నాగరిక, అభివృద్ధి పథ సమాజానికి అవసరం అనే భావనలో, సహజమైన ఆదివాసీ జన జీవితాల్ని చెల్లాచెదురు చేసేస్తున్నామనే స్పృహ కొరవడిన రోజులివి. మనిషి ఎక్కడున్నా మనిషే, అతని ఆవాసం ప్రకారం అతనికుండాల్సిన జీవన వ్యాపకానికి పొగబెట్టడం సరికాదు. మానవహక్కులు అనేవి భూమ్మీది ప్రతి మనిషికీ వర్తిస్తాయి. ఆదివాసీ అయినా, నగరజీవి అయినా ఇవి సమానమే. పైపెచ్చు, ఆదివాసీలకి ఇవి ఇంకొంచెం ఎక్కువే అని రాజ్యాంగం చెప్తోంది కూడానూ.

నిజానికి ఈనాడు మనం చూస్తున్న నగరీకరణ, సౌకర్యాలు, విలాసాలు, సాంకేతికత, శాస్త్ర విజ్ఞానం వెనుక, ఇవన్నీ అమర్చుకొని వినోదానికీ, వేడుకలు చేసుకోవడానికీ వెనుక - ఎన్నో ప్రాథమిక భావనలు ఆదివాసీలు, గ్రామీణులు అందించిన పురాతన విజ్ఞానమే అని మనలో చాలా మందికి తెలియదు. తెలిసిన వారు గుర్తు చేసుకోరు. గుర్తుకొచ్చినవారు మూలవాసులకి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడంలేదు.

ఈ అసమానతలే ఆదివాసీల జీవితాన్ని, సంప్రదాయాలను ప్రభావితం చేస్తున్నాయి. వారి బాధలను, ఇబ్బందులను, వారికి జరుగుతున్న అన్యాయాలను సమర్థంగా చెప్పుకొనే వేదికల కోసం ఈ నాటికీ గాలిస్తూనే ఉన్నారు. వారి ఆవేదనని వెలిబుచ్చే గొంతుకల కోసం ఆత్రంగా గమనిస్తున్నారు.

అనలు ఆదివాసీ చట్టాల గురించి వారికంటే, ఇతరులకే ఎక్కువ తెలుసుననిపిస్తోంది. వారిని ఏ విధంగా ఏమార్చవచ్చో దారులు వెతికి, వారి సౌకర్యాలను స్వార్థం కోసం వినియోగించుకునే మాయా నేర్పరులు ఉన్న కాలం ఇది.

ఇంతటి సంక్లిష్టమైన అడవితనాన్ని సంప్రదాయం, అడవి అందం, థింసా నృత్యం, తుడుం దెబ్బ-ల నేపథ్యంగా రచిస్తూనే, నగరీకరణ కారణంగా వారి సహజలక్షణాల్లో వచ్చిన అనివార్యమైన మార్పుల్ని తడిమి చూపారు కథకులు మల్లిపురం జగదీశ్.

"నేను నేనుగా మిగలాలంటే ఏదో ఒకటి చెయ్యాలి. నాలో అడవి బతికుండాలంటే ఒక లేపనమవ్వాలి" అని భార్య పాత్ర ద్వారా కర్తవ్యాన్ని గుర్తు చేసారు. ఆ లేపనం పేరు మానవత్వం, అదే 'అడవితనం'.

అంతరిక్షంలోకి, గ్రహ సీమల్లోకి దూసుకుపోతున్న మనిషి భూమికి మరో జీవ గ్రహం తోడు కోసం వెతుకులాడుతున్నాడు. ఈ భూమ్మీదే తనతో పాటు జీవిస్తున్న సాటి మనిషితో మాత్రం పోట్లాడుతున్నాడు. ఇది ఎంత వైరుధ్య పరిస్థితో చూస్తుంటే ఆశ్చర్యం, ఆవేదన కలుగుతుంది.

కథలోని పాత్రల మనోచిత్రణ :

ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి, అటవీ సౌందర్యం, ఆడవారి థింసా నృత్యాలు, మగవారిచే తుడుం మోతలు, నలుగురితో కలిసిమెలిసి ఉండే తత్వం ఇవన్నీ వినడానికి, చూడ్డానికీ కవితాత్మకంగా కనిపిస్తాయి. ఆదివాసీల ఉల్లాసం చూస్తే -

> ఊరంటే సంబరం, నలుగురు కలిసే వుత్సవం,
> ఊరంటే గుగ్గిలం పొగ, ఊరంటే ఎజ్జోడి మంత్రం
> ఊరంటే కొత్తల సంబరం, ఊరంటే సన్నాయి, పిన్ల
> కర్రల గానం, ఊరంటే తుడుం డప్పుల హోరు
> . . . ఇంత అందం దాగుంది అడవిలో. ఇంత
> సంబరంగా పలుకుతాయి గిరి కోనలు.

భార్య పాత్ర మనోవీధిలో ఇవి నిత్యం విహరిస్తూ ఉంటాయి. కానీ నగరీకరణలో తన జ్ఞాపకాలే తనను కలత నిద్రకు గురిచేస్తున్నాయి. నగరం అన్నమాటే గానీ, మాటా మంతీ లేని కాంక్రీటు అరణ్యం, కటిక చీకటి. భర్త చెప్పే హోదాలు, పలికే గొప్ప మాటలు, చేసే పనులూ ఏవీ ఆమెకు సరిపడటం లేదు. బుర్రలోకి ఇంకడం లేదు. మనసుకి అంగీకారంగా లేవు.

నాగడికి చెయ్యి తెగి, ఏ ఊళ్ళో ఉన్నామో కూడా తెలియని స్థితిలో, నాగడి భార్య తన స్నేహితురాలైన ఈ భార్య పాత్రకి ఫోన్ చేస్తే, వేళ కాని వేళ, ''ఏటే ఈ గోల? ప్రెశాంతంగా పడుకోనివ్వా?'' అని అడుగుతాడు భర్త పాత్ర. విషయం చెప్పినా, ఐతే ఏం చెయ్యమంటావని విసుక్కుంటాడు.

''అదేటీ అలాగంటారు..? అవతల మన వూరు వాళ్లండీ?'' అంటుంది భార్య.

బ్రతుకుతెరువు కోసం ఇద్దరూ ఊరు విడిచి వచ్చిన వారే.

నగరం ఇంకిన శరీరంతో ఊరిని కాదనుకొని బతుకుతున్న భర్తకి, ఊరి జనం కోసం ఊరు కాని ఊళ్ళో కూడా గొడవలు పడి, ఆరోగ్యం చెడి, ప్రమాదంలో చెయ్యి తెగిన నాగడికి సాయం చెయ్యడానికి మనసు రాదు.

పైగా, అతని కోసం బాధపడ్తున్న తన భార్యని అనరాని మాట, ''ఎందుకేడుస్తున్నావ్? నాకోసం ఎప్పుడైనా ఏడ్చావా? నీకూ... వాడంటే... '', అని తనలోని అసంతృప్తిని దించేసుకుంటాడు. నగరం కాలుష్యంతో కమిలిపోయిన మనిషి ఈ భర్త. తనలోని అసహ్యాన్ని భార్య గుండెల్లో గుచ్చేస్తాడు.

కథకులు మల్లిపురం జగదీశ్, ఇక్కడ, శ్రోతలకి చెప్తున్నారు... అడవికి దూరమైన వాడు అడవి తనాన్ని కూడా కోల్పోయాడు, అని, అంటే సహజమైన మానవీయ గుణాల్ని విడిచిపెట్టాడన్నమాట.

మరి అడవితనం అంటే ఏమిటి? అది కూడా ఆయనే చెప్తున్నారు - నేస్తరికం చెయ్యడం... ఆశ్రయమివ్వడం... ఓదార్పునివ్వడం... మనిషిగా స్పందించడం లాంటి లక్షణాలు, అని.

అయితే ఇప్పుడు ఏమయ్యింది . . . అడవిలోనున్న వారితో సంబంధాలు కలిగిలేని కారణంగా 'పూర్తి నగరజీవిగా మారి మనిషితనాన్ని కోల్పోయిన వాడు' అయ్యాడు ఈ భర్త.

ఊర్లో ఉన్నప్పుడు జీలుగు కల్లు కూడా తాగని వాడు, ఇక్కడికొచ్చి రెండు పెగ్గులు వేసుకొని నిద్రలోకి జారిపోతాడు, మత్తు మాత్రం కావాలి. అది వూరిదైతే అక్కర్లేదు - ఈ వివరణ ద్వారా నగరవాసిగా మసలడాన్ని, ఆ భర్త గొప్పగా చెప్పుకుంటున్న (ఇంకా చెప్పాలంటే చూపించుకొనే) ప్రయత్నం కనిపిస్తోంది.

ఆ వైపు, అడవితనాన్ని ఆవహించుకొని బతుకు వెతుకులాటలో నెత్తురోడుతున్నాడు..తన కళతో ఒక సమూహాన్ని నిర్మించి నడిపించిన నాగడు.

రచయిత, ఈ ఇద్దరూ నగరం దెబ్బకి గాయపడినవారే అని చెప్పిస్తున్నారు భార్య పాత్రతో.. ఒకడు కోరి గాయపడితే... మరొకడు తనకు తెలీకుండా కోరల్లో చిక్కుకున్న వాడు. బాగా బతకాలనే ఆరాటం, బతుకు కోసం పోరాటం.. ఏదైనా సరే, నిలబడితేనే జీవితం.

మనిషికి శ్రమలోని బాధ తెలియకుండా, తిరిగి ఒంటికి శక్తి, మనసుకి ఉల్లాసం అందివ్వడానికి కళలు ఉపకరిస్తాయి. అవే ఆటపాటలుగా వివిధ జనపదాల్లో వివిధ రూపాల్లో ప్రాణం పోసుకున్నాయి. అవి మనిషిని మనిషిగా నిలబెడతాయి. అలాంటి తాత్వికత దాచుకున్న ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి.. పలికిన కవితలాగా, గీసిన బొమ్మలాగా, చెక్కిన శిల్పం లాగా వాళ్ళకి ఉల్లాసాన్ని అందిస్తాయి. గాయాలకి ఔషధ లేపనం అవుతాయి. అడవితనాన్ని సుగంధంలా వెల్లడిస్తాయి.

అలాంటి పరిమళం పంచడానికే నిర్ణయించుకున్న భార్య పాత్ర, తారకు ఫోన్ చేసి ''... గాబరా పడకు వస్తున్నా'' నంటుంది.

కథలోని విషయ వస్తువు, భాష-మాండలికం, అలంకారం, కథన శైలి :

విషయవస్తువు పరంగా రెండు విషయాలు మనం గమనించవచ్చు.

ఆదివాసీలు అయిన భార్యాభర్తలు చదువుకున్న వాళ్ళు. భర్త ఉద్యోగరీత్యా మంచి సంపాదన, హోదా,

ఇల్లు, డబ్బు, ఇతరత్రా ఎన్నో విలాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇది ఆ గిరిజన దంపతుల జీవనాభి వృద్ధిలో ఒక కోణం. చదువు, ఉద్యోగం, కష్టపడ్డం, ప్రభుత్వ సహకారం, అందివచ్చిన అవకాశాలు ఇవి ఒక సౌకర్య వంతమైన జీవితాన్ని అందించాయి. అయితే నగరం మోజులో తన మూలాల్ని గుర్తు చేసుకోవడానికి ఇష్టపడ్డం లేదు భర్త.

అవసరానికి, సందర్భానికి తన గిరిజన సంఘం సాయం తీసుకుంటాడు, ఇల్లు కడతాడు, వనభోజనాలకి వెళతాడు... కానీ... తన ఉనికిని పూర్తిగా తనవారితో మమేకం చేసుకోడు. నగర సంస్కృతి చిన్నచూపు చూస్తుందేమోననే సంకోచం కావచ్చు. ఇప్పుడీ సంపాదన తెచ్చిన గౌరవం తగ్గిపోతుందనే భయం కావచ్చు.

మరో కోణం, నాగడి వైపు... అందరినీ కలుపుకుపోతూ, ఊరి సంబరాల్లో తుడుం కొడుతూ, కష్టాల్లో ఉన్నవారికి చేదోడుగా ఉంటూ వచ్చిన ఆదివాసీ నాగడు, బ్రతుకు తెరువు కోసం నగరం చేరినా, తన సహజ స్వభావాన్ని మర్చిపోడు. అన్యాయాన్ని ఎదిరిస్తాడు. పని పోగొట్టు కుంటాడు.

అంటే, ఆదివాసీ.. ఉద్యోగస్తుడూ, సంపాదనపరుడూ అయితే అతన్ని నగర సమాజం ఒకలా చూస్తుంది. తమలో కలుపుకుంటుంది, తమకు ఎదురు పలకనంత వరకూ. ఆ గౌరవం దూరం కాకూడదనే భర్త తన ఊరి వారికి దూరంగా ఉంటాడు. అడవితనాన్ని వదులుకోని నాగడు గాయాలపాలై చిక్కుల్లో పడతాడు.

ఈ రెండు వైరుధ్యాల్నీ కథా రచయిత చక్కగా చెప్పారు.

కథలోని భాష-మాండలికం పరిశీలిస్తే, కథంతా ఉత్తమ పురుషగానే ప్రస్తావించ బడినా కథనాత్మకంగా సాగింది. ఆదివాసీ జీవితాల్లోని విరుద్ధమయమైన మార్పుల్ని వివరించడం మీద ధ్యాస పెట్టిన కారణంగా, పెద్దగా సంభాషణలు లేవీ కథలో. ఇక మాండలిక సొబగు చూపటం కంటే విషయ వివరణకే ప్రాధాన్యత ఇచ్చారని చెప్పుకోవచ్చు.

అయితే ఆదివాసీ సంప్రదాయాల్ని, అలవాట్లనీ పరిచయం చేసిన సంస్కృతీ ప్రస్తావనల్లోని కొన్ని అంశాలు ఆ వాతావరణాన్ని పరిచయం చేస్తున్నాయి.. అవి.. కథనంలో ఇమిడిపోయి, అవసరం అయినప్పుడల్లా శ్రోతల ముందు ప్రత్యక్షమవుతూ వచ్చాయి. ప్రస్తుత కథని చెప్తూనే, ఒక్కో మార్పుతో పాటుగా, సంధార్భాన్ని బట్టి తమ ఆదివాసీ ఉత్సవాల్ని, మనస్తత్వాన్నీ, అక్కడి మనిషి తత్వాన్నీ కలగలిపి ముందువెనుకలుగా కథని నడిపారు.

కథా కాలం, కొన్ని మాండలిక పదాలు, ప్రకృతి సౌందర్యాలు :

స్మార్ట్ ఫోన్ - ప్రస్తావన, ఇది నవీన కాలపు కథే అని తెలియచేస్తోంది

ఫ్రిజ్, ఎయిర్ కండీషన్, మనీ కార్డ్, సాయంకాలం పార్టీలు - విలాస జీవితాన్ని ఏర్పాటు చేసుకున్న ఆదివాసీ భర్త అందులోనే బ్రతకాలని నిర్ణయించుకోవడం

తుంబ = పొట్టబీ గుగ్గిలం పొగ = సాంబ్రాణి పొగ; ఎజ్జోడు = గ్రామదేవతకు పూజలు నిర్వహించేవాడు; కొత్తల సంబరం = కొత్త (ధాన్యం) పంట కొయ్యగానే చేసే ఉత్సవం; పిన్ల కర్ర = పిల్లనగ్రోవి; తుడుం = ఆదివాసీల చర్మ వాద్యం ఇంట్లో ఎయిర్ కండీషనర్, చలి... కొనుక్కున్న చలి... డబ్బులు చెల్లిస్తే గానీ రాని చలి. ఇదంతా డబ్బు ఖర్చే కదా. విలాసమే కదా.

మరి, ఊళ్ళో అయితేనో... చలంటే పండగ, కందులు గింజకట్టాయనడానికి సూచన, అంటే కాయ తెంపాలన్న మాట. కొత్తల పండగ చేయాలన్న మాట. తుడుం దెబ్బ మోగాల్సిందే ఇక. థింసా నృత్యంతో అడవి పులకరించి పోవాలి.

మారే ఋతువు, కొత్త పంట ఇల్లు చేరడానికి సిద్ధమనే సూచన. ఆ చేరే పంటని సంబరంగా తెచ్చుకోవాలనే

ఆనందం. ఆ ఆనందాన్ని, ఈ పంటని చేతికిచ్చిన దేవతకి, మొక్కుగా చెప్పుకోవడం, గొడ్డలమ్మకి చీర సారె పెట్టడం, ప్రకృతి పట్ల ఆదివాసీలకు ఉండే కృతజ్ఞత.

ఊరంతా కొండ పూల పరిమళం. పోడు కాల్చిన వాసనతో కొండమీది అడవి కొత్త పంటని కలగంటూ వుంటుంది - భావుకత, కవితాత్మ, జీవన సరళి ఇవన్నీ ఇమిడిఉన్న వాక్యం ఇది. ఇది కథనంలోని అలంకారం.

ఆకు రాలు కాలం తర్వాత శిశిరం తెచ్చిన అందం కనిపిస్తోంది.

గింజ కట్టిన కంది పంట కోసారు. మరి తర్వాత, ఇంకో పంట వెయ్యాలి కదా. పోడు కాల్చిన తర్వాత, కొత్త పంటకి సిద్ధం చేస్తున్నారని చెప్పడానికి %--% 'ఆ వాసనకి కొండ మీది అడవి కొత్త పంటని కలగనటం' ఎంత చక్కని అభివ్యక్తో, మల్లిపురం జగదీశ్ ఎంత భావుకత కలిగిన కవో తెలుస్తోంది.

కొత్తల రోజు దుర్లకి బయలుదేరడంొ కంది కొత్తల పండుగలో.. పూజలందుకున్న గొడ్డలమ్మను చుట్టు పక్కల ఊర్లకు ఊరేగింపుగా తీసుకుపోవడమే 'దుర్ల'

జాకరి = గ్రామదేవత ఉండే చోటు

ఇంకో అందం...థింసా నృత్యం :

థింసా నృత్యం చేస్తుంటే... కొంటె గుంటలు ఒళ్ళు ఒళ్ళూ తగులుకునేట్టు... చెమటతో చలి పారిపోయేట్టు... ఒళ్ళంతా పండుగ రగులుకునేట్టు ఆడాలి - అందుకోసం ఎలాగైనా ఊరెళ్ళాలి - భార్య పాత్ర చెప్తుందీ విశేషాలు. మార్మికత లేని స్వభావ సిద్ధమైన బోళాతనంతో యువతీ యువకుల సరదాల అల్లరి ఇది, తనువు-మనసు మరిచి చేసే ఆనంద హేల ఇది అని చెప్పుకోవచ్చు.

ఇంతటి అందమైన 'అడవితనం' మాత్రమే మనిషిలో నిలవాలి అని కోరుకుంటున్న ఈ కథలో, సహజ పరిమళం కోల్పోతున్న ఆదివాసీ జన జీవితాన్ని, అభివృద్ధి పేరిట రూపొందుతున్న పథకాలు పూర్తిగా సఫలం కాకపోవడాన్నీ, విద్య-వైద్యం సమకూరడంలోని భౌతికమైన ఇబ్బందుల్నీ, వారి ప్రాంతాలకు సరైన రహదారులు లేకపోవడాన్నీ, నాగరీకుల్ని నమ్మలేని గిరిజన సమూహాల దైన్యాన్నీ - ఇవన్నీ కొంత ప్రత్యక్షంగా, మరికొంత పరోక్షంగా ప్రస్తావించారు కవి, కథకులు, ఉపాధ్యాయుడు అయిన మల్లిపురం జగదీశ్.

''కవి సామాన్యంగా తనకు తెలిసిన జీవితాన్నే చిత్రించినప్పుడు అది సజీవమైన పాత్ర పోషణ అవుతుంది. పాత్రల సుఖదుఃఖాలను తానుగా అనుభవించాలి. పాత్ర పోషణ కథకి, రసానికి, సన్నివేశానికి సంబంధించిన సమన్వయానికి తోడ్పడుతుంది'' అంటారు విమర్శకులు.

అలాంటి దగ్గరితనం కథకులు మల్లిపురం జగదీశ్‌లో ఉండబట్టే మనిషి లోలోపలి అడవితనం ఎంత పచ్చిగా, ఎంత పచ్చగా ఉండాలో అందరికీ తెలిసేలా చెప్పారని పిస్తోంది.

ఇతివృత్తం - రేడియో మాధ్యమం :

దశాబ్దాలుగా మార్పుకు గురౌతున్నా, నగరవాతావరణంలో ఇప్పటికీ ఇమిడిపోలేని స్థితిలో ఆదివాసీలు ఉన్నారంటే అర్థం, వారి సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహార విహారాలు తక్కిన సమాజం కంటే భిన్నమైనవనీ, వైవిధ్యభరితమైనవనీ అర్థం.

సహజసిద్ధమైన జీవనశైలులు కలిగిన ఆదివాసీ జీవితాలు ఆక్రమణకు గురౌతున్నప్పుడు నలిగిపోతున్న వారి బతుకుల్ని సమాజం ముందు ఉంచే చొరవ సాహిత్యం తీసుకుంటుంది. చౌకైన ప్రజాసేవా ప్రసార మాధ్యమం అయిన రేడియోలో ఈ కథ ప్రసారం కావడం ఎంతో సముచితం.

ముక్తాయింపు :

మానవ హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలు చేసే కృషి అసమానం. వీరెంతగా పోరాడుతూ ఉన్నా కూడా ఆదివాసీలకు పూర్తి భద్రత ఇంకా కలగవలసి ఉన్నదన్నది జగమెరిగిన సత్యం. 'అడవితనం' మనిషి సహజ గుణం, దాన్ని నిలుపుకోవడం మానవత్వం

అని మిగతా ప్రజలు కూడా తెలుసుకోవాలి. సాటి మనిషి హక్కుల్ని హరించి వారి సమాధుల మీద భవంతులు కట్టుకోవడం ఎంత దారుణం. ఈ ప్రయత్నంలో బలవంతంగా అయినా తమ మూలాల్ని పరాయీకరణ చెందించి ఆ మత్తులో బతికేసే కొందరు, సహజత్వాన్ని వదులుకోలేక నలిగి మలిగిపోయే కొందరు - ఆ అడవితనమే మానవత్వం అని, మనిషి అసలు తత్వం అని తెలునుకోకుండానే మన జీవితాలు గడిచి పోతున్నాయి. వాటిని పట్టి ఉంచలేకపోయినా గుర్తు చేస్తున్నారు రచయిత ఈ రేడియో శ్రవ్య కథలో.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

స్వాతంత్ర్యానంతర తెలుగు నవల – వ్యవసాయ జీవనం

– **తుళ్ళూరు రవి,** పరిశోధక విద్యార్థి, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన మొదలైన తర్వాత భారతీయ సామాజిక జీవన విధాన0లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రయాణ సౌకర్యాలు పెరగడం, అచ్చుయంత్రాలు, వార్తాపత్రికలు, ఆంగ్ల పాఠశాలలు పుట్టుకురావడంతో ప్రజలలో చైతన్యం ఏర్పడింది. అందరికీ ఒకేరకమైన చదువు, ప్రజాస్వామ్య వ్యవస్థ, పేదరిక నిర్మూలనకై తీసుకున్న ప్రభుత్వ చర్యలు, పాలనా సంబంధ అవగాహన పెంపొందటం వీటి వల్ల ప్రజల్లో వివేచనా గుణం పెరిగింది.

సాహిత్య రంగంలో ఆంగ్లసాహిత్య ప్రభావం వల్ల భారతీయ సాహిత్యంలోను, అలాగే తెలుగు సాహిత్యం లోను మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వచన సాహిత్య పక్రియలు అభివృద్ధి చెందాయి. వస్తు స్వీకరణలోను, ప్రక్రియా నిర్ణయంలోనూ, భాషను వినియోగించు తీరులోనూ, రచనా శైలిలోనూ వైవిధ్యం కనపడుతుంది.

సమాజంలో భిన్నమైన మార్పులు చోటు చేసు కున్నాయి. ఇలా అభివృద్ధి చె0దిన వచన సాహిత్య ప్రక్రియలలో నవల నేడు ప్రజల ఆధరాభిమానాలను ఎక్కువుగా పొందుతున్న ప్రక్రియ. తెలుగు వచన సాహిత్యానికి వ్యాప్తిని కలిగించిన తొలితరం ప్రక్రియల్లో నవల ఒకటి.

నవల వస్తు పరంగా వ్యాపారం, కుటుంబం, మధ్య తరగతి, మద్యపానం, వివాహ వ్యవస్థ, వ్యభిచారం, వరకట్నం, స్త్రీ సమస్యలు, వ్యవసాయం అనేక రకాల వస్తువులు తెలుగు సాహిత్యంలో నవల రచనల్లో కన్పిస్తున్నాయి.

''స్వాతంత్ర్యానంత తెలుగు నవల వ్యవసాయ జీవనం'' పత్ర సమర్పనలో ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని నాలుగు నవలను తీసుకోవడం చేశాను.

1. కళింగాంధ్ర - దగాపడిన తమ్ముడు (బలివాడ కాంతరావు) 1961
2. కోస్తాంధ్ర - మట్టిమనుషులు (వాసిరెడ్డి సీతాదేవి) 1971-72
3. రాయలసీమ -మూగవాని పిల్లనగ్రోవి (కేశవరెడ్డి) 1995
4. తెలంగాణ - రేగడి విత్తులు (చంద్రలత) 1997

దగాపడిన తమ్ముడు : 1961

రచయిత సృష్టిస్తే సరిపోదు. దానికి ప్రాణం పోయ గలిగి ఉండాలి. ముఖ్యంగా నవల రాయడం ఒక తపస్సులాంటిది... ప్రతి నవలకూ పూర్వరంగం వుంటుంది. అది రచయితకే తెలుసునంటారు. బలివాడ కాంతారావు.

శ్రీకాకుళం జిల్లా మడపామ్ అనే ఊళ్ళో3-7-1927లో కాంతారావు జన్మించారు. బీదరికం వల్ల కాలేజీ చదువులు చదవలేకపోయారు. నేవీలో చిన్న ఉద్యోగంలో చేరి క్రమంగా ఉన్నతోద్యోగాలు చేసి నేవల్ ఆర్మమెంట్ సప్లై ఆఫీసర్‌గా రిటైర్ అయ్యారు. స్వయం కృషితో సాహిత్యం లోని ఉత్తమ రచనలను అధ్యయనం చేశారు.

1947లో ఆయన శారద, గోడమీది బొమ్మ దగాపడిన తమ్ముడు, సంపంగి మొదలైన నవలలు రాశారు.

దగాపడిన తమ్ముడులో పల్లెటూరి, పట్నం జీవనం, రెండూ ఉన్నాయి. జపాన్లో హిరోషిమా నగరం మీద అమెరికా ఆటంబాంబు వేసిన కాలం - ఇందులో కథాకాలం. వంశధార నదీతీరంలోని నవిరి గ్రామం కథాస్థలం.

నవిరి పాడిపంటలున్న భూమి. కవ్వమాడని ఇల్లు, కదురు తిరగని కొంపాలేదు. నీలమ్మ తల్లి ఆ గ్రామదేవత.

బ్రహ్మచారి పుల్లయ్య బలిష్ఠుడు. పెద్దింటి వెలమవారు

పిల్లనిస్తామన్నా కాదని పేదింటి పిల్ల నీలిని కోరి పెళ్ళి చేసుకున్నాడు. వరకట్నం వదులుకోవటమే గాక ఉభయ ఖర్చులు పెట్టుకొని, తల్లిదండ్రులు లేని నీలిని పెంచిన ఆమె ముత్తవ్వ సంరక్షణా బాధ్యత గూడ తీసుకున్నాడు. పుల్లయ్యకు పెద్దదిక్కు ఆదెమ్మప్ప నిరుత్సాహ పరచినా వినలేదు. "అప్పా ఉన్నప్పుడు రెండు ఎలిపోయేటప్పుడు రెండు మనిషి యెంట ఉంటాయంట! ఆ అపకీర్తి దానితోనే పడతానులే" అని వేదాంతం చెప్పాడు.

ఊళ్లో ధాన్యం ప్రాక్యూర్మెంట్ మొదలైంది. తాను పండించిన పంట బుగతకు కొలవగా ఏడాది పాడుగునా తినటానికి తమకే చాలదని, ధాన్యం కొలవటానికి కుదరదని పుల్లయ్య మొండికేశాడు. అడ్డం వచ్చినందుకు కోపించి అధికార్లు పుల్లయ్యకు బేడీలు వేసి జైలుకు తరలించారు. మేజిస్ట్రేటు నూరురూపాయలు జరిమానా, చెల్లించకపోతే రెండు నెలల ఖైదు విధించాడు.

కరువు హెూరుమంటోంది. ప్లీడరుగారు పాలం అమ్మి కోవటంతో పుల్లయ్య మరిన్ని కష్టాలకు లోనయ్యాడు. పూటగడవక పల్లెలో ఉండలేక పుల్లయ్య నీలితో కొడుకు మల్లన్నతో పట్నం చేరుకున్నాడు.

పుల్లయ్యకు వచ్చిన కష్టానికి బాధపడిన వెంకన్న దేవుడుకూడ తనలాగ గుడ్డో డైపోనాడంటాడు. పట్నంలో కూడ అన్నిటికీ కరువే. పనిదొరక్క పుల్లయ్య నానా అగచాట్లు పడ్డాడు. దిక్కుతోచని పరిస్థితిలో దొంగతనాలకు కూడ పాల్పడ్డాడు. పోలీసులకి దొరికిపోయి చిత్ర హింసల పాలయ్యాడు. భర్త జైలుకు పోగా కొడుకు ఆకలి తీర్చటం కోసం అడుక్కోవటానికి సిద్ధపడింది.

ఇదేమిటీ ప్రపంచం! పల్లె అయినా పట్నమైనా కష్టం చేసినా కష్ట జీవులు కడుపునింపుకునే అవకాశమే లేదన్నారు. "దగాపడిన తమ్ముడు"లో బలివాడ కాంతా రావు. వేపాకు నమిలిన అనుభూతినే మిగిల్చారు.

మట్టిమనిషి 1971- 72 :

నా రచనకు నా చుట్టూ ఉన్న వాతావరణం, సమస్యలు, సంప్రదాయాలే స్ఫూర్తి అని వాసిరెడ్డి సీతాదేవి తెలిపారు. (వార్త దినపత్రిక -5 ఆగస్టు 1997). ఆమె గుంటూరు జిల్లా చేబ్రోలులో ఒక సాంప్రదాయిక రైతు కుటుంబంలో జన్మించారు. ఆ కుటుంబాలలో ఆడపిల్లల్ని చదివించే అలవాటు లేదు. చదువు మీద ఇష్టంతో ఆమె తమ గ్రామంలో ఒక హిందీ పండితుని దగ్గర హిందీ నేర్చుకున్నది. "విశారద" పరీక్ష రాయటానికి ఆమె మద్రాసు వెళ్ళవలసి వచ్చింది. మద్రాసు వెళ్ళి పరీక్షలు రాయటానికి పెద్దల్ని ఒప్పించటానికి ఆమె ప్రయత్నం అప్పట్లో అదొక తిరుగుబాటు. తరువాత స్వయంకృషితో ఆమె ఎం.ఏ పరీక్ష పాసయ్యారు.

అడవిమల్లె, మట్టిమనిషి ఆమెకు బాగా పేరు తెచ్చిపెట్టిన నవల. అనేక నవలలు రచించారు. వీటిలో మట్టి మనిషి మంచి పేరు తెచ్చిన నవల. ఈ నవల్లో కథానాయకుడు సాంబయ్య. మట్టిలో పుట్టి మట్టిలో పెరిగాడు. నేలను నమ్ముకున్న సాంబయ్యకు కూడూ గుడ్డా నీడా అన్నీ పాలమే.

సాంబయ్య తండ్రి వెంకయ్య కట్టుబట్టలతో పొట్ట చేతబట్టుకొని ఆఊరికి బతుకు తెరువు కోసం వచ్చాడు. మోతుబరి రైతు వీరభద్రయ్య అతన్ని పాలేరుగా పెట్టుకున్నాడు. కొన్నేళ్ళ తర్వాత సాంబయ్య పెళ్ళి చేసుకొని పాలేరు పని మానేశాడు.

పెళ్ళి చేసుకొని రెండెకరాల పాలం మాక్తాకు తీసుకొని భార్యతో కలిసి రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. తరువాత కౌలుపాలాల్ని పెంచుకుంటూ పన్నెండెకరాలు మక్తాకు చెయ్యసాగాడు. ప్రతిఏడూ పుట్టి పుట్టిన్నర ధాన్యం వెనకేసి పది పన్నెండేళ్లలో రెండెకరాలు పాలం కొనుక్కోకలిగాడు. ఒక్కగానొక్క కొడుకు సాంబయ్యకు చదువు చెప్పించకుండ పాలం పనుల్లో తనకు తోడు చేసుకున్నాడు.

వెంకటపతి చదువుకోనని మొరాయిస్తే సాంబయ్య బలవంతం చెయ్యలేదు. రా! నాగలి పట్టు అని పదేళ్ల కొడుకుచేత నాగలి పట్టించాడు సాంబయ్య. కాలవ వచ్చి సాంబయ్య బీడు భూమి సుక్షేత్రమైంది. వెంకటపతి ఆస్తి

చూసి పిల్లనిస్తామని ఇరుగుపొరుగు ఊళ్ల మోతుబరులు ముందుకు వచ్చారు.

వరూధినిని వెంకటపతికి ఇచ్చి పెళ్ళిచేస్తే బల రామయ్య మేడ, పొలమూ ఇతరులకు పోకుండ బల రామయ్యకే దక్కుతాయని కూతురు ఉన్న ఊళ్ళోనే ఉంటుందని బలరామయ్యకు నచ్చజెప్పి పెళ్ళికి ఒప్పిం చాడు. ముప్పైవేలు కట్నం ఇస్తేగాని వీల్లేదని సాంబయ్య పేచీ పెట్టాడు. విధిలేక బలరామయ్య ఒప్పుకున్నాడు. చుట్టుపక్కల పదిఊళ్ల దాకా చెప్పుకొనేటట్లుగా పెళ్ళి ఘనంగా జరిపించాడు సాంబయ్య.

వరూధిని గర్భవతి. డాక్టర్ కి చూపించుకునే నెపంతో భర్తను ఒప్పించి పట్నంలో కాపురం పెట్టించింది. పొలం పనులు చూసుకోవటానికి సాంబయ్యకు కొడుకు సాయం కరవైంది. పట్నంలో ఖర్చులకు వెంకటపతి దగ్గర ఉన్న డబ్బంతా వాడేశాడు.

ఊళ్ళో పొలం అమ్మించి భర్తతో పట్నంలో స్థలం కొనిపించడం. రఘునాథబాబు తానొక భాగస్థునిగా చేరి ఆ సినిమా హాలు కట్టించి దానికి "వరూధినీ పిక్చర్ ప్యాలెస్" అని పేరు పెట్టాడు.

వెంకటపతికి తాగుడు అలవాటు చేశారు వరూధిని, రామనాథబాబు. క్రమంగా వెంకటపతి తాగుడికి బానిస అయ్యాడు. వెంకటపతిని తప్పతాగించి, సాంబయ్యను బంధించి ఆస్తి అంతా వరూధిని కాజేసింది. ఇందుకు ఆమె ప్రియుడు రామనాథబాబు తోడ్పడ్డాడు.

వరూధిని తన కొడుకు రవిని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చేర్పించింది. రామనాథబాబుకు వరూధినిపై మోజు తగ్గి మరొక ప్రియురాలికి చేరువ అయ్యాడు. ఈ సంగతి తెలిసి వరూధిని తల్లకిందులైంది. తాగుడు అలవాటు చేసుకొన్నది. సర్వమూ కోల్పోయిన వరూధిని అవమాన భారంతో ఆత్మహత్య చేసుకున్నది.

రవి నెమ్మదిగా పరిస్థితులను అర్థం చేసుకున్నాడు. సాంబయ్య మనవణ్ణి అక్కున చేర్చుకున్నాడు. అతనిలో జీవితేచ్ఛ చిగురించింది. మనవడికోసం కష్టపడి బత కాలనుకున్నారు. బంజరు భూమిని మనవడితో కలిసి సాగుచెయ్యటానికి సిద్ధమయ్యాడు.

తాత మనవడు సాగుచేసి పంట పండించిన భూమికి పట్టాదారునంటూ మరొకరు ఆ భూమిని స్వాధీనం చేసుకోవటానికి సిద్ధమయ్యారు. అన్యాయాన్ని సహించలేని సాంబయ్య ఈ నేలనాది - ఈ పంటనాది - ఈ భూమి... అంటూ నేలకు ఒరిగాడు.

పల్లెటూరి జీవితాన్ని ముఖ్యంగా పొలం పనులను, రైతుల కష్ట సుఖాలను తెలిపిన మరొక తెలుగు రచయిత్రి - సీతాదేవి అని చెప్పవచ్చు.

"మట్టిమనిషి" నవల మొదటి పేజీలోనే "కూలీలంతా తలగుడ్డలు బిగించి కుప్పచుట్టూ కమ్మారు. సాంబయ్య పైపంచ నడుంచుట్టూ కట్టుకుని వరికుప్ప చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేసి కుప్పమీదకు ఎగబాకి నడికొప్పు పగల దీశాడు"- అనే దృశ్యం రచయిత్రి ప్రతిభకు చక్కని నిదర్శనం. పొలంలో పని చేసేవాళ్ళు ఏం తినేదీ, ఎలా తినేదీ ఆమెకు బాగా తెలుసు. పొలానికి వేసే ఎరువులు, పంటకు సోకే తెగుళ్ళూ, పంటను కంటికి రెప్పలా కాపాడుకునే రైతు తత్వమూ రచయిత్రికి కరతలామలకం. "నిండు వడ్ల బస్తా అవలీలగా ఎత్తుకొని బండి మీదకు విసిరేసే" రైతులకాయకష్టం మీద ఆరుగాలమూ పొలం బాగుకోసం తపనపడే రైతు జీవితం పట్ల రచయిత్రికి గాఢమైన అభిమానం ఉన్నది.

మూగవాని పిల్లనగ్రోవి : 1995

రైతుకూ భూమికీవున్న గాఢమైన అనుబంధాన్ని డా. కేశవరెడ్డి "మూగవాని పిల్లనగ్రోవి" నవలలో చిత్రించారు. 1960 ప్రాంతపు రాయలసీమ (చిత్తూరు జిల్లా) రైతుల దయనీయమైన జీవితం ఇందులో ఉన్నది. భూమికీ రైతుకీ ఉన్న సంబంధం ఆధ్యాత్మికమైనదిగా వర్ణించటం ఇందులో మరొక విశేషం. ఒక స్థలపురాణాన్ని వాస్తవజీవిత గాథగా తెలిపారు. బక్కిరెడ్డి అనే రైతు భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తూ, ఆభూమిని అప్పుతీర్చలేక పోగొట్టుకొని,

పిచ్చివాడై ఆ భూమిలోనే ప్రాణాలు వదిలిన కరుణరస భరితమైన గాథ ఇది.

ఊరి పేరు ఒంటిల్లు. దాదాపు ఐదువందల గడపలున్న గ్రామం. దారి పక్కన ఊరి మొగదల ఒక పెద్ద గుండు కన్పిస్తుంది. ఆ గుండుమీద రామాయణ కాలంలో ఆంజనేయస్వామి సంజీవి కొండను ఎత్తుకొని వచ్చేటప్పుడు ఈ గుండు మీద కాలిబొటన వేలు ఊనుకొని గడియసేపు సేదదీరాడని ఆఊరి ప్రజల విశ్వాసం. ఊరికి ఉత్తరాన సినమ్మగుడి. గ్రామం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి సినమ్మ. అక్కడ ప్రతి శుక్రవారం పూజలు జరుగుతాయి. సంవత్సరాని కొకసారి అక్కడ జాతర జరుగుతుంది. ఊరికి అరకిలోమీటరు దూరాన రోడ్డు పక్కన ఒక చిట్టడవి కన్పిస్తుంది. దాన్ని బక్కిరెడ్డికోన అంటారు.

ఆ కోనకు ఒక కథ వుంది. "ఓబుకాలాన అంటే ముప్పై ఏండ్ల కింద ఈ ఊర్లో బక్కిరెడ్డి అనే కాపాయన ఉండె. మారాజును సల్లటిపూట దీపం పెట్టి తల్చుకోవాలి. ఒకరి కష్టం తిన్నోడు గాదు. ఒకర్ని కష్టపెట్టినోడుగాదు. నేలను నమ్ముకుని రెక్కల కష్టం జేసి బతుకుతా ఉండినాడు. మంచోల్లకే గదా కష్టాలొచ్చేది. ఊతకర్ర చేతికొచ్చే టయానికి సెనేసుడు నెత్తిన కూర్చున్నాడు. గొంతుదాక అప్పులపాలైపోయినాడు. నేలయాలాని కొచ్చింది". జప్తులో బక్కిరెడ్డి కయ్యలు అమ్ముడై పోయాయి. తరతరాలుగా బక్కిరెడ్డి కుటంబానికి వ్యవసాయమే జీవనాధారం.

బక్కిరెడ్డి తన తండ్రికి భూమితోవున్న అనుబంధాన్ని చెబుతూ "అమ్మటంలో కొనటంలో చేతులు మారే వస్తువుగా భూమిని మా నాయన ఎన్నడూ చూడలేదు. అతడు పద్నాలుగు ఎకరాల బాటకాడ కయ్యలను తన సంతానం లాగ, మిత్రునిలాగ, బంధువులాగ, భార్యలాగ, ఇరుగు పొరుగులాగ భావించాడు. కయ్యలకు భౌతిక రూపమే గాక ప్రాణం, మనస్సు, ఇంకా ఆధ్యాత్మిక చింతన కూడా ఉంటాయని అతడు భావించాడు". అతడు చనిపోయేటప్పుడు అతని మనస్సులో బాటకాడ కయ్యలకు సంబంధించిన ఆలోచన తప్ప మరొక ఆలోచన లేదు. చనిపోయే ముందు కయ్యలు మొక్క బోకుండా చూడాలని కొడుకు చేత వాగ్దానం చేయించు కున్నాడు.

బక్కిరెడ్డి తనకు తండ్రి అప్పగించిన 14 ఎకరాల భూమిని కాపాడుకోలేక పోయాడు. పొలం అమ్ముడై పోయాక బక్కిరెడ్డి అమ్మకం దారుగా పత్రాలమీద సంతకం చేశాడు. పొలం అమ్మకం తర్వాత బక్కిరెడ్డి ఇంటి దారి పట్టాడు.

బక్కిరెడ్డి చనిపోయి ఆరునెలలయింది. అప్పటి నుండి ఆ పొలం సాగులో లేదు. కసువు మొలిచి మొకాలెత్తు పెరిగి ఉంది. అది చూచి ఆవుల్ని ఆ కయ్యలకు తోలుకుపొమ్మన్నాడు మణియం.

కయ్యలో దిగిన ఆవులు కడుపునిండా కసువుమేశాయి. మూగవాడు చెట్టుమానుకు వీపు ఆనించి పిల్లనగ్రోవి వాయించసాగాడు. ఒక తల్లి అనుభవించిన పుత్రశోకాన్ని వెల్లడించే పాటను ఒప్పారివాళ్ళు పాడుతున్నప్పుడు మూగవాడు విన్నాడు. ఇప్పుడాపాటను పిల్లనగ్రోవిపై పలికిస్తున్నాడు.

ఆవుల మెడలోని గంటల చప్పుడు విని మూగవాడు వాటి చెంతకు చేరాడు. ఒక్కక్క ఆవు ముందర ఒక్కొక్క చావు దూడ పడివున్నది. మణియంకి యీసంగతి తెలిసి దిగ్భ్రాంతి చెందాడు. పశువైద్యుణ్ణి పిలిపించాడు. అతను ఆవులకు విషప్రయోగం జరిగిందేమోనని అనుమానిం చాడు. పదినంవత్సరాల క్రితం మణియం కుక్క చనిపోయింది. దాని చావుకు విషప్రయోగమే కారణమని అనుమానించారు. ఎంత ప్రయత్నించినా దూడలకు విషప్రయోగం చేసిందెవరో తెలియలేదు.

బక్కిరెడ్డి పొలంలో గడ్డి తింటే గర్భస్రావాలు జరుగు తాయన్నమాట బాగా ప్రచారంలోకి వచ్చింది. బక్కరెడ్డి కయ్యల చుట్టూ మనిషి ఎత్తువుండే బండలు వందలకొద్ది నాటించాడు. పద్నాలుగెకరాల భూమి పైకప్పులేని సమాధివలె కనపడసాగింది. ఆ పొలం చిట్టడివిగా

మారింది. దానికి బక్కిరెడ్డికాన అనే పేరు స్థిరపడింది. "తెలుగు సాహిత్యంలో భూమికి రైతుకు ఉండే గాఢమైన సంబంధాన్ని కేశవరెడ్డిగారంత శక్తిమంతంగా మరెవరూ చెప్పలేదు. ఈనవలలో బక్కిరెడ్డి విషాదం వ్యవసాయ విషాదం, రాయలసీమ విషాదం, రాయలసీమలో వ్యవసాయ విషాదం" (శ్రీ వల్లంపాటి వెంకట సుబ్బయ్య).

రేగడివిత్తులు: 1997: చంద్రలత

రైతులకు పొలంతోవున్న గాఢమైన అనుబంధాన్ని తెల్పిన నవల చంద్రలత రేగడి విత్తులు. రైతులు నల్లరేగడి భూమిలో విత్తనాలను వెలికితీసి దేశ సౌభాగ్యానికి తోడ్పడటాన్ని వివరించిన రచన ఇది.

తెలంగాణ రైతాంగ పోరాటం (1946-51) తర్వాత దొరల దౌర్జన్యాలు అంతరించినా కొందరు దొరల్లో దర్పం ఇంకా తగ్గలేదు. పొలం కొనటానికి వచ్చిన రామనాథానికి కూర్చోవటానికి కుర్చీ కూడ చూపలేదు. నేలమీదే కూర్చోవలసి వచ్చింది. ఎకరం రూ. 500 కూడ చెయ్యని పొలాన్ని ఎకరం 1000 లు చెప్పాడు. ఆ ధరకు కొనటానికి రామనాథం వెంటనే ఒప్పుకున్నాడు. తన ఊరు వెళ్ళి డబ్బు తేవటానికి 15 రోజులు గడువు అడిగాడు.

పొలం అమ్మి డబ్బు తేవటానికి సొంతఊరు వెళ్ళాడు. వాళ్ళ ఊళ్ళో ఎకరం పదివేలున్నది. వాళ్ళది ఉమ్మడి కుటుంబం. ఉద్యోగం మానుకొని మహబూబ్ నగర్‌లో వ్యవసాయం చేస్తానని రామనాథం చెప్పగానే ఇంట్లో వాళ్లు హడలిపోయారు. పొలం బేరం పెట్టటానికి అతని అన్న రత్తయ్య సుతరామూ ఒప్పుకోలేదు. పుట్టిన గడ్డ పుట్టినగడ్డే పరాయిగడ్డ పరాయిగడ్డేనన్నాడు. అయినా రామనాథం తన నిర్ణయం చెప్పేశాడు. దొర దగ్గర రామనాథం పొలం కొన్నాడు. పొలానికి దగ్గర్లోనే ఒక పూరింటిలో కాపురం పెట్టాడు. సవారి అనే ఒక పనివాణ్ణి పొలం పనులకు కుదుర్చుకున్నాడు. ఆశ్రమం, హైస్కూలు, లైబ్రరీ, పాలకేంద్రం, పోస్టాఫీసులాంటి అన్నీ ఉన్న ఊరు వదిలి బాబాయి, పిన్ని యీ పొలాల మధ్య పూరింట్లో ఉండటాన్ని చూసి శివుడు ఆశ్చర్యపడ్డాడు. తమ్ముడు ఒంటరిగా కష్టపడలేడని రత్తయ్య తన కొడుకును తమ్ముడి దగ్గరకు పంపించాడు.

సావిత్రి తాను పండించిన కూరగాయల్ని సంతలో అమ్మించింది. అన్నిటికీ జమాఖర్చులు రాయటం రామనాథానికి అలవాటు, పొలం దున్నటంలో శివుడు రామనాథానికి బాగా తోడ్పడ్డాడు. రామనాథం పంతులు గారి పొలం కౌలుకు తీసుకున్నాడు. ఇంతలో వాళ్ళ పొలానికి దగ్గరగా పంటకాలువ వచ్చింది.

1969వ సంవత్సరం. కొందరు నాయకులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం సాగించారు. రామనాథం కుటుంబం మీద పంట పొలాలమీద దాడి చేయబూనిన ఉద్యమకారుల్ని రామనాథం కుటుంబాన్ని గాఢంగా అభిమానించే రైతులు తిప్పికొట్టారు.

శివుడి బావమరదులు, రత్తయ్య పెద్దల్లుడు కూడ నడిగడ్డకు చేరుకొని వ్యవసాయం చేయసాగారు. ఇంకా కొందరు బంధువులు చేరటంతో అదొక చిన్నపల్లె అయింది.

రామనాథం కర్నాటక రాష్ట్రం వెళ్ళి అక్కడి వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసి వచ్చాడు. సంకరజాతి విత్తనాలు తీసుకువచ్చి నాలుగెకరాలలో ప్రయోగాత్మకంగా, వాటిని సాగుచేశాడు. ఆ యేడు ఊరి వారందరూ సంక్రాంతి పండుగ జరుపుకున్నారు.

పత్తి విత్తనాలను క్రాసింగ్ చేసి సంకరజాతి విత్తనాలను ఉత్పత్తి చేయటానికి రామనాథం పూనుకున్నాడు. ఆ ప్రయోగం ఫలించింది. రామనాథం సంపన్నుడయ్యాడు. "నా ఈ నడిగడ్డ నల్లరేగడిలో తెల్ల బంగారమవుతుంది... ఇవి నా రేగడి విత్తులు" అని సంబరపడ్డాడు రామనాథం.

రామనాథం ముసలివాడయ్యాడు. అతనిలో వ్యవసాయం చెయ్యాలన్న తపన ఏమాత్రం తగ్గలేదు. "రేగడి ఉన్నంత వరకూ మబ్బు ఉరిమినంత వరకూ సూర్యుడు ఉదయించినంత వరకూ విత్తులు మొలకెత్తుతూనే ఉంటాయి" అనేది రామనాథం విశ్వాసం. "తెలుగు నవలలకు భవిష్యత్తు ఉండబోతుందనీ, ఈతరం నవలా

రచయితల మీద మనం సాహిత్య విశ్వాసం పెట్టుకోవచ్చునని'' రేగడివిత్తులు నిరూపించిందని శ్రీకేతు విశ్వనాథ రెడ్డి అన్నారు. ఈ నవలల్లో రైతు జీవిన విధానం కంటికి కట్టినట్లు రచయితలు తీర్చిదిద్దారు.

ఆధార గ్రంథాలు :

1. కాంతరావు, బలివాడ.2001. దగాపడిన తమ్ముడు. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
2. కేశవరెడ్డి, పెనుమూరు.2008. మూగవాని పిల్లనగ్రోవి. హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్.
3. చంద్రలత. 2002. రేగడివిత్తులు. హైదరాబాదు: ప్రవాసాంధ్ర పబ్లికేషన్.
4. రాజేశ్వరి, తుర్లపాటి.1991. స్వాతంత్ర్యానంతర తెలుగు నవల. విజయవాడ: క్వాలిటీ పబ్లిషర్స్.
5. వెంకటసుబ్బయ్య, వల్ల0పాటి. 1994. నవలా శిల్పం. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
6. సీతాదేవి, వాసిరెడ్డి.2000. మట్టిమనిషి. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(3), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మధ్యయుగపు సంఘసంస్కర్త - బసవేశ్వరుడు

- ప్రొఫెసర్ జొడిముసలయ్య, రాజనీతి శాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

భారతీయ సమాజం ప్రగతిశీల సమసమాజ లక్షణాలని అలవర్చుకోవడానికి భారత చరిత్రలో బుద్ధుడు, బసవేశ్వరుడు, జ్యోతిబాపూలే, నారాయణ గురు, మరియు డా. బీఆర్ అంబేద్కర్ వంటి గొప్ప సామాజిక సంస్కర్తల భావజాలం ఎంతో ఉపకరించింది. భారత దేశంలో తొలి నుంచి సామాజిక మరియు సాంస్కృతిక ఆచారాల నెపంతో వర్గ బేధ, వర్ణ బేధ, లింగబేధాలు మొదలైన బేధ సంస్కృతులు సృష్టింప బడినాయి. అందువల్లనే 12 వ శతాబ్దం నాటికి ధనికులు-పేదలు, పాలకులు -పాలితులు, పురోహితులు-, భక్తులు మొదలైన వర్గ బేధం, స్పృశ్య - అస్పృశ్యులనే వర్ణ బేధం, స్త్రీ పురుషులనే లింగ బేధం అనే విభిన్న బేధాలతో సామాజిక సంక్షోభానికి తెరతీసింది. ఇటువంటి బేధ సంస్కృతిని తృణీకరించి వర్గ, వర్ణ రహిత సామాజిక సంస్కృతిని రూపొందించడానికి భారతదేశంలో అనేక మంది పోరాటం చేశారు. ఈ పోరాటాలు సలిపిన వారిలో తగినంత గుర్తింపు రాకుండా కేవలం ఆధ్యాత్మిక వాదిగా మాత్రమే గుర్తించబడిన వారిలో బసవేశ్వరుడు ముందువరుసలో ఉంటాడు. వాస్తవానికి బసవేశ్వరుడు కుల, వర్గ, వర్ణ బేధాలు లేని ఒక నూతన సమసమాజ నిర్మాణానికి అంకురార్పణ చేశాడు. ఈ క్రమంలోనే సామాజిక సంస్కరణల ద్వారా ఒక నూతన సిద్ధాంతాన్ని నిర్మించే ప్రయత్నం చేశాడు.

భారతీయ ధార్మికవాదం సమాజం కంటే వ్యక్తికి ప్రాధాన్యత ఇచ్చే తత్వజ్ఞానంఒకవైపు, సమాజంలో విపరీత విభేదాలు మరోవైపు ఉన్న ఆ కాలంలో బసవుడు వ్యక్తికి, సమాజానికి సమపాళ్లలో ప్రాధాన్యత ఇచ్చి ఒక సమగ్ర జీవన సిద్ధాంతాన్ని రూపకల్పన చేశాడు బసవేశ్వరుడు. 12శతాబ్దంలోని సామాజిక ఆర్థిక, రాజకీయ మరియు మతపరమైన రుగ్మతలు బసవుడిని తీవ్రంగా ఆలోచింప చేశాయి. వర్ణ వ్యవస్థ వల్ల సమాజం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాలుగా విభజించబడి, కులాలకు, అనేక ఉపకులాలు, విభిన్న వర్గాలు ఏర్పడ్డాయి.. కొన్ని కులాలు ఉన్నతమైనవిగా, మరికొన్ని నీచమైనవిగాపరిగణింపబడేవి. అంతేకాకుండా, ఈ కాలంలో స్త్రీలను అర్ధ బానిసలుగా చూసేవారు. వ్యక్తి గుర్తింపు అనేది తన శక్తి, సామర్థ్యాల ఆధారంగా కాకుండా, వారి పుట్టకతో, కులంతో ముడిపడిఉండేది. అంతేకాకుండా బ్రాహ్మణుల ఆధీనంలో ఉన్న పురాణాలు, శాస్త్రాలన్నీ పవిత్ర శాసనాలుగా గుర్తించబడి కర్మ సిద్ధాంతాన్ని బోధించి స్వర్గం, నరకం అనే భావజాలాన్ని మనుషుల మనస్సుల్లోకి చొప్పించి, మోక్షం అనేది బ్రాహ్మణులకు సేవచేయడం ద్వారా మాత్రమే లభిస్తుం దని నమ్మబలికారు. 12వ శతాబ్దం నాటి కర్నాటకలో రాజుల రాజ ప్రసాదం, బ్రాహ్మణ మహాజన వ్యవస్థ, సన్యాసుల మఠాలు ఈ మూడు మాత్రమే సమాజంపై పెత్తనం చెలాయించేయి.

బసవుడి సంస్కరణ ఉద్యమానికి ముందు కర్ణాటకలో జైనం, బౌద్ధం, వైష్ణవం మరియు శైవం ఆచరణలో ఉం డేవి. కానీ అవి సాధారణ వ్యక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చలేకపోయాయి. ఈ క్రమంలోనే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి ప్రజాస్వామిక భావాలతో బసవేశ్వ రుడు లింగాయత ధార్మిక వాదాన్ని ప్రజా బాహుళ్యంలోకి తీసుకువచ్చాడు. బసవేశ్వరుడిని ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సంఘ సంస్కరణ వాదిగా, సామాజిక విప్లవకారుడిగా, దూర దృష్టి కలిగిన రాజకీయ, ఆర్థిక తత్వవేత్తగా కుల, వర్గ రహిత సమసమాజాన్ని నిర్మించడానికి కృషి చేసిన సమతా మూర్తి అని చెప్పవచ్చు.

జీవిత విశేషాలు :

బసవేశ్వరుడు క్రీస్తుశకం 1వ (ఆనందనామ) సంవత్సరంలో వైశాఖ శుద్ధ అక్షయ తృతీయ రోజున బీజాపూర్జిల్లాలోని ఇంగలేశ్వరబాగేవాడె వద్దశైవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. అతని తల్లిదండ్రులు మధువయ్య మరియు మడలంబిక. అతను తన మేనమామ కూతురైన గంగాంబికను వివాహం చేసుకున్నాడు. అతను చాళుక్య రాజవంశంలో బిజ్జల రాజ్యానికి సర్వసైన్యధిపతిగా, కోశాధికారిగా మరియు ప్రధాన మంత్రిగా పనిచేశారు. బసవుడు 8 సంవత్సరాల ప్రాయంలోనే అనగా 1139లో బ్రాహ్మణ సాంప్రదాయ మైన ఉపనయన దీ-క్షను (జంధ్య ధారణ) తిరస్కరించి, రక్తసంబంధీకులతో బంధుత్వాన్ని తెంచుకొని కృష్ణా మరియు మలప్రభా నదుల మధ్య పవిత్ర స్థలంగా భావించబడే కుడల సంగమానికి వెళ్లాడు. అక్కడ వేదవేదాంగాలను ఔపోసన పట్టి, ఈశాన్య గురువుగా ప్రసిద్ధి చెందిన సన్యాసితో పరిచయం ఏర్పడటంతో వేదాలను, పురాణాలను, ఆగమ శాస్త్రాలను, ఉప నిషత్తులను పఠించి మేధోపరమైన తాత్విక భావాలను వృద్ధిపరుచుకున్నాడు. తదనంతరం ఈ క్రమంలో తనదైన భావజాలంతో ప్రజల భాషలో వచన సాహిత్య రూపంలో తన భావాల్ని ప్రకటించాడు. బసవుడు క్రీ.శ. 1196 లో మరణించినట్టుగా భావిస్తారు.

సాంఘిక సంస్కరణ వాదం- కుల వ్యతిరేక పోరాటం :

హిందూ సామాజిక వ్యవస్థ వర్ణాశ్రమధర్మంపై ఆధారపడి ఉంది. ఈ విస్తృత విభజన మొదట ఆర్యేతరుల నుండి తమను తాము వేరుచేసుకోవడానికి ఆర్యులు వర్ణాన్ని సాధనంగా ఉపయోగించుకున్నారు. ఋగ్వేదంలోని చివరి భాగమైన పురుష సూక్తశ్లోకం, సృష్టికర్త యొక్క నాలుగు అవయవాల నుండి నాలుగు వర్ణాలు (బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు శూద్రులు) ఆవిర్భవించాయని వివరించింది. ఈ సృష్టి సంప్రదాయాన్ని మనువు, కౌటిల్యుడు, యాజ్ఞవల్క్యుడు, శుక్రాచార్యుడువంటివారుసమర్థించారు.

ఈ సామాజిక సోపానక్రమంలో బ్రాహ్మణులు ప్రథమ స్థానంలో క్షత్రియులు, వైశ్యులు ద్వితీయ, తృతీయ స్థానాలలో, మరియు శూద్రులు అధమ స్థానంలో ఉన్నారు. బ్రాహ్మణులు పుజారివర్గంగానూ, క్షత్రియులు పాలక వర్గంగా, వైశ్యులు కర్షక, వ్యాపారం నిర్వహించే వారిగానూ, శూద్రులు పైమూడు వర్ణాలకు సేవలందించే ఒక బానిస స్థాయి కలిగిన వర్ణంగా చెప్పబడింది. శూద్రులు అనుసరించిన వివిధ వృత్తుల ఆధారంగా, ఈ కులాలు పాటించిన ప్రతిలోమ, అనులోమ వివాహ వ్యవస్థ మిశ్రమ కులాల సంఖ్య పెరుగదలకు దారి తీయడం ద్వారా అనేక ఉప కులాలు సృష్టించబడ్డాయి. ఈ మిశ్రమ వర్ణం నుంచి ఏర్పడిన మరో వర్ణమే పంచమవర్ణంగా పరిగణించబడింది. ఈ మిశ్రమ కులాలన్నీ వేదాలను అధ్యయనం చేయడం నిషేధించబడింది. వర్ణం, జాతి, కులం అనే భావనలకు నిలయమైన అసమాన సామాజిక లక్షణం సున్నిత మనస్కుడైన బసవుడి ఆలోచనలను మేల్కొలిపాయి. సమాజంలోని ఈ అసమానతలను తొలగించి సమానత్వ సూత్రం ఆధారంగా సమ సమాజా నికి పునాది వేయడానికి బసవుడు ఒక సామాజిక విప్లవాన్ని ప్రారంభించాడు. కులానికి ఆపాదించి బడిన దైవిక సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన మధ్యయుగంనాటి ఆధునిక పురుషుడు బసవుడు అని చెప్పడం అతిశయోక్తి కాదు. 800 సంవత్సరాల క్రితమే సహపంక్తి భోజనాల ద్వారా, కులాంతర వివాహాల ద్వారా కుల వ్యవస్థను నిర్మూలించ వచ్చని బసవుడు ప్రతిపాదించాడు.

కుల నిర్మూలన :

బసవుడు 12వ శతాబ్దంలో అసమానతలకు మూలమైన కులం మరియు మతాన్ని సంస్కరించడానికి ఒక సాంఘిక విప్లవానికి నాంది పలికడమే కాకుండా నాయకత్వం వహించాడు. బ్రాహ్మణ కులంలో జన్మించి నప్పటికీ కర్మ సిద్ధాంతాన్ని వ్యతిరేకించడం ద్వారా

వేదమతాన్ని తిరస్కరిస్తూ ఒక నూతన వీరశైవ, లింగాయత ఉద్యమాన్ని నిర్మించాడు. అసమానతకు గురౌతూ దోపిడీకి లోనవుతున్నఅంటరాని, అణగారిన వర్గాల వారితో సహా మొత్తం మానవాళి పట్ల గొప్ప ఆధారాభిమానాలను చూపించాడు. జంధ్యధారణ వేడుకను నిరాకరించిన బసవుడు సమాజాన్ని సంస్కరించడానికి సమాజాన్ని అమూలాగ్రం సంస్కరించాలనుకున్నాడు. బసవుడి విప్లవం తక్కువ కులాలుగా భావించబడే ప్రజల సంక్షేమం చుట్టూ తిరుగుతూ కుల అడ్డంకులను అధిగమిస్తూ సామాజిక అసమానతలను తొలగించడంతో పాటు కులాన్ని నిర్మూలిస్తూ నూతన సమాజ నిర్మాణానికి నడుం బిగించాడు.

మతం మరియు సమాజం ఎవరి స్వంత ఆస్తులు కావని దేవుని దృష్టిలో వ్యక్తులందరూ సమానమేనని, వారిని సమాన గౌరవంతో చూడాలనీ, మానవాళికందరికీ సమాన న్యాయం మరియు హక్కులు కల్పించాలని సందేశం ఇచ్చాడు, అందరూ ఒకే గర్భంనుండి పుడతారని, వారు ఉన్నత కులాల వారైనా లేదా అంటరానివారైనా వారిలోని ఆత్మ ఒకటేనని అందువల్ల, కులవివక్షత పాటించటం సరైనది కాదని పేర్కొన్నాడు. కులాలు వృత్తి పరమైన క్రియాత్మక సమూహాలు తప్ప మరొకటికావని నొక్కి వక్కానించాడు. ఈ సందర్భంగా బసవుడు ప్రజలను సాంప్రదాయ కులాలుగా వర్గీకరించడాన్ని తిరస్కరించాడు. అయితే శివ భక్తులు మరియు ప్రాపంచిక దృక్పథంతో జీవించే ఇతరుల మధ్య ఇదే రకమైన విభజన ఉంటుందని భావించాడు.

బసవుడు, బ్రాహ్మణ కులస్థుడైనమధువరసకుమార్తెను ఛండాలుడైనహరలయ్య కుమారుడితో వివాహం జరిపించి ఇద్దరూ వీరశైవమతాన్ని స్వీకరించడాన్ని అంగీకరించాడు. బసవుడి ఈ చర్యను సాంప్రదాయవాదులు తీవ్రంగా పరిగణించి, బిజ్జలరాజు మనస్సును బసవుడికి వ్యతిరేకంగా విషపూరితం చేశారు. హరాలయ్య మరియు మధువరస లను క్రూరంగా ఉరితీశారు ఇది బసవ అనుచరులలో ఆందోళనను రేకెత్తించింది. తదనంతరం వీరశైవోద్యమం మొత్తం వివాదాస్పదంగా మారింది. ఇది భారతీయ సామాజిక సంస్కరణోద్యమ చరిత్రలో ఒకవిషాదకరమైన సంఘటనగా మిగిలి గొప్పసాధువు ప్రారంభించిన సామాజిక విప్లవానికి అడ్డుకట్ట వేసింది.

వ్యక్తుల పేర్లకు ముందు ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్రపేర్లు వారి నైపుణ్యతలను బట్టి కాకుండా పుట్టుకను బట్టి వారి సామాజిక హోదాను సూచిస్తూ ఆయా కులాల హెచ్చుతగ్గులను పేర్కొంటాయి. అందువల్ల బసవ అభిప్రాయం ప్రకారం నూతన ఆలోచనలు మరియు ఆదర్శాలకు సృష్టించాలంటే ఈ పాతపేర్లు సంక్షిప్తంగా నిలిపి వేయబడాలి. చాతుర్వర్ణ వ్యవస్థకున్న చారిత్రక ప్రాముఖ్యత ఏమైనప్పటికీ అది సామాజిక సమగ్ర అభివృద్ధిని ఆటంకపరించింది. ఈ సామాజిక అసమానతలను నాశనం చేయకపోతే హిందువుల సామాజిక సంబంధాలలో స్వేచ్ఛ మరియు సమానత్వం ప్రేమ మరియు సహోదరభావం ఐక్యత మరియు మానవత్వం ఏర్పరచలేము. వర్ణవ్యవస్థతోపాటు కుల వ్యవస్థకున్న మూలాన్ని సైతం తొలగించాలి అప్పుడు మాత్రమే ప్రజలందరూ స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే వాతావరణంఏర్పడుతుంది. మానవులంతా సమానంగా జీవించగలుగుతారు అందువల్ల ప్రస్తుత కులవ్యవస్థ మరియు మతపరమైన కుట్రలను కూల్చివేస్తేతప్ప సమాజానికి ఒకనిజమైన అర్థాన్ని ఇవ్వలేమన్నాడు. మరియు మనిషిని సామాజికజంతువు అని పిలవడం అసాధ్యం అని బసవుడు అభిప్రాయపడ్డాడు.

బసవుడి అభిప్రాయంలో కులం అనేది వృత్తిపరమైన లేదా క్రియాశీలకమైన సమూహమే తప్ప మరొకటి కాదన్నాడు.మానవులందరూ ఏడు ద్రవాలతో (ధాతువు) కూర్చబడి ఒకే గర్భం నుండి జన్మిస్తారని బసవుడు ఈ వచనం ద్వారా వివరించాడు.

సప్తధాతుసమ పిండం
సమయోనిసముద్భవం

ఆత్మజీవ సముత్పన్నం
వర్ణంతో మనకేమి ప్రయోజనం
ఎందులకీకులగర్వమునీకిల?
ఏమో కర్ణము నుంచి వచ్చితవా?
మైలలోని పిండముగా నుండి
మైలవచ్చుమార్గమున వచ్చితివి
రాగ ద్వేషములు ఒకటే కాగా?
చదివిన వినిననుసార్థకమేమిటి?

ఆ విధంగా బసవుడు మానవులందరూ పుట్టుకతో సమానమని ప్రకటించాడు. కుల వ్యవస్థను నిర్మూలించి, సర్వకుల సమానత్వానికై పరితపించాడు. కులం జన్మ సిద్ధం కాదని కర్మ సిద్ధమని బసవుడి అభిప్రాయం. ప్రాచీన మహర్షులలో చాలా మంది తక్కువ కులాలుగా చెప్పబడే వాటిలోనే జన్మించారు. అయితే వారు తమ జన్మం వలన కాక కర్మ వలన మహర్షిత్వాన్నిపొందినారు. ఉషనిషత్కారుడైనసత్యకామ జాబాలి. వేశ్య పుత్రుడు వ్యాసుడు బోయ వనితకు పుట్టాడు. మాతంగి కొడుకు మార్కండేయుడ. మండోదరి కప్పలనమ్ముకొని జీవించేవాని కూతురు. అగస్త్యుడు కిరాతకుని కొడుకు. దుర్వాసుడు ముచ్చెగ, కశ్యప మహర్షి కమ్మరి, కౌండిన్య మహర్షి మంగళి, వీరందరూ నేడు రుషులుగా పరిగణింపబడుతున్నారు. ఈ విషయాన్ని బసవుడు ఈ క్రింది వచన రూపంలో తెలియచేశాడు.

"వ్యాసుడు ఒక మత్స్యకారుని కుమారుడు?
మార్కండేయ మాతంగి పుత్రుడు
మండోదరి ఒక మండూకపుడి పుత్రిక
ఓ భక్తా, వ్యక్తుల కులం కోసం వెతకకండి
గతంలో మీరు కులం ద్వారా ఏమి సాధించారు?
ఉన్నత కులజుడైన అగస్త్య మహా ముని ఒక వేటగాడు.
దుర్వాస మహర్షి ఒక కమ్మరి కులజుడు?
ఋషి పుంగవుడు కౌండిన్యుడుమంగళికులజుడని ముల్లోకాలకు తెలుసు
ఓ కుడలసంగమ, ఎవరైతే శివ ఆరాధకుడో అతనిని ఉన్నత కులజుడిగా
చెప్పుము దేవా? తక్కువ కులంలో పుట్టినప్పటికినీ

బసవుడి ప్రకారం ఎవరైతే వాడి, వేడి మాటలతో, ఇతరులను మానసికంగా, శారీరకంగా హింసించే వాడే మాదిగ. మాదిగ అనే పదం ఒక ప్రత్యేక కులమునకై సంభోధించబడలేదు. ఈ పదం మానవ ప్రవృత్తి, గుణ స్వభావానికి ప్రతీకగా ఉపయోగించబడింది. కావున పైన తెలిపిన ప్రవృత్తి కలిగిన వ్యక్తి అగ్ర కులస్తుడైనా అతడే మాదిగ. అహింసా వాది, పరుల హితాన్ని కోరే వాడు, గుణ శీలుడుకడజాతివాడైనప్పటికీఅతడే శ్రేష్ఠుడు, బ్రాహ్మణుడు, అగ్రవర్ణుడు.

వధించువాడే మాదిగ?
మాలిన్యం తినేవాడే మాల,
ఓకుడల సంగమ భక్తులార,
ఎవరైతే అన్ని ప్రాణుల బాగును కోరుతారో,
వారే ఉన్నతమైన కులంలో జన్మించనట్లు"

బసవుడి అభిప్రాయంలో అగ్ర కులస్తుడైనా, అధమ కులస్తుడైన మానవులందరూ పంచభూతాలైన నీరు,. గాలి, అగ్ని, భూమి, ఆకాశం దృష్టిలో సమానులే. పుట్టుకతో అందరూ సమానులేనని బసవుడు పేర్కొన్నాడు. లింగాయత ధర్మం ప్రకారం ఇష్టలింగాన్ని ధరించిన వారికి కుల భేదాలు లేవని క్రింది వచనం పేర్కొంటోంది.

శివాలయం మరియు శూద్ర నివాసాలు నిర్మించిన భూమి ఒకటే?
పవిత్ర కార్యానికి మరియు మలంమాలిన్యంశుభ్రం చేయడానికి ఉపయోగించే నీరు ఒకటే?
అలాంటప్పుడు మానవులలో ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అని ఎలా చెప్పగలం?
లోకంలో ఒక్కటే కులం ఉంది, అదేదంటే ఆత్మ జ్ఞానం కలిగిన వారి కులం."

బసవుడు దేనిని ప్రబోధించాడో, దానిని ఆచరించాడు. దేనిని ఆచరించాడో దానిని మాత్రమే ప్రబోధించాడు.

ఈ సందర్భంగా బసవుడు తాను బ్రాహ్మణుడిగా జన్మించనప్పటికీ, తక్కువ కులజులుగా చెప్పబడిన చెన్నయ్య తన తండ్రి అనీ, కక్కయ్య తన మామ అని??చిక్కయ్య తన తాతయ్య అని??బొమ్మయ్య తన సోదరుడని ఈ క్రింది వచనం ద్వారా ప్రకటించాడు.

మాదిగ చెన్నయ్య మా నాయన
డోహరకక్కయ్య మా మేనమామ
చిక్కయ్య మా తాతయ్య
కిన్నరిబొమ్మయ్య మా అన్నయ్య
గుర్తించవానను ఓ కుడలసంగమదేవా!

బసవుడి ఆర్థిక సంస్కరణ వాదం :

బసవుడు ఒక పరిణతి చెందిన ఆర్థికవేత్త. దక్షిణ భారతదేశంలో 12వ శతాబ్దంలో బసవుడు తనతాత్విక భావలైన కాయక మరియు దాసోహా ద్వారా ఆర్థిక సమానత్వంపట్ల కొత్త దృక్పథాన్ని ఏర్పరిచాడు. ప్రపంచంలోని చాలామంది తత్వవేత్తలు ప్రాపంచిక జీవితాన్ని త్యజించి కేవలం బోధనకు మాత్రమే అంకితం అయ్యారు. కానీబసవుడు మాత్రం వైవాహిక జీవితాన్ని గడిపి బిజ్జలరాజు ఆధ్వర్యంలో అనేక ఉన్నత పదవులను అధిరోహించే క్రమంలో సామాజిక రుగ్మతలను తొలగించటానికి విప్లవాత్మకకమైన తాత్విక భావాలను ప్రతిపాదించాడు.

కాయక మరియుదాసోహా :

బసవుడు కాయక మరియు దాసోహా, అంటే ఉత్పత్తి మరియు పంపిణీ, భావనలను ప్రతిపాదించాడు. బసవుడి అభిప్రాయంలో ''కాయాకవేకైలాస''అంటేపనినే దైవంగా భావించడం. అతను ఈ సూత్రం ద్వారా శ్రమించడం ఒక దైవకార్యంగా ప్రభోధించాడు. బసవుడి లక్ష్యం శాంతియుత మరియు ప్రజాస్వామ్య పద్ధతులతో వర్గ రహిత సమాజాన్నికాంక్షించాడు. వాస్తవానికి శ్రమకు దైవత్వాన్ని ఆపాదించడం ద్వారా నూతన భావన ప్రవేశ పెట్టినందున బసవను ప్రపంచంలోనే మొదటి సోషలిస్ట్రామ్యవాది అని కొందరు అభివర్ణించారు. బసవుడి ప్రకారం ప్రతి వ్యక్తి తన చెమటనుచిందిచడం ద్వారా శ్రమించి సంపాదించకపోతేతప్ప, ఆ వ్యక్తికి కావాల్సిన రొట్టెను పొందే అర్హతలేదని ఆయన ప్రతిపాదించాడు. కాయకకు భౌతిక మరియు ఆధ్యాత్మిక లక్ష్యాలు రెండూ ఉన్నాయని ఆయన ప్రకటించాడు. ఇది పని మరియు మత ఆధ్యాత్మిక కోణాలను కలిగి ఉంది. మరో మాటలో చెప్పాలంటే కాయక పవిత్రమైనఆధ్యాత్మిక మరియు లౌకిక భౌతిక సంబంధాల మధ్య అనుసంధాన్ని ఏర్పరుస్తుంది. బసవుడి ప్రకారం, కాయక సామాజిక మరియు ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా భగవంతునికి మరియు మానవత్వానికి చేసిన సేవగా కూడా పరిగణించబడుతుంది. బసవ యొక్క కాయక సూత్రం హిందూ కర్మసిద్ధాంతానికి వ్యతిరేకం. కర్మసిద్ధాంతం ప్రతిమనిషి యొక్క వృత్తి అతని పుట్టుకకు ముందే నిర్ణయించబడిందని నిర్దేశిస్తుంది. మనిషి తనకు నచ్చిన ఏ వృత్తిని ఎంచుకునే స్వేచ్ఛలేదు మరియు వంశపారంపర్య వృత్తిని మాత్రమే అనుసరించాలి, అటువంటి పద్ధతిని బసవ ఖండించాడు. వృత్తిపరమైన కోణాన్ని ఆధ్యాత్మిక స్థాయికి పెంచినప్పుడు అది కాయక అవుతుంది. అదేవిధంగా కాయకను వ్యాపారం లేదా వాణిజ్యం ద్వారా సంపాదించే సాధనంగా మాత్రమే కాకుండా ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించే ఉత్పత్తి క్రియగా పరిగణించాలి. ఉదాహరణకు, వైద్య నిపుణులు మరియు న్యాయవాదులు తమ ఖాతాదారులను దోపిడీ చేయకుండా ఆరోగ్యం మరియు న్యాయం అందించడానికి కృషి చేయాలి. అదేవిధంగా ఉపాధ్యాయులు తమ పనిని వేతనాలకోసం కాకుండా విద్యార్థులకు జ్ఞానాన్ని ఉన్నతైన జీవితాన్ని అందించడానికై తమ వృత్తిని నిర్వర్తించాలి.

దాసోహాయొక్కఅర్థం :

బసవుడు ఆర్థిక సంస్కరణలో మరో ప్రధాన భావన దాసోహా. ప్రతి వక్తి తన కనీసఅవసరాన్నికాయక ద్వారా సంపాదిస్తాడు. ఆ విధంగా సంపదను ప్రోగు

చేసుకుంటాడు. అది నిజమైన కాయకగా పరిగణించ బడదు. కాయక ఎప్పుడైతేదాసోహా అనే భావనను తనలో ఇముడ్చుకుని శ్రమించడం చేస్తుందో అప్పుడే మాత్రమే సామాజిక ప్రయోజనం. విశ్వజనీన ప్రయోజనం సమకూర్చుకోవడం జరుగుతుంది. మరో విధంగా చెప్పాలంటే కాయక అనబడే శ్రమ తన నిజమైన ప్రయోజనాన్ని దాసోహా అనే భావనతో చేసినప్పుడే పొందగలుగుతుంది.

అందువల్ల అన్నిరకాల దోపిడీకిమరియుసంపదవల్ల కలిగే అన్ని రకాల అసమానతలకు ముగింపు పలకబడుతుంది. బసవయొక్కఈరెండు (కాయక దాసోహా) ప్రాథమిక సూత్రాలు సమాజంలోని అన్ని వర్గాలలో అన్ని రకాల అసమానతను తొలగించగలవు.

వర్గరహిత సమాజంపై బసవుడి ఆలోచనలు :

భారత దేశంలో మొదటి సారిగావర్గరహిత సమాజాన్ని కోరుకున్నది బసవుడే. బసవుడి మాటల్లోనే చెప్పాలంటే ఒక మనిషి యొక్క విలువను అతని వర్గం ఆధారంగా కాకుండా అతని శక్తి ఆధారంగా సమాజాన్నినిర్మించి అందరికీ సమాన అవకాశాలను కల్పించడం. ఈ లక్ష్యసాధనకై ప్రజల మనస్సులలో చైతన్యాన్ని తీసుకు రావడానికి బసవుడు చాలా ప్రయత్నించాడు. ప్రధానంగా, వృత్తినిబట్టి మనిషి విలువను నిర్ణయించే సామాజిక వైఖరిని మార్చి ఒక వ్యక్తి జీవితంవృత్తితో సంబంధం లేకుండా స్వీయ పురోగతికి అవకాశంకల్పించాలి. వ్యక్తి వృత్తి తన లక్ష్యసాధనలకు మరియు పురోగతికి అడ్డంకిగా ఉండకూడదు వృత్తుల్లో ఎక్కువ తక్కువ వంటిది ఏవీలేవు.

సమానత్వ సాధనలో బసవహింసకు స్థానాన్ని కల్పించలేదు. శాంతియుత మరియు ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించాలని ఉద్ఘాటించాడు. ప్రతి మనిషి హేతుబద్ధను పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశాడు. అతను వ్యక్తులకు సంబంధించిన గౌరవం, సంపద మరియు హోదాల విషయంలో ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రయత్నించాడు. కానీ అది సంపూర్ణ సమానత్వానికి దారితీయలేదు, అతను చేసినది ఏమిటంటే, కాయక మరియు దాసోహా సూత్రాల ద్వారా మనిషికి మరియు మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడం, బసవుడు కులం, వర్గం మరియు వృత్తిపరమైన వ్యత్యాసాలు లేని ఒక నూతన సామాజిక క్రమాన్ని సమర్థించాడు. ఈ కారణాలన్నింటి చేత బసవుడిను ప్రపంచంలోని మొట్టమొదటి సోషలిస్ట్ అని పిలుస్తారు.

రాజకీయ సంస్కరణవాదం :

బసవరాజనీతి తత్వం తన కాలానికి చెందిన అనుయాయులతో కలిసి ఆయనచేసినమేధోపరమైన సంభాషణలఫలితంగా రూపుదిద్దబడింది. అతను తన రాజుతో మరియు రాజప్రసాదంలోని ఇతర అధికారులతో సంభాషించి మేధోమథనం చేయడం ద్వారా తన రాజకీయ సంస్కరణ భావాలకు రూపకల్పన చేశాడు. నాటి సాంఘిక మరియు రాజకీయ పరిస్థితులను సంస్కరించే ప్రయత్నాల పర్యవసనాల ఫలితంగా ఆధునికసమాజానికి సరిపడే రాజకీయఆలోచనలకు బసవుడు పునాదులు వేసాడు. స్వేచ్ఛ??స్వాతంత్ర్యం హక్కులుమరియువిధులుబసవుడి తత్వంలో ఉన్న నాలుగు ప్రధానాంశాలు. వీటిపై బసవుడు ఒక శాస్త్రీయ ఆలోచనను కలిగిఉన్నాడు. భారత రాజనీతి తత్వశాస్త్రంలో బసవుడు ఈ ప్రయత్నం నూతనమైనది. ఎందుకంటే ఈ భావనల ప్రతిపాదన నాటి సమాజంలో నెలకొని ఉన్న సమకాలీన సమస్యలకు సంధర్భోచితమైన పరిష్కారమార్గంగా అతను సూచించాడు. అతను అన్ని కులాలకు, వర్గాలకు లింగభేదం లేకుండా అనుభవించే, నిర్వహించే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, హక్కులు మరియు విధులను సూచించాడు. బసవుడి సమానత్వ సూత్రాన్ని మానవతావాదం ఆధారంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అతనిదృష్టిలో మతంప్రతిమానవునికి పట్ల దయ, సానుభూతి, సహోదరత్వం మరియు సమానత్వాన్ని కల్పించేదిగా ఉండాలి.

సమానత్వ భావన :

బసవయొక్కసామాజిక, ఆర్థిక మరియు ఆధ్యాత్మిక తత్వానికి హేతుబద్ధత మౌళికమైన ఆధారం బసవుడికి మూఢ నమ్మకాలపై విశ్వాసం లేదు. బసవుని యొక్క తత్వం సహేతుక సామాజిక అభౌతికవాదానికి దగ్గరగా ఉంది. అతనితత్వం కుల మరియు లింగభేదాలపై పదునైన విమర్శలతో మరియు విగ్రహారాధనకు వ్యతిరేకంగా ఏర్పడింది. సమానత్వంపై బసవుని అవగాహన కేవలం భౌతిక కోణంలోనే కాకుండా, ఒక సామాజిక ఆధ్యాత్మిక మరియు మానవతా విలువలపై నిర్మించబడింది. తన కాలం నాటి సామాజిక, మత, ఆర్థిక, రాజకీయ పరిస్థితులచేత ఆయన బాగా ప్రభావితమయ్యాడు. నాటి సమాజంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలలో ముఖ్యమైనది ఆధ్యాత్మికతకు మరియు దైవానికి సంబంధించినది ఒకటి. ఈ ఆధ్యాత్మిక సమానత్వాన్ని నిర్దేశించటానికి బసవుడు తీవ్రమైన ప్రయత్నాలు చేశాడు.

బసవుడి సమానత్వసూత్రాన్ని మానవతావాదం ఆధారంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అతని దృష్టిలో మతంప్రతిమానవునికి పట్ల దయ, సానుభూతి, సహోదరత్వం మరియు సమానత్వాన్ని కల్పించేదిగా ఉండాలి. బసవ మరియు అతని సహచరుల యొక్క కొన్ని వచనాలు కులవ్యవస్థపై తీవ్ర విమర్శను సంధించాయి. పుట్టుక ఆధారంగా ఉన్నత మరియు అధమ భావనను బసవుడు ఖండించాడు. వివిధ కులాలు మరియు వర్గాల మధ్య సమానత్వంపై ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలు కులరహిత మరియు వర్గరహిత ఆదర్శ సమాజానికి నిదర్శనం.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, హక్కులు మరియు విధుల భావన :

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం హక్కులు మరియు విధులు బసవుడి తత్వంలో ఉన్న నాలుగు ప్రధానాంశాలు. వీటిపై బసవుడు ఒక శాస్త్రీయ ఆలోచనను కలిగి ఉన్నాడు. భారత రాజనీతి తత్వశాస్త్రంలోబసవుడు ఈ ప్రయత్నం నూతనమైనది. ఎందుకంటే ఈ భావనల ప్రతిపాదన నాటి సమాజంలో నెలకొని ఉన్న సమకాలీన సమస్యలకు సంధర్భోచితమైన పరిష్కారమార్గంగా అతను సూచించాడు. అతను అన్ని కులాలకు, వర్గాలకు లింగభేదం లేకుండా అనుభవించే నిర్వహించే స్వేచ్ఛ?, స్వాతంత్ర్యం, హక్కులు మరియు విధులను సూచించాడు. బసవ మరియు ఇతర శివశరణుల వచన సాహిత్యం స్త్రీలకు భావప్రకటనా స్వేచ్ఛను కల్పించింది. వ్యక్తులు చేపట్టిన వృత్తితో సంబంధం లేకుండా భగవంతుని దృష్టిలో అందరూ సమానమేనని ప్రకటించాడు. అదేవిధంగా ప్రజలు ఒకరింట్లో మరొకరు స్వేచ్ఛగా తినవచ్చుననీ, ఒకరినొకరునిర్భయంగా కులప్రస్తావన లేకుండా వివాహం చేసుకోవచ్చునని బసవుడు విశదపరిచాడు. ప్రజలు సమానత్వాన్ని స్వేచ్ఛ మరియు హక్కులపరంగానే కాకుండా విధుల పరంగా కూడా పాటించాలన్నాడు. బసవ ఆధ్యాత్మిక ఆలోచన. మానవత్వంతో కూడిన విధుల నిర్వహణ మాత్రమే కాకుండా మతాన్ని లౌకికం చేసే ప్రక్రియగా కూడా చెప్పవచ్చు. లౌకికమతంలో మరియు మతంలో లౌకికవాదాన్ని శోధించడం బసవ యొక్క శాస్త్రీయ ప్రయత్నాలు. మతానికి లౌకికత్వాన్ని జోడించడం ద్వారా బసవుడు శాస్త్రీయ ఆధునిక ఆలోచనకు పునాదులు వేశాడని చెప్పవచ్చు.

బసవుడు ఏడు ప్రధాన విధులను తన పౌరులకు నిర్దేశించాడు. అవి ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. దొంగిలించకూడదు
2. చంపకూడదు
3. అబద్ధంచెప్పకూడదు
4. కోపంగాఉండకూడదు
5. ఇతరులనుఅవమానించకూడదు
6. తనను తాను ప్రశంసించుకోకూడదు మరియు
7. ఇతరులను ఖడించవద్దు

వీటని పాటించటం ద్వారా ఆత్మయొక్క శుద్ధీకరణకు దారితీస్తుంది. కుడల సంగమ దేవున్ని ఆదర్శంగా తీసుకోవడం ద్వారా సమాజాన్ని దేశాన్ని అత్యంత శక్తివంతమైన దేశాన్ని మార్చుకోవచ్చు.

అనుభవ మంటప :

నాటి సమకాలీన సాంఘిక, ఆర్థిక మరియు ఆధ్యాత్మిక సమస్యల సమాలోచనలకు ప్రజాస్వామిక పద్ధతుల్లో చర్చించడానికై ఉద్దేశ్యించి బసవుడు స్థాపించినసంస్థయే అనుభవ మంటప. ఇది జ్ఞానము మరియు సత్యాన్ని కోరుకునే వారందరికీ ఒక వేదిక, ఇక్కడ సమావేశమైన సాధువులందరూ ఒకరి అభిప్రాయాలను మరొకరు విమర్శించటం, ప్రశ్నించటం, నవాలుచేయటం, సరిదిద్దటం లేదా సమర్థించటంవంటి చర్యలను చేపట్టే అవకాశం ఈ సంస్థ కల్పించింది. వారిసమాలోచనలు మూఢనమ్మకాలపై లేదా అలౌకిక అంశాలపై ఆధారపడి కాకుండా వాస్తవిక లేదా ప్రాపంచిక అంశాలపై ఆధారపడి ఉండేది. మానవ ప్రయోజనాలకై జరిగే చర్చలకు అనుభవ మంటప ఒక ప్రతిబింబంగా నిలిచింది. ఇందులో జరిగే చర్చా సమాలోచనలు విశ్లేషణాత్మకంగా మరియు సంస్కరణస్వభావంగా పరిగణించబడినాయి. 16వ శతాబ్దంలో యూరోపియన్సమాజాల్లో సంభవించిన సాంస్కృతిక పునరుజ్జీవనానికి మరియు 18వశతాబ్దంలో సంభవించిన విజ్ఞతా యుగానికి చాలాముందు 12వ శతాబ్దంలోనే అనుభవ మంటప వేదికగా దక్షిణ భారతదేశంలో బసవుని సారధ్యాన గొప్ప సాంఘిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక మరియు స్త్రీవిముక్తి సంస్కరణలు వీరశైవ ఉద్యమంగా ముందుకొచ్చింది.

అయితే బసవుడు బుద్ధుడిలా జీవితాన్ని త్యజించలేదు లేదా తన సువార్తను ప్రకటించే ప్రదేశం నుండి నూతన స్థలానికి వెళ్ళలేదు. అతను పాత లిపిపై శంకరాచార్యుడిలా వ్యాఖ్యానాలను వ్రాయలేదు. బసవేశ్వరుడు స్వేచ్ఛా ఆలోచనాపరుడు. అంతేకాదు తనలాగే స్వేచ్ఛగా ఆలోచించేలా ప్రజలకు మార్గాన్ని నిర్దేశించాడు.

బసవుడు రాజువద్ద మంత్రిగా పనిచేస్తున్నప్పటికీ, అతను రాజు కోపానికి లేదా అ సంతృప్తికి భయపడలేదు, సాంఘిక మార్పు కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి అనుగుణంగా ఉన్నాయి. అనగా రాచరిక అధికార ధోరణులకు అతను భయపడలేదు. రాచరిక అధికారాన్ని ఒకవైపున, సంస్కరణవాదాన్నిమరోవైపునా సమతౌల్యం చేయడానికి బసవుడు కృషిసల్పాడు.

అనుభవ మంటపంలో బసవ మరియు ఇతర శరణాలు అంగీకరించిన ప్రాథమిక సూత్రాలను పరిశీలించినట్లైతే, వాటిలో ఈక్రింది అంశాలు స్త్రీ విముక్తి గురించివారు సలిపిన కృషిని స్పష్టంగా సూచిస్తాయి.

1. పుట్టుక, లింగం లేదా వృత్తిని బట్టి ఎవరూ ఎక్కువ లేదా తక్కువ కాదు.
2. పురుషులందరి మధ్య మరియు స్త్రీ - పురుషుల మధ్య వివక్షలేదు.
3. స్వకీయ క్రమాన్ని అనుసరించడానికి స్త్రీకి పురుషుడితోపాటు సమానహక్కులు ఉన్నాయి.
4. మహిళలు ఏదైనా కాయకను (వృత్తిని) కూడా ఎన్నిక చేసుకోవచ్చు.
5. కులాంతర వివాహాలుమరియుసహపంక్తి భోజనాలను ప్రోత్సహించాలి.
6. ఈసూత్రాలన్నీ మహిళలపైవివక్షకు వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నాయి.

12వ శతాబ్దంలో లింగ సమానత్వం ఇవ్వబడలేదు. కానీ బసవుడు స్త్రీ - పురుషులకు వారివ్యక్తిత్వాల ఆధారంగా సమానహక్కులు ఉండాలని పేర్కొన్నాడు. మహిళలు తమకు నచ్చిన ఏవిధమైన పనిని చేపట్టడానికి మరియు ఆర్థిక స్వాతంత్ర్యం పొందటానికి అనుమతించ బడ్డారు. స్త్రీలు ఇతర కులాలకు చెందిన పురుషులను కూడా వివాహం చేసుకునే స్వేచ్ఛను కల్పించాడు. ఈసూత్రాలన్నీ 800 సంవత్సరాల తరువాత కూడా డా. బీ.ఆర్. అంబేద్కర్ ద్వారా భారతరాజ్యాంగంలోకి ప్రవేశపెట్టబడ్డాయి. దీనిని బట్టి 12వ శతాబ్దంలోనే

బసవేశ్వరుడు వీటిని ప్రతిపాదించడం అతని దూరదృష్టికి, స్త్రీల పట్ల తనకు కల ఔదార్యానికి ఒక మచ్చుతునక.

మహిళావిముక్తి :

మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం కృషిచేసిన సంస్కర్తలలో బసవుడు అగ్రగణ్యుడు. మహిళల విముక్తి లేదా ఆధ్యాత్మిక సమానత్వం బసవుడి తత్వం ప్రతిపాదించిన మానవతా వాద అంశాలలో మరొక ముఖ్యమైన కోణం, బుద్ధుని తరువాత మహిళల వ్యక్తిత్వం మరియు హక్కులను గుర్తించి వాటి పరిరక్షణకై పాటు పడిన వ్యక్తిగా బసవుడిని గుర్తించవచ్చు. మధ్యయుగ కాలంలోనే భారతీయ సమాజ చరిత్రలో పురుషులతో పాటు సరిసమానంగా స్త్రీలకు అన్ని రంగాలలో సమానత్వం ఉండాలని ఉద్బోధించింది బసవుడు ఒక్కడే. స్త్రీలకు మరియు శూద్రులకు వేదాలు లేదా మరే ఇతర గ్రంథాలను చదివే హక్కు నిరాకరించబడింది. మతం మరియు సంస్కృతికి సంబంధించిన విషయాలలో మహిళల పట్ల వివక్షత ప్రదర్శించబడింది. అటువంటి పరిస్థితిలో, ఆధ్యాత్మికరంగంలో స్త్రీ, పురుషుల మధ్య భేదంలేదని బసవుడు ధైర్యంగా ప్రకటించాడు. అంతే కాకుండా, అనుభవ మంటపలో జరిగే చరచా సమాలోచనలో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాడు. బసవుడు వారి విముక్తి కోసం సామాజిక విప్లవాన్ని ప్రారంభించారు. శతాబ్దంలో బసవ ఇతర శరణాలతోపాటు అణగారిన వారికో సంకష్టపడ్డాడు మరియు స్త్రీ, పురుష సమానత్వం కోసం పాటుపడ్డాడు, మహిళల విముక్తి పట్ల బసవుడికి గల శ్రద్ధాసక్తులకు ఇది నిదర్శనం. స్త్రీకి మతపరమైన దీక్షకు అర్హత ఉందని, పురుషుడి సమానంగా మోక్షాన్ని పొందే అర్హత ఉందని వివరించాడు.

నూతన సమాజ భావన :

అసమానతల పునాదులపై ఆధారపడిన 12వ శతాబ్దపు సమాజం చాలామంది పండితులను మరియు మత బోధకులను కలవరపెట్టింది. నాటి సమాజాన్ని సంస్కరించి నూతన సమాజ నిర్మాణానికై బసవుడు తీవ్ర ప్రయత్నం చేశాడు. సమానత్వం, వాతుబద్ధత మరియు మానవతావాదం అనే భావన ఆధారంగా సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన నిశ్చయించుకున్నాడు. వీళశైవ ఉద్యమం యొక్క కార్యకలాపాల కేంద్రంగా మారిన కళ్యాణ వద్ద అనుభవ మంటపాన్ని స్థాపించి నూతన సమాజ నిర్మాణానికై ఇతర శరణాలతోపాటుకృషి సలిపాడు. నూతన సమాజ నిర్మాణంలో కాయక మరియు దాసోహా, ఉత్పత్తి మరియు పంపిణీ, సూత్రాలు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ ప్రత్యేకత వల్ల దోపిడీ మరియు అణచివేతలేని ఒక కొత్త సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని భావించాడు. అతను ప్రజలలో సమానత్వాన్ని మరియు శ్రమయొక్క గౌరవాన్ని పునరుద్ధరించాడు. ఈనూతన సమాజ నిర్మాణం ప్రజలదరి సంక్షేమాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది?

బసవుడు కులభేదాలు లేని ఒక సమసమాజాన్ని నిర్మించతలంచాడు. ఈ సమసమాజంలో వివిధ వర్ణాల, వర్గాల, వ్యక్తుల మధ్య కానీ, స్త్రీ పురుషుల మధ్య కానీ వృత్తి పరంగా లేదా హోదా పరంగా లేదా గౌరవ పరంగా సంబంధం లేకుండా అందరూ సమానమనే భావనతో కూడుకున్నది. అందరిసంక్షేమాన్నిఆకాంక్షించే అటువంటి సమాజం పరిపూర్ణమైనదిగా బసవుడు భావించాడు??

సమకాలిన సమాజంలో బసవుడి ఆలోచనల ఆవశ్యకత :

స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం మరియు సామాజిక న్యాయం వంటి ప్రజాస్వామ్య సూత్రాల ఆధారంగా సమాజాన్ని స్థాపించడానికి పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త బసవ. అతని ఆలోచనలు మరియు పనులు ప్రస్తుతం ఉన్న దుష్ట వ్యవస్థలో కఠినమైన ఆత్మపరిశీలన మరియు ప్రధానంగా వారి వ్యక్తిగత అనుభవాల ఫలితం. బసవ ఒక ఆచరణాత్మక తత్వవేత్త మరియు వాస్తవికవాది. వర్ణము, వర్గము ఆధారంగా ఏర్పడిన సామాజిక హోదాలను ఖండించాడు. అతడు ఆదర్శాలను

బోధించడమేకాదు, మానవజాతి ఎదుర్కొంటున్న రుగ్మతలను నిర్మూలించడానిక ఆచరణాత్మక పరిష్కారాలను చూపించాడు. బసవ తాను నమ్మిన దానినే ప్రవచించాడు. దానినే ఆచరించాడు.

బసవుడు కులభేదాలు లేని ఒక సమసమాజాన్ని నిర్మించతలంచాడు. ఈ సమసమాజంలో వివిధ వర్ణాల, వర్గాల, వ్యక్తుల మధ్య కానీ, స్త్రీ పురుషుల మధ్య కానీ వృత్తి పరంగా లేదా హోదా పరంగా లేదా గౌరవ పరంగా సంబంధం లేకుండా అందరూ సమానమనే భావనతో కూడుకున్నది. అందరి సంక్షేమాన్ని ఆకాంక్షించే అటువంటి సమాజం పరిపూర్ణమైనదిగా బసవుడు భావించాడు??

బసవుడి సందేశంలో భక్తితోపాటు ప్రేమ మరియు కరుణ వంటి భావాలు అంతర్లీనంగా ఉన్నాయి. ఇది స్త్రీ పురుషులందరినీ సమానంగా పరిగణిస్తుంది. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన డెబ్భై సంవత్సరాల తరువాత కూడా మహిళల స్థానం పురుషులకు లోబడి ఉండడం చాలా ఆందోళన కలిగించే విషయం. మహిళల స్థానాన్ని మెరుగు పరచడానికి, సమాన హక్కులు మరియు ెహూదాను అందించడానికి ప్రభుత్వం అనేక చట్టాలను ఆమోదించినప్పటికీ, ఆచరణలో అవి విఫలమవుతున్నాయి. బసవుడి సందేశాలు ఏ ఒక్క వ్యక్తికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచ మానవాళి అందరికీ అన్ని రంగాలలో సమాన హోదా, గౌరవం మరియు అవకాశాలు లభించాలని ఆకాంక్షించాయి. పేదరికం, నిరుద్యోగం, కుల, జాతి లింగపరమైన అసమానత్వం తాండవం చేస్తున్న నేటి సమాజానికి బసవుడి సందేశాలు పాటించడం అత్యంత ఆవశ్యకం.

బసవ యొక్క కయాకా మరియు దాసోహా తత్వశాస్త్రం స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం యొక్క ఆధునిక ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా ఉంది. వాటి ప్రకారం, నిజాయితీగల శ్రమ జీవితం దేవునికి అంకితం చేయబడింది. తన సొంత చెమటతో జీవనం సంపాదించాలి. మట్టిలోపని చేయండి, మీ అవయవాలతో శ్రమించండి మరియు మీరు సంపాదించిన ఆహారాన్ని ప్రభువుకు సహకరించండి మరియు ఇతరులతో పంచుకోండి అని బసవుడి వచనాలు చెపుతున్నాయి.

ముగింపు :

బసవుడు ఒక వాస్తవికవాది. తన కాలంనాటి సాంఘిక, ఆర్థిక, మత మరియు ఆధ్యాత్మిక రంగాలలో సమానత్వం సాధించడానికి కృషిచేశాడు. అతను వంశపారంపర్యంగా ఏర్పడిన నిచ్చెన మెట్ల లాంటి చాతుర్వర్ణ వ్యవస్థ సనాతన సమాజాన్ని సంస్కరించి సామాజిక సహోదరత్వాన్ని, సమానత్వాన్ని నెలకొల్పే సమసమాజ నిర్మాణానికై శ్రమించాడు. అదేవిధంగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం మరియు హక్కులు వంటి ఆధునిక ఆలోచనలను ప్రజల మనో భావాలలో పాదుకొల్పాడు.

వర్ణము, వర్గము ఆధారంగాఏర్పడిన సామాజిక హోదాలను ఖండించాడు. ఈ నేపథ్యంలో బసవుడు బ్రాహ్మణుడైనమధువరుస కూతురుని హరలయ్య అనే ఛండాలుడి కుమారుడితో జరిపించడం ద్వారా తన ఆదర్శ భావాన్ని ప్రదర్శించాడు. ఈ విధంగా సమసమాజ నిర్మాణానికై బసవుడు అతని అనుచరగణమైన శివ శరణులు మహోన్నతమైన సంకల్పాన్ని ఏర్పరచారు. ఈ రోజు మనం సమాజ రోగతికి ఆటంకం కలిగించే కుల, వర్గభేదాల బారిలేని సమాజాన్ని స్థాపించాలను కుంటున్నాము. అందుకే మనం బసవ బోధనలను సమకాలీన పరిస్థితులకు అన్వయించాలి. బుద్ధుడి నుండి అంబేద్కర్వరకు భారతదేశంలోనిఅనేకమందితత్వవేత్తలు కులవ్యవస్థకువ్యతిరేకంగాఅవిశ్రాంతంగాపోరాడారు. కులాంతర వివాహాల ఆవశ్యకతను 800 సంవత్సరాల క్రితమే ప్రతిపాదించడం బసవుడి ఆధునిక ఆలోచనలకు ప్రబల నిదర్శనం.

బసవుడి సందేశంలో భక్తితోపాటు ప్రేమ మరియు

కరుణ వంటి భావాలు అంతర్లీనంగా ఉన్నాయి. ఇది స్త్రీ పురుషులందరినీ సమానంగా పరిగణిస్తుంది. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన డెబ్భై సంవత్సరాల తరువాత కూడా మహిళల స్థానం పురుషులకు లోబడి ఉండడం చాలా ఆందోళన కలిగించే విషయం. మహిళల స్థానాన్ని మెరుగుపరచడానికి, సమాన హక్కులు మరియు హోదాను అందించడానికి ప్రభుత్వం అనేక చట్టాలను ఆమోదించినప్పటికీ, ఆచరణలో అవి విఫలమవుతున్నాయి. బసవుడి సందేశాలు ఏ ఒక్క వ్యక్తికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచ మానవాళి అందరికీ అన్ని రంగాలలో సమాన హోదా, గౌరవం మరియు అవకాశాలు లభించాలని ఆకాంక్షించాయి. పేదరికం, నిరుద్యోగం, కుల, జాతి లింగపరమైన అసమానత్వం తాండవం చేస్తున్న నేటి సమాజానికి బసవుడి సందేశాలు పాటించడం అత్యంత ఆవశ్యకం.

ప్రజల ప్రాపంచిక జీవితంలో నైతిక మరియు ఆధ్యాత్మిక ప్రవర్తనలలో మనుషుల మధ్య సమానత్వాన్ని మెరుగు పరచవలసిన అవసరం ఉందని బసవుడు భావించాడు. అతడు ఆదర్శాలను బోధించడమే కాదు, మానవజాతి ఎదుర్కొంటున్న రుగ్మతలను నిర్మూలించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను చూపించాడు. బసవతాను నమ్మినదాననే ప్రవచించాడు. దాననే ఆచరించాడు. అతను నాటి కులీనుల సాంప్రదాయిక ఆధిపత్యాన్ని అసహ్యించుకున్నాడు. అయితే బసవుడు మరియు శివశరణులు ఆకాంక్షించిన ఆదర్శభావాలు కాలక్రమంలో కనుమరుగయ్యాయి.

ఆధార గ్రంథాలు :

Books :

1. Angadi,S.M.(Tr), Emblem of God (Original Kannada by Lingananda Swamiji), Dharwad, Akka Mahadevi Ashram, 1973.
2. Angadi.S.M., (Tr), Revolution in Kalyana (Original Kannada by Jagadguru Mate Mahadevi), Dharwad, Akka Mahadevi Ashram, 1973.
